నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com
గురువారం | 27 ఫిబ్రవరి 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 127
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం బ.చతుర్దశి ఉ.8.58, ధనిష్ఠ సా.4.28, వర్జ్యం రా.11.21 నుంచి 12.52 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.00 నుంచి 10.48 వరకు తిరిగి మ.2.48 నుంచి 3.36 వరకు

## మళ్లీ ప్రధాని మోడీ
# రష్యా పర్యటన



- గ్రేట్ పేట్రియాటిక్ వార్ వార్షికోత్సవంలో పాల్గొనే అవకాశం
- భారత సైనిక దళం కూడా ఈ పరేడ్‌లో కవాతు నిర్వహించనున్నట్లు వార్తలు
- భారత విదేశాంగ శాఖ నుంచి రాని అధికారిక ప్రకటన
- వివిధ దేశాధినేతలను పరేడ్‌కు ఆహ్వానిస్తున్నామన్న క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్

వివరాలు-6లో

## దోషులైన నేతలపై
# జీవిత కాల నిషేధం



- పిల్‌పై కేంద్రం, ఈసీల అభిప్రాయం కోరిన సుప్రీం
- లైఫ్ లాంగ్ ఎన్నికలలో పోటీ నిషేధం సరికాదన్న కేంద్రం
- ఆరేళ్లుంటే సరిపోతుందని కేంద్రం అఫిడవిట్
- హత్యలు చేసిన వారే పార్టీ అధ్యక్షులవుతున్నారని పిటీషనర్ ఆందోళన

దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు కోరింది.

6లో



## కొత్త వివాదంలో మమతా బెనర్జీ..

- వివాదంగా మారిన విశ్వకర్మ పూజ సెలవు రద్దు..
- రంజాన్‌కి కేటాయించడంపై బీజేపీ ఆగ్రహం..
- చివరకు వెనక్కి తగ్గిన బెంగాల్ ప్రభుత్వం..

వివరాలు-6లో



## సూడాన్‌లో కూలిన సైనిక విమానం

- 46 మంది మృతి
- శాఖల నడుమ అంతర్యుద్ధమే కారణమని గుసగుసలు

సూడాన్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేకుంది. వాడి సయిద్నా వైమానిక స్థావరం నుంచి ఓ సైనిక విమానం టేకాఫ్ అయిన కాసేపటికే నివాసాల మధ్య కుప్పకూలింది. ఈ ఘటనలో 46మంది సైనిక సిబ్బందితో పాటు పలువురు పౌరులు సైతం ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పది మందికి పైగా గాయపడినట్లు అధికారులు బుధవారం వెల్లడించారు.

6లో

## బంగ్లాదేశ్‌లో ఏదో జరగబోతోంది..

- ఆర్మీ చీఫ్ వ్యాఖ్యల వెనక ఆంతర్యం ఏమిటి..
- యూనస్‌పై తిరుగుబాటు తప్పదా..?
- పాక్ జోక్యంపై అసహనంగా ఉన్న బంగ్లా ఆర్మీ..

బంగ్లాదేశ్‌లో పరిణామాలు వేగంగా మారుతున్నట్లు కనిపిస్తోంది. ఆర్మీ చీఫ్ వకార్ ఉజ్ జమాన్ వ్యాఖ్యలు చూస్తే, రాబోయే కొన్ని రోజుల్లో మహ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పకపోవచ్చని తెలుస్తోంది.



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పవన్ దెబ్బకు
# వైసీపీ క్లీన్ బౌల్డ్



- అసెంబ్లీలో తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన పవన్
- సమాధానం చెప్పలేని దుస్థితిలో వైసీపీ నేతలు

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. సమావేశాల మొదటిరోజైన అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైసీపీ సృష్టించిన గందరగోళం తీవ్ర చర్చనీయాంశమైంది. వైసీపీ నిరసనలపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి.

## హైదరాబాద్ మెట్రో ఫేజ్- IIకు
# అనుమతి ఇవ్వండి

- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ కు నిధులు ఇవ్వండి
- రీజినల్ రింగ్ రైల్ - డ్రైపోర్టు మంజూరు చేయండి
- సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతించండి...
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

వివరాలు-3లో



## మంగళగిరిలో
# అత్యాధునిక ఆసుపత్రి

- ప్రశాంత వాతావరణంలో వైద్యులు పనిచేసేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలి
- మంగళగిరి ప్రజలకు అత్యుత్తమ వైద్యం అందించేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలి
- ఆసుపత్రి భవన నమూనాపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



మంగళగిరి చినకాకాని వద్ద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రిని దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఆసుపత్రి భవన నమూనాపై అధికారులతో మంత్రి సమీక్షించారు.

## అంతే ఇంతే!




అందుకేనా సార్ 70 దాటిన సూపర్‌గా ఉన్నారు

## మహాలక్ష్మితో మహా ఇబ్బంది



7లో

- సిబ్బందితో పాటు ప్రయాణికుల ఆగ్రహం
- డబ్బులు చెల్లించి..నిలబడటం ఏమిటంటున్న పురుషులు
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం
- ఉచిత ప్రయాణ పథకం అమలు చేసే ముందు విధి విధానాలు ఖరారు చేస్తే బాగుండేదని అభిప్రాయం

## రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి

- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలు సమీక్షించిన మంత్రి ఉత్తమ్
- సుమారు 7 నుంచి 9 మీటర్ల ఎత్తున మట్టి పేరుకుపోయి ఆటంకం కలిగిస్తోందన్న మంత్రి
- టన్నెల్ ప్రమాదాలకు సహాయమందించే ఎక్స్‌పర్ట్స్‌ను తీసుకొచ్చామని వెల్లడి

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్నారు. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- రెండు పట్టభద్రులు, ఒక టీచర్ స్థానానికి పోలింగ్
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 6,62,100 గ్రాడ్యుయేట్స్
- మూడు స్థానాల్కు మొత్తం 1116 పోలింగ్ కేంద్రాలు
- ఉదయం 8 గంట్ల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- మార్చి మూడో తేదిన ఓట్ల లెక్కింపు

## కార్మికుల ఆచూకీ కోసం
# ఆపరేషన్ మార్కోస్

మార్కోస్‌తో బీఆర్వో భాగస్వామ్యం



ఎస్ ఎల్బీసీ టన్నెల్లో చిక్కు కున్న కార్మికుల ఆచూకీ కోసం ఈ రోజు ఆపరేషన్ మార్కోస్ చేపట్ట నున్నారు. మరి కాసేపట్లో టన్నెల్ వద్దకు ఇండియన్ మెరెయిన్ కమండో ఫోర్స్ (మార్కోస్) చేరుకోనుంది. నేల, నీరు, ఆకాశం.. ఎక్కడైనా, ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అయినా సహాయక చర్యలకు దిగే సత్తా ఈ మార్కోస్కు ఉంటుంది.



# బెజవాడ దుర్గమ్మకు మంగళగిరి చేనేత పట్టు వస్త్రాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బెజవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారికి శ్రీ శివభక్త మార్కండేయ వంశీకులు బుధవారం చేనేత పట్టు వస్త్రాలను బహూకరించారు. మంగళగిరిలో భక్త మార్కండేయ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేనేత మగ్గాలపై వారం రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఈ వస్త్రాలను ప్రత్యేకంగా తయారు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగే శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవానికి శివభక్త మార్కండేయ వంశీకులు చేనేత పట్టు వస్త్రాలు సమర్పించటం ఆనవాయితీగా వస్తోంది. ఈ సంవత్సరం ప్రధాన కైంకర్య పరులుగా మార్కండేయ ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు చిల్లపల్లి శ్రీనివాసరావు, గౌరీ దంపతులు, గుత్తికొండ ధనుంజయరావు, విజయ దంపతులు అమ్మవార్లకు అయ్యవార్లకు చేనేత కళ్యాణ వస్త్ర నివేదన చేశారు. మార్కండేయ ట్రస్ట్ చైర్మన్ దామర్ల వెంకట నరసింహం ఆధ్వర్యంలో సభ్యులు పవిత్ర నేత పట్టు వస్త్రాలు, పసువు కుంకుమ, గాజులు, విభూది, ఫల వుష్పాలు తదితరాలను 11 సాంప్రదాయ వెదురు పల్లెములలో తలపై పెట్టుకుని ఆలయానికి విచ్చేశారు. వీరికి దేవస్థానం ఉప కార్యనిర్వహణ అధికారి రత్నరాజు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి చేనేత పట్టు వస్త్రాలను సమర్పించారు. తదుపరి మల్లేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు నిర్వహించి స్వామివారికి చేనేత శ్వేత పట్టు వస్త్రాలు సమర్పించారు. వేదపండితుల ఆశీర్వచన అనంతరం ఉప కార్య నిర్వహణ అధికారి శివ భక్త మార్కండేయ వంశీకులకు ప్రసాదాలు అందజేశారు. సదరు పవిత్ర చేనేత పట్టు వస్త్రాలను స్వామివారికి కళ్యాణానికి ఉపయోగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ట్రస్టీలు చిల్లపల్లి మోహనరావు, గంజి చిరంజీవి, అందే నాగ ప్రసాద్, దామర్ల రాజు దంపతులు, ట్రస్ట్ సభ్యులు శ్యామ్, పూర్ణ, శ్రీనివాసరావు, ట్రస్ట్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం వ్యవస్థాపక సభ్యులు, ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిలపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ అమ్మవారి కళ్యాణానికి చేనేత వస్త్రాలు సమర్పించడం మార్కండేయ వంశీకుల పూర్వజన్మ సుకృతం అన్నారు. త్వరలో ఈ ఆచారం రాష్ట్రంలోని అన్ని దేవాలయాలలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు.



# పవన్ దెబ్బకు వైసీపీ క్లీన్ బౌల్డ్

● అసెంబ్లీలో తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన పవన్ ● సమాధానం చెప్పలేని దుస్థితిలో వైసీపీ నేతలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. సమావేశాల మొదటిరోజైన సోమవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైసీపీ సృష్టించిన గందరగోళం తీవ్ర చర్చనీయాంశమైంది. వైసీపీ నిరసనలపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. జగన్ తీరుపై జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్రంగా స్పందించారు. ప్రస్తుతం వైసీపీ సంఖ్య ఆధారంగా ప్రతిపక్ష హోదా వచ్చే అవకాశం లేదని, ఓట్ల శాతం ప్రకారం ప్రతిపక్ష హోదా కావాలంటే జర్మనీ వెళ్లాలంటూ గట్టిగానే ఇచ్చిపడేశారు. పవన్ వ్యాఖ్యలపై వైసీపీ నాయకులు స్పందించారు. చాలారోజుల తర్వాత వైసీపీ నేతలు పవన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. వైసీపీ నేతల కామెంట్స్‌పై జనసైనికులు అదేస్థాయిలో స్ట్రాంగ్ రిప్లై ఇచ్చారు. ఏకంగా శాసనసభ వేదికగా పవన్ కళ్యాణ్ వైసీపీ తీరును దుయ్యబట్టారు. తీరు మార్చుకోకపోతే భవిష్యత్తులో ప్రజలు క్షమించబోరన్నారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైసీపీ నేతల తీరు ఏ మాత్రం ఆమెదయోగ్యం కాదన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ వైఫల్యాలను ఎండగట్టారు. అసెంబ్లీలో వైసీపీ సభ్యుల తీరు చూస్తే టెర్రరిజం గుర్తుకు వచ్చిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఓ రకంగా పవన్ కళ్యాణ్‌పై వైసీపీ నేతల విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శాసనసభ వేదికగా పవన్ ప్రసంగం వైసీపీ నేతలకు తగలాల్సినచోట తగిలిందనే చర్చ జరుగుతోంది. వైసీపీ ఎమ్మెల్సీలకు చుక్కలు చూపించిన

వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైసీపీ టార్గెట్‌గా

శాసనసభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కూటమి ఎమ్మెల్యేలు శాసనసభలో ఎంతో బాధ్యతగా వ్యవహరించారని, తమ తప్పులేకపోయినా గవర్నర్ ప్రసంగం సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలపై క్షమాపణలు చెబుతున్నామన్నారు. ఈ ఒక దెబ్బతో వైసీపీని పవన్ కళ్యాణ్ క్లీన్ బౌల్డ్ చేశారనే ప్రచారం జరుగుతోంది. వైసీపీ సభ్యులు చేసిన పొరపాటుపై క్షమాపణలు చెప్పరనే ఉద్దేశంతో తానే గవర్నర్‌కు సారీ చెబుతున్నానంటూ పవన్ కళ్యాణ్ మాట్లాడటం ద్వారా రాజకీయంగా జనసేనకు ఎంతోకొంత కలిసొస్తుందనే చర్చ లేకపోలేదు. పొరపాటు ఎవరు చేసినా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా తాను బాధ్యత వహిస్తూ క్షమాపణలు కోరడం ద్వారా పవన్ వ్యక్తిత్వం బయటపడుతుందని, అవతిలి వ్యక్తులు మొండిగా వ్యవహరించడం ద్వారా ప్రజల్లో పరపతి తగ్గుతుందనే ప్రచారం ఉంది. మొత్తానికి వైసీపీ నేతల విమర్శలకు పవన్ కళ్యాణ్ శాసనసభ వేదికగా గట్టిగా ఇచ్చిపడేశారని, ఇక జనసేనపై విమర్శల విషయంలో ఆచితూచి వ్యవహరించే అవకాశం ఉంటుందనే చర్చ జరుగుతోంది.

గతంలోనూ..

వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో జనసేనను టార్గెట్ చేయడంతో పాటు పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా గత ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి నష్టం జరిగిందనే అభిప్రాయం వ్యక్తమైంది. గత అనుభవాలు దృష్టిలో ఉన్నప్పటికీ మరోసారి పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేయడం ద్వారా వైసీపీ ఎలాంటి ప్రయోజనం పొందుతుందో ఆ పార్టీ నాయకులకే తెలియాలి. ఏది ఏమైనప్పటికీ పవన్ కొట్టిన దెబ్బ గట్టిగానే తగిలిందని చాలా మంది అభిప్రాయపడుతున్నారు.

# ఓంకార నాదం ప్రతి ఇంట మారుమోగాలి

### తెలుగు ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు

### మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతి ఇల్లు ఓంకార నాదంతో మారుమ్రోగాలని, లయకారుని కరుణ కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. బోలా శంకరుడు, కాశీ విశ్వేశ్వరుడు, సర్వాంతర్యామి అయిన మహాదేవుడు ఎల్లవేళలా దివ్య ఆశీస్సులు ప్రజలందరికీ ప్రసాదించాలని రాష్ట్ర మొత్తం ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రంతో, ఓంకార డమరుక నాదాలతో మారుమోగుతూ మహాదేవుడిని ప్రార్థించాలని మంత్రి కోరారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పై, రాష్ట్ర ప్రభుత్వంపై, రాష్ట్ర ప్రజలందరిపై ఆ పరమశివుని దివ్య ఆశీస్సులు నిండుగా ఉండాలని, ఈ మహాశివ రాత్రి సకల శుభాలు అందించాలని మనసారా కోరుకుంటున్నట్లు మంత్రి చెప్పారు.

# మంగళగిరిలో అత్యాధునిక వంద పడకల ఆసుపత్రి

● ప్రశాంత వాతావరణంలో వైద్యులు పనిచేసేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలి ● మంగళగిరి ప్రజలకు అత్యుత్తమ వైద్యం అందించేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలి ● ఆసుపత్రి భవన నమూనాపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



ఉండవల్లి: మంగళగిరి చినకాకాని వద్ద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రిని దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఆసుపత్రి భవన నమూనాపై అధికారులతో మంత్రి సమీక్షించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవన నమూనాను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. మంత్రి మాట్లాడుతూ.. మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి. అత్యాధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దాలి. వంద పడకల విభాగంలో దేశానికి రోల్ మోడల్ గా ఆసుపత్రి నిలవాలి. ప్రశాంత వాతావరణంలో వైద్యులు పనిచేసేలా ఉండాలన్నారు. రోగులకు అత్యుత్తమ వైద్యం అందించేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలి. ఆసుపత్రిలో వైద్య సేవలు పొందేందుకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. డాక్టర్లు, పేషంట్లు, విజిటర్స్ కోణంలో జోన్లు రూపొందించాలని అధికారులకు సూచించారు. పేరెన్నికగన్న ఆసుపత్రుల భవన నమూనాలను పరిశీలించి అందకనుగుణంగా మార్పులు, చేర్పులు చేయాలన్నారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు. పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాను రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఎంఎస్ఐడీసీ(ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) సీఈ జి.సుధాకర్ రెడ్డి, ఎస్ఈ వి.చిట్టిబాబు, ఈఈ సీవీ రమణ, భార్గవ్ గ్రూప్ చీఫ్ ఆర్కిటెక్చర్ నిఖిల, ఏపీఎంఎస్ఐడీసీ డీఈఈ ఎమ్. హనుమంతరావు నాయక్, ఏఈ జి.గోపీచంద్, ఏఈ కె.శివ సత్యనారాయణ, భార్గవ్ గ్రూప్ డీజీఎమ్ ఏ.శ్యామ్ కిషోర్, సీనియర్ ఇంజనీర్ డి.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిధ్వనించిన పంచాక్షరి మంత్రం

● ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న శివాలయాలు

● స్నాన ఘాట్ ల్ వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కృష్ణమ్మ నది చెంత పుణ్యస్నానాలు పితృదేవతలకు తర్పణం.. శంఖం పూరించే జంగమ దేవరల సందడి ముక్కంటి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు.. తెల్లవారుజాము నుండే ప్రత్యేక అభిషేకాలు, పూజలు మారు మోగిన శివనామస్మరణతో శైవ క్షేత్రాలన్నీ సరికొత్త ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. హర హర మహాదేవ.. శంభో శంకర.. పాహిమాం పాహిమాం అంటూ పంచాక్షరి మంత్రం జిల్లా వ్యాప్తంగా ప్రతిధ్వనించింది. పరమశివుడికి అత్యంత ప్రీతికరమైన శివరాత్రి వేడుకలను భక్తులు పెద్ద ఎత్తున వైభవంగా నిర్వహించుకున్నారు. యావత్ భక్తకోటి మనసారా ఆరాధించే పరమ పవిత్రమైన పుణ్య దినం మైన బుధవారం శివరాత్రి రోజు తెల్లవారుజాము నుండే భక్తులు పుణ్యస్నానాల కోసం కృష్ణానది పరివాహక ప్రాంతాలకు పెద్ద ఎత్తున చేరుకున్నారు.

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు పుణ్యస్నానాలతో నగరంలోని ఘాట్లన్నీ కిటకిటలాడాయి. పుణ్య స్నానాల అనంతరం ఘాట్ల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో పితృదేవతలకు పిండ ప్రధానం తర్పణాలను వదిలిన భక్తులు, నిరుపేదలకు దానధర్మాలను చేశారు. అలాగే పరమశివుని దర్శనం కోసం సమీప ప్రాంతాల్లో ఉన్న శివాలయాలకు చేరుకున్న భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలను నిర్వహించారు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని శివాలయాల్లో బుధవారం వేకువ జాము నుండే మహా రుద్రభిషేకాలు, కుంబాభిషేకాలతో పాటు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. శివాలయాల్లో పరమ శివునికి ప్రత్యేక పూజాభిషేకాలు చేసేందుకు వచ్చిన భక్తుల రద్దీతో ఆలయాలన్నీ కిక్కిరిశాయి. భక్తుల రాక దృష్ట్యా అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ఆయా ఆలయ కమిటీలు ఏర్పాటు చేశాయి. అలాగే స్నాన ఘాట్ ల్ వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లను చేసింది.



# తాడిపూడిలో గోదావరి స్నానానికి వెళ్లి ఐదుగురు యువకులు మృతి

● మహాశివరాత్రి పర్వదినాన ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం బాధాకరమన్న మంత్రి దుర్గేష్

● ప్రభుత్వం, జనసేన పార్టీ బాధిత కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటుందని మంత్రి హామీ

● గోదావరి పుష్కరాల నాటికి ఘాట్లన్నీ సురక్షితంగా ఉండేలా తీర్చిదిద్దుతామన్న మంత్రి దుర్గేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాడిపూడి గ్రామం చెంతన ఉన్న గోదావరి నదిలో స్నానానికి దిగి ఐదుగురు యువకులు దుర్మరణం చెందడం బాధాకరమని మంత్రి కందుల దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మహా శివరాత్రి పర్వదినాన పుణ్యస్నానాలు ఆచరించాలన్న ఉద్దేశంతో ఈత కూడా రాని సంబంధిత యువకులు బుధవారం ఉదయం ప్రమాదవశాత్తు గోదావరిలోని నిషిద్ధ ప్రాంతంలో దిగి గల్లంతయ్యారని, గజ ఈతగాళ్లతో కూడిన రెస్క్యూ టీం చెమటోడ్చి గాలింపు చర్యలు చేపట్టి త్వరితగతిన మృతదేహాలను వెలికితీసిందన్నారు. సంబంధిత మృతదేహాలను కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా తాను స్వయంగా చూసి రావడం జరిగిందన్నారు. నిండా 20 ఏళ్లు కూడా నిండని ఆ నవ యువకుల మృతదేహాలను చూసి మనసు కలచి వేసిందన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు మంత్రి దుర్గేష్ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కుటుంబానికి ఆసరాగా నిలవాల్సిన తనయులను కోల్పోవడం వారి తల్లిదండ్రులకు తీరని శోకమన్నారు. ముందు జాగ్రత్తలు తీసుకొని సురక్షిత ఘాట్లలో దిగి స్నానం చేసి ఉంటే ప్రమాదం తప్పి ఉండేదన్నారు. ఘటనకు సంబంధించిన సమాచారం తెలియగానే ప్రభుత్వం స్పందించి రెస్క్యూ టీంను పంపించిందన్నారు. వెంటనే రెస్క్యూ బృందం స్పందించిన తీరు అభినందనీయమన్నారు.

బాధిత కుటుంబాలకు మాది భరోసా:మంత్రి దుర్గేష్

సంబంధిత కుటుంబాలకి ప్రభుత్వం తరవున ఎక్స్ గ్రేషియా అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి విషయాన్ని తీసుకెళ్లానన్నారు. సంబంధిత యువకులు జనసేన సభ్యత్వం కలిగి ఉన్నారని తెలిసిందని, పార్టీ సభ్యత్వం కలిగి ఉంటే గనుక పార్టీ తరవున తప్పకుండా రూ.5 లక్షలు వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం తరవున సహాయ సహకారాలు అందించేందుకు ఆస్కారం ఉంటుందని కానీ పోయిన ప్రాణాలను తిరిగి తీసుకురాలేమని బాధతప్త హృదయంతో అన్నారు. తల్లిదండ్రుల కడుపుశోకాన్ని తగ్గించగలం కానీ ఆసరాగా నిలవాల్సిన తనయులను కోల్పోయిన వ్యధను తీర్చలేమన్నారు. ఇలాంటి పుణ్య స్నానాలు ఆచరించే సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి దుర్గేష్ సూచించారు. ఈ విషయంలో పెద్దలు కూడా పిల్లలకు తగు జాగ్రత్తలు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి ఘాట్లన్నీ సురక్షితంగా ఉండేలా తీర్చిదిద్దుతామని మంత్రి దుర్గేష్ అన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ప్రమాద ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలని ఆదేశించారు.

# శ్రీశైలంలో పోటెత్తిన భక్తులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పండుగ సందర్భంగా శ్రీశైలంలో భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. షూ లైన్ లో భక్తుల తాకిడి అధికమైంది. బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు అధికారులు పూర్తి చేసినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాల్లోని భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రాన్ని సందర్శిస్తున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి అమ్మవార్లకు విశేషపూజలు చేపట్టారు. స్వామి అమ్మవార్ల లోక కల్యాణం కోసం రుద్రహోమం, చండీహోమం, జపాలు, పారాయణలు వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేవాలయంలో ఓ ప్రణాళికా బద్ధంగా క్యూలైన్ల నిర్వహణ ఏర్పాట్లను పూర్తిచేసి భక్తులకు క్యూకాంప్లెక్స్ లో అల్పాహారం, మంచినీరు, బిస్కెట్ల అందజేస్తున్నారు.

# మంత్రి లోకేష్‌తో హోంమంత్రి అనిత భేటీ

### పాయకరావుపేట నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు వినతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ఐ.టీ, విద్యా శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ ని ఉండవల్లి నివాసంలో హోంమంత్రి అనిత మర్యాదపూర్వకంగా కలిశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆ ఈశ్వరుడి అనుగ్రహం ఆయనపై ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హోంమంత్రి సొంత నియోజకవర్గం పాయకరావుపేటలో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఆమె వినతి పత్రం అందజేశారు. విశాఖపట్నం–చైన్నై పారిశ్రామిక కారిడార్ , బల్క్ డ్రగ్ పార్క్, నక్కపల్లి కేంద్రంగా పారిశ్రామికాభివృద్ధికి అవకాశం ఉన్న నేపథ్యంలో అక్కడ యువతకు పరిశ్రమలకు కావలసిన శిక్షణనందించడంలో తోడ్పాటునందించాలని కోరారు. తన నియోజకవర్గంలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి అక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అదేవిధంగా తన నియోజకవర్గం పాయకరావుపేటలోని ఎస్.రాయవరంలో బాలికల కోసం ప్రత్యేక జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలంటూ మరో వినతి పత్రం అందజేశారు.

వ్యవసాయమే ఆధారంగా బతుకు సాగించే సాధారణ కుటుంబాలే తన నియోజకవర్గంలో అధికమని వివరించారు. చదువు ప్రాధాన్యత తెలుసుకుని చదివించాలనుకున్న తల్లిదండ్రులకు అమ్మాయిలను విద్యలో ప్రోత్సహించే క్రమంలో వ్యయ, ప్రయాసల అడ్డంకి రాకుండా ప్రత్యేక బాలికల కాలేజ్ ఏర్పాటు చేస్తే ఎంతోమంది ఆడబిడ్డలకు మేలు చేసిన వారవుతారని అక్కడ కాలేజ్ ఏర్పాటు ఆవశ్యకతను విద్యా శాఖ మంత్రి నారాలోకేశ్ కు హోంమంత్రి అనిత సవివరంగా తెలిపారు. విజయవాడలోని హోంమంత్రి క్యాంపు కార్యాలయంలో ఏపీ ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్ జి.పాలరాజు (ఐజీ) హోంమంత్రి వంగలపూడి అనితని మర్యాదపూర్వకంగా కలిశారు. 2017లో తెలుగుదేశం ప్రభుత్వం రూ.400 కోట్ల అంచనాతో అమరావతిలోని తుళ్లూరులో 5 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తోన్న ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ కార్యాలయ నిర్మాణ పనుల పురోగతిపై హోంమంత్రితో చర్చించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కక్షగట్టి ఆపిన పనులను 6 నెలల్లో 90శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రయోగశాల పనులూ చురుగ్గా జరుగుతున్నాయన్నారు.

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మను, శివాలయంలో మహాదేవుడ్ని దర్శించుకొని హోంమంత్రి అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వేదమంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి ఆమెకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శివరాత్రి సందర్భంగా పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులతో హోంమంత్రి మాట్లాడి ఆలయ ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు.

# నాగాలాండ్ రాష్ట్రం అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : :నాగాలాండ్ రాష్ట్రం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. రెండు రోజుల పాటు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ నాగాలాండ్లోని షామటోర్ లో పర్యటించారు. షామటోర్ జిల్లా సాధించిన సామాజిక–ఆర్థిక పురోగతి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పైన అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 78 సంవత్సరాలలో నాగాలాండ్లోని సుదూర తూర్పు ప్రాంతంలో ఉన్న షామటోర్ లో పర్యటించిన మొదటి కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కావటంతో స్థానిక గిరిజనులు మంత్రికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. బుధవారం పీడబ్ల్యూడీ శాఖ, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులు, రోడ్డు కనెక్టివిటీ సహా మౌలిక సదుపాయాల స్థితిగతులపైన అధికారులతో సమీక్ష నిర్వహించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అధికారులతో మాట్లాడి లబ్ధిదారులకు ఆయ్యూష్మాన్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే కియోషు యించుంగర్ , ట్రైబల్ కౌన్సిల్ ప్రెసిడెంట్ త్రంగ్సో, కల్నల్ అర్చిత్ గోస్వామి, గిరిజన సంఘాల సభ్యులు, డిప్యూటీ కమిషనర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# తాత రాజారెడ్డి పేరుతో అత్యాధునిక హాస్పిటల్

● 10 కోట్లతో ఆసుపత్రి నిర్మాణం ● జగన్ చూసేందుకు భారీగా వచ్చిన జనం

● ఆనందంగా ప్రతి ఒక్కరిని పలకరించిన జగన్ ● కాబోయే సీఎం అంటూ నినాదాల హోరు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పులివెందుల (ఆంధ్రప్రభ) మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ తన నియోజకవర్గం పులివెందులలో రెండోరోజైన నేడు రూ. 10 కోట్లతో ఆధునీకీకరణ చేసిన వైయస్ రాజారెడ్డి నేత్రాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ ఆసుపత్రిని పులివెందుల ప్రజలకు అంకితం చేశారు. అనంతరం ఆయన ఆస్పత్రి అంతా తిరిగి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడే ఉన్న డాక్టర్లతో ఆయన కంటి పరీక్షలు కూడా చేయించుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో గత కొన్ని దశాబ్దాలుగా రాజారెడ్డి ఆస్పత్రి సేవలు అందించింది అన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ ఆస్పత్రిలో లోనే పని చేసి రూపాయి వైద్యుడిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. అయితేఈ ఆస్పత్రిని ఇప్పుడు అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ వైద్యశాలకు వైఎస్సార్ ఫౌండేషన్ స్థలం సమకూర్చడంతో పాటు సుమారు రూ. 10 కోట్లు వెచ్చించి నూతన భవనం నిర్మించి, అత్యాధునిక కంటి వైద్య సేవలు అందించే ఏర్పాట్లు చేశామన్నారు. ప్రముఖ ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, వైయస్సార్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ ఆస్పత్రిని అధునీకీకరించడం విశేషం అన్నారు. తక్కువ ఖర్చుతో అత్యాధునిక సౌకర్యాలతో ఇక నుంచి ఈ రాజారెడ్డి ఆస్పత్రి కంటి వైద్య సేవలు అందించనుంది అన్నారు. ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో ఈ ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం అక్కడే ఉన్న సిబ్బందిని అందరినీ ఆప్యాయంగా పలకరించారు. అక్కడున్న సిబ్బంది జగన్ తో సెల్ఫీలు దిగారు.

అంతకుముందుగా ఆసుపత్రిలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి నుండి బయటికి రాగానే బయట ఉన్న జన సంద్రోహాన్ని చూసి ఆయన ఆనందంగా ప్రతి ఒక్కరిని పలకరించారు. ఉన్న ప్రజలు జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ కాబోయే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని నినాదాలు చేశారు. ఎక్కడున్నా వారితో ఆయన సెల్ఫీలు తీసుకుని వారిని ఆనందింపజేశారు. ఆయనతో కరచాలన చేసేందుకు ప్రజలు ఎగబడ్డారు.

# శ్రీకాళహస్తి ఆలయంలో అన్ని ఆర్జిత సేవలు రద్దు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శ్రీకాళహస్తి ఆలయం లో మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. క్యూలైన్లలో భారీగా భక్తులు బార్లు తీరారు. బుధవారం తెల్లవారుజాము ఒంటిగంట నుంచే ఆలయ అధికారులు భక్తులకు దర్శనాన్ని కల్పిస్తున్నారు. మహ శివరాత్రి సందర్భంగా ఆలయంలో అన్ని రకాల ఆర్జిత సేవలను అధికారులు రద్దు చేశారు. మహ లఘు దర్శనానికి మాత్రమే పరిమితం చేశారు. ఇవాళ రాత్ర ఒంటిగంటకు మహ లింగోద్భవం జరుగుతుంది.

ప్రత్యేక దర్శనాల ఏర్పాటు...

సామాన్య దర్శనంతో పాటు రూ. 200, 500 రూపాయల ప్రత్యేక దర్శనాలను అధికారులు ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనం కోసం రెండు గంటల సమయం పడుతోంది. మహాశివరాత్రి నేపథ్యంలో 13 రోజులపాటు ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల కారణంగా శ్రీకాళహస్తి విద్యుత్కాంతులతో దేదీప్యమానంగా విరాజిల్లుతోంది.

అందరూ సమానులే... : శ్రీకాళహస్తి ఆలయంలో మహ శివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఏబీఎన్ ఆంధ్రజ్యోతికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడా విమర్శలకు తావు లేకుండా శ్రీకాళహస్తి ఆలయంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. భగవంతుని దృష్టిలో అందరూ సమానులేనని, సామాన్య భక్తులను దృష్టిలో పెట్టుకొని కొత్త మార్పులు చేశామన్నారు. గతంలో మాదిరి రాజకీయ స్వార్థంతో కాకుండా భక్తులందరికీ ఒకే రకమైన దర్శన భాగ్యం కల్పిస్తున్నామన్నారు. ఇకపై ప్రతి ఏటా ఇలాంటి పద్ధతినే శ్రీకాళహస్తి ఆలయంలో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గతంలో వైసీపీ ఎమ్మెల్యే లాగా ఆలయంలో తిష్ట వేసుకొని అయిన వారికి దగ్గరుండి దర్శనాన్ని కల్పించే పద్ధతికి తాను స్వస్తి పలకడమే మార్పుకు కారణమని చెప్పారు. ఈ ఏడాది ఆలయంలో కొనసాగుతున్న మహాశివరాత్రి దర్శనాలపై భక్తులందరూ చాలా సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పేర్కొన్నారు.

శ్రీకాళహస్తీశ్వర స్వామివారికి పట్టువస్త్రాలు

కాగా ప్రముఖ శైవ క్షేత్రం శ్రీకాళహస్తి భక్తులతో కిటకిటలాడుతోంది. శివనామస్మరణతో మారుమోగిపోతోంది. భక్తులు బుధవారం తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. కాగా మహ శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరవున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీకాళహస్తి ఆలయానికి చేరుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి తొలుత దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ ఈవో బాపిరెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్థానిక శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి స్వామివారికి ప్రభుత్వం తరవున పట్టువస్త్రాలు సమర్పించి.. స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరవున స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. స్వామివారి దర్శనార్థం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు.





# మహా శివరాత్రి వేడుకల్లో డిప్యూటీ సీఎం

**స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతులకు పూజ**

**జాతరలో చిన్ననాటి మిత్రులతో భట్టి**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర ప్రజలు సబిక్షంగా ఉండాలని, ప్రపంచంలో తెలుగు ప్రజలు అందరూ క్షేమంగా ఉండాలని ఆ శివపార్వతులను వేడుకున్నట్టు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా బుధవారం ఆయన శ్రీమతి మల్లు నందినితో కలిసి స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలోని పురాతన శివాలయంలో, మధిర నియోజకవర్గ కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

మహా శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ కుటుంబం పేరిట దేవాలయాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పూజలు చేయించారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని పూజలు నిర్వహించారు. స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతుల పూజ అనంతరం జాతరలో పాల్గొన్నారు.

జాతరలో ఏర్పాటు చేసిన దుకాణాల్లో చిన్ననాటి మిత్రులతో కలిసి డిప్యూటీ సీఎం కలియతిరిగారు. మిఠాయిలు కొనుగోలు చేసి.. మిత్రులకు పంచుతూ ఆనందంగా గడిపారు

## తమిళనాడు సీఎం స్టాలిన్‌కు కేటీఆర్ మద్దతు

**డీలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః డీలిమిటేషన్ పై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమర్థించారు. నియోజకవర్గాల పునర్విభజన తో దక్షిణ భారత దేశానికి అన్యాయం జరుగుతుందన్న వ్యాఖ్యలకు మద్దతిచ్చారు. దేశానికి అత్యవసరమైనప్పుడు కుటుంబ్ర నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను శిక్షించడం తగదని అన్నారు. దేశాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాల పాత్రను పరిగణనలోకి తీసుకోకుండా నియోజకవర్గాల పునర్విభజన చేయడం ప్రజాస్వామ్య, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిజంగానే నియోజకవర్గాల పునర్విభన చేయాలని భావిస్తే.. అది దేశానికి అందించే ఆర్థిక సహకారం వాటా ఆధారంగా ఉండాలని ప్రతిపాదించారు. దేశ నిర్మాణానికి తెలంగాణతో సహా దక్షిణాది రాష్ట్రాలు చేస్తున్న కృషిని ఎవరూ విస్మరించలేరని అన్నారు. దేశ జనాభాలో తెలంగాణ జనాభా కేవలం 2.8 శాతం మాత్రమే ఉందని.. కానీ దేశ జీడీపీలో మాత్రం 5.2 శాతం కంటే ఎక్కువ వాటా అందిస్తోందని పేర్కొన్నారు

## ఉపాధి కూలీలకు తీపి కబురు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మహాశివరాత్రి పర్వదినాన తెలంగాణలో ఉపాధి కూలీలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసింది ప్రభుత్వం. ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిధులు జమ అయ్యాయి. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులను జమ చేసింది. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ అయ్యాయి. అయితే ఆ తర్వాత మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిలిచిపోయింది. కానీ.. ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. మంత్రి వినతిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించింది సర్కార్. 66,640 మంది కూలీల ఖాతాల్లో రూ.39.74 కోట్లు జమ అయ్యాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు రూ.50.65 కోట్లను తెలంగాణ ప్రభుత్వం చెల్లించింది. ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించనుంది సర్కార్. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దదిక్కుగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉపాధి కూలీలకు ఆర్థిక చేయుత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఒక సీజన్కు 6000 రూపాయలు చొప్పున కూలీలకు భరోసా కల్పిస్తోంది. డీబీటీ పద్ధతిలో ఉపాధి కూలీల ఖాతాల్లోకి నేరుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం జమ చేస్తోంది.

**కార్మికుల ఆచూకీ కోసం**

## ఆపరేషన్ మార్కోస్

**మార్కోస్తో బీఆర్వో భాగస్వామ్యం**



హైదరాబాద్ః ఎస్ ఎల్బీసీ టన్నెల్లో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ కోసం ఈ రోజు ఆపరేషన్ మార్కోస్ చేపట్టనున్నారు. మరి కాసేపట్లో టన్నెల్ వద్దకు ఇండియన్ మెరైన్ కమండో ఫోర్స్ (మార్కోస్) చేరుకోనుంది. నేల, నీరు, ఆకాశం.. ఎక్కడైనా, ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అయినా సహాయక చర్యలకు దిగే సత్తా ఈ మార్కోస్కు ఉంటుంది. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, ఇంజనీర్లతో కలిసి రెస్క్యూలో మార్కోస్ టీమ్ పాల్గొననుంది. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్వో) లెఫ్టినెంట్ కల్నల్ హరిపాల్సింగ్ తన బృంద సభ్యులతో టన్నెల్ వద్దకు రానున్నారు. టన్నెల్లో పైకప్పు కుప్పకూలి నాలుగో రోజు అవుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సహాయక చర్యలు వేగవంతం చేసింది

టన్నెల్ ప్రమాదం జరిగి 96 గంటలు గడుస్తున్నా 8 మంది కార్మికుల ఆచూకీ తెలియరాలేదు. సైన్యం, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, ఎన్జీఆర్ఐ, జీఎస్ఐ, ర్యాట్ మైనింగ్ బృందం, మేఘా, ఎల్ అండ్ టీ, ఐఐటీ మద్రాస్.. బృందాలు సహాయక చర్యలు చేపట్టినా గల్లంతైన వారి ఆచూకీ తేలలేదు. రెస్క్యూ బృందాలు టన్నెల్లో జీరో పాయింట్ దగ్గరకి చేరుకోగలిగాయి. 1600 టన్నుల బరువున్న టీబీఎం మిషన్ అడ్డు తొలగిస్తే తప్ప ముందుకు పోలేని పరిస్థితి నెలకొంది. ఇంజనీర్లు డేంజర్ జోన్గా చెబుతున్నారు. రిస్క్ తీసుకుంటే రెస్క్యూ బృందాలకు కూడా రిస్క్ తప్పదని హెచ్చరిస్తున్నారు. బురద, నీరు, సామగ్రిని తొలగిస్తేనే తప్ప కార్మికుల ఆచూకీ గుర్తించడం కష్టమని తేలింది. అందులకే ఇలాంటి ప్రత్యేక పరిస్థితులను ఛేదించగలిగే సత్తా ఉన్న మార్కోస్ను రంగంలోకి దింపుతున్నారు. మార్కోస్తో బీఆర్వో భాగస్వామ్యం పంచుకోనుంది. మార్కోస్, బీఆర్వోలతో కలిపి 10 మంది నిపుణులతో ఓ ప్రత్యేక బృందం సిద్ధమైంది.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్- IIకు అనుమతి ఇవ్వండి

- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి ● మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ కు నిధులు ఇవ్వండి
- రీజినల్ రింగ్ రైల్ - డ్రైపోర్టు మంజూరు చేయండి ● సెమీ కండక్టర్ మిషన్కు అనుమతించండి...
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



ఢిల్లీ: హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-%××%కు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-%××% కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతించాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్ఆర్ఆర్కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత (కనెక్టవిటీ) సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు.



సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో జరిగిన సమావేశంలో, రాష్ట్రంలోని వివిధ పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్రం మద్దతును ముఖ్యమంత్రి కోరారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోదీతో దాదాపు గంటసేపు జరిగిన సమావేశంలో, నాగర్ కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో జరుగుతున్న సహాయక చర్యల గురించి ముఖ్యమంత్రి ప్రధానికి తెలియజేశారు. ఫిబ్రవరి 22న సొరంగంలో ఒక భాగం కూలిపోయిన తర్వాత చిక్కుకున్న ఎనిమిది మందిని కనుగొనడానికి అనేక రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ సంస్థలు సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నాయి. అంతకుముందు, సొరంగం ప్రమాదం తర్వాత ఫిబ్రవరి 22న ప్రధానమంత్రి ముఖ్యమంత్రితో ఫోన్లో మాట్లాడారు. ఆయన సంఘటన గురించి సమాచారం తీసుకొని, సహాయ చర్యలకు కేంద్రం నుండి సాధ్యమైన అన్ని సహాయాలను అందిస్తామని హామీ ఇచ్చారు.

### బడ్జెట్‌లో తెలంగాణకు ఏమీ రాలేదు

సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు సమాచార సాంకేతిక పరిజ్ఞానం మరియు పరిశ్రమల మంత్రి డి. శ్రీధర్ బాబు కూడా ఉన్నారు. 2025-26 కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కేటాయింపులు లేకపోవడం గురించి ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. రాష్ట్రంలో ప్రతిపాదిత మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి ప్రధాని మోదీని కోరారు. గత ఏడాది జూలైలో ముఖ్యమంత్రి ప్రధానిని కలిసి, పెండింగ్ నిధులను విడుదల చేయాలని, ప్రభుత్వ రంగ మైనింగ్ కంపెనీ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్కి బొగ్గు బ్లాకులను కేటాయించాలని, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం కింద ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కోరారు.కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వం గతంలో ఆమోదించిన హైదరాబాద్ కోసం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (ఐటిఐఆర్) ప్రాజెక్టును పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. రాష్ట్రానికి 25 లక్షల ఇళ్లను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరారు.

## వేములవాడ రాజన్నను సందర్శించిన బండి సంజయ్

- ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్రమంత్రి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోడె మొక్కులు సమర్పించుకుని.. రాజన్న దర్శనం చేసుకుంటున్నారు. శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. రాజన్న దర్శనం అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ%ో% 'మహా శివరాత్రి సందర్భంగా రాజన్నను దర్శనం చేసుకున్నా. దక్షిణ కాశీగా పిలువబడే రాజన్న ఆలయానికి వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి కూడా భక్తులు వస్తున్నారు. రాజన్న ఆలయం మోస్ట్ పవర్ ఫుల్. దేశ ప్రధాని వేములవాడ రాజన్నను దర్శనం చేసుకున్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ఒక చర్చ కొనసాగుతుంది. ప్రధాని దర్శనం నుండి దేశ ప్రజలు కూడా వేములవాడకి వెళ్లానుకుంటున్నారు. మహా శివరాత్రి ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఈఓ, సిబ్బంది, సేవ సంస్థలను అభినందిస్తున్నాను. ఇదే స్ఫూర్తితో చివరివరకు భక్తులకు సౌకర్యాలు కొనసాగించాలి' అని సూచించారు. వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులు ప్రధాన ఆలయంలో గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. దాంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అర్ధరాత్రి నుంచే క్యూలో 6 గంటల పాటు వేచి ఉన్నప్పటికీ దర్శనం కాలేదని, ప్రధాన ఆలయంలోకి అనుమతించలేదని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కాకుండానే శిఖర దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. వీఐపీలు, అధికారులు అధిక సంఖ్యలో బంధువులకు నేరుగా దర్శనం చేయిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు

## పొట్లపల్లి శివాలయంను సందర్శించిన మంత్రి పొన్నం

- స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు ● హెల్త్ క్యాంప్లో హెల్త్ చెకప్ చెపించుకున్న మంత్రి
- 20 ఏళ్లుగా దర్శించుకుంటున్నా.. ఈ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లిలో మహా శివరాత్రి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ శ్రీ స్వయంభూ రాజేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించి.. ప్రత్యేక పూజలు చేశారు. తెలుగు ప్రజలు అందరూ క్షేమంగా ఉండాలని శివపార్వతులను కోరుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరత్వరగా క్యూ లైన్లలో దర్శనానికి పంపించాలని అధికారులకు సూచించారు. మంత్రి పొన్నం ఆలయంలోని భక్తులతో ముచ్చటించి.. అక్కడే ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్లో హెల్త్ చెకప్ చెపించుకున్నారు. దర్శనం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ%ో% 'పొట్లపల్లి స్వయంభూ రాజరాజేశ్వర స్వామి వారిని హుస్నాబాద్ ప్రాంతం వారే కాదు.. ఇతర జిల్లాల వారు కూడా పెద్ద ఎత్తున దర్శించుకుంటారు. మహా శివరాత్రి సందర్భంగా అధికారులు ముందే సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసుకొని అన్ని ఏర్పాట్లు చేశారు. భవిష్యత్తులో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. 20 సంవత్సరాలుగా పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రతి శివరాత్రికి దర్శించుకుంటున్నా. ఈసారి ఆరెపల్లి నుండి పందిల్ల వరకు వయా పొట్లపల్లి మీదుగా డబుల్ రోడ్డు వేయించాం. భక్తులకు శాశ్వత డ్రింకింగ్ వాటర్ అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం. ఈ ప్రాంతం అంతా ప్రాజెక్టులు పూర్తయి.. మంచి పంటలతో సుభిక్షంగా ఉంచాలని స్వామి వారిని వేడుకున్నా' అని మంత్రి పొన్నం తెలిపారు



# ప్రధానమంత్రితో కులగణపై చర్చ జరగలేదు

- ప్రధాని మోడీకి 5 అంశాలపై విజ్ఞప్తులు చేశాం ● మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణ, రిజనల్ రింగ్ రోడ్, ఐపీఎస్ కేడర్ల పెంపు
- ప్రధానికి ఇవ్వాల్సిన విజ్ఞప్తులు ఇచ్చాను ● బండి సంజయ్, కిషన్ రెడ్డి బాధ్యత వహించి వాటిని తీసుకురాల్సి ఉంది ● మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి చిట్చాట్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రధాని మోడీతో ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి మోడీకి ఐదు అంశాలపై విజ్ఞప్తులు ఇచ్చానని, మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణ, రీజినల్ రింగ్ రోడ్, ఏపీఎస్ కేడర్ల పెంపు అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. ప్రధానికి ఇవ్వాల్సిన విజ్ఞప్తులు ఇచ్చాను, బాధ్యత వహించి వాటిని తీసుకురావాల్సింది కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్లు అని ఆయన అన్నారు. రాష్ట్రం తరఫున ఇచ్చిన విజ్ఞప్తులకు, కేంద్రం నుంచి నిధులు తేవాల్సిన బాధ్యత కిషన్ రెడ్డి దే అని, కిషన్ రెడ్డి సాధించుకుని వస్తే ఆయనకు బహిరంగ సభ పెట్టి సన్మానం చేస్తామన్నారు. ఇంతకాలం రాష్ట్రానికి నిధులు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నారని, ప్రధానమంత్రి నాకు ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారన్నారు రేవంత్ రెడ్డి. ఐదు ప్రాజెక్టులకు సంబంధించి రాష్ట్రం తరఫున విడుదల చేయాల్సిన నిధులకు సంబంధించిన రిప్రెజెంటేషన్ ప్రధాని నాకు ఇచ్చారని, 2014 నుంచి 2024 వరకు రాజ్యాంగం మారలేదన్నారు. గత పదివేల నుంచి శాసనం మారలేదని ఆయన మండిపడ్డారు. గత పది ఏళ్లలో పక్క పార్టీల నుంచి వచ్చిన వాళ్లను మంత్రులను చేస్తే ఉప ఎన్నికలు రాలేదని, ఇప్పుడు ఉప ఎన్నికలు ఎలా వస్తాయన్నారు. లెజిస్టేచర్ పార్టీ విలీనం అనేది లేదని, పార్టీ నే సుప్రీమ్ అన్నారు రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ నేతలు చేసిన అవినీతిపై సీబీఐ విచారణ వేస్తే.. ఆ వంకతో బీజేపీలో కలిసిపోవచ్చు అనుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. అంతేకాకుండా..'ప్రధానమంత్రి తో కులగణపై చర్చ జరగలేదు.. అసెంబ్లీలో బిల్ చేశాక చర్చిద్దాం అనుకుంటున్నాం.. నదులను పునరుద్ధరణ చేయడం మంచి ఆలోచనని ప్రధాని అన్నారు.. హైదరాబాదుకు మెట్రో తెచ్చింది జైపాల్ రెడ్డి.. హైదరాబాద్ మెట్రోలో జైపాల్ రెడ్డి పాత్ర చాలా కీలకం.. ఢిల్లీ తర్వాత హైదరాబాద్ మెట్రో సెకండ్ ప్లేస్ లో ఉండేది.. ఇప్పుడు 9 వ స్థానంలో పడిపోయింది.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బెస్ట్ ఎఫర్ట్స్ పెట్టాము.. గెలుస్తామని అనుకుంటున్నాం.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించడానికి టిఆర్ఎస్ ఎమ్మెల్సీ పోటీ పెట్టలేదు.. రాష్ట్రంలో బీఆర్ఎస్ లేదు.. మంత్రివర్గ విస్తరణ ఉందని నేను ఎప్పుడూ చెప్పలేదు.. పీసీసీ కమిటీ అంశం అధ్యక్షుని అడగండి.. శివరాత్రి పూజలు ఉన్నందునే భట్టి విక్రమార్క ఢిల్లీకి రాలేదు.. ప్రభాకర్ రావును రప్పించాలని కేంద్రానికి లేఖ రాశాను.. గత ప్రభుత్వ అవినీతిపై కమిషన్లు వేశాము.. కమిషన్ల నివేదిక వచ్చాకే ఏం చేయాలనే దానిపై నిర్ణయం తీసుకుంటాం%ో% కొడంగల్ అసెంబ్లీ వ్యవహారాలు నా బ్రదర్ చూసుకుంటాడు.. కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు నా బ్రదర్ ను పెట్టాం..' అని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు



## శంకరుడి కరుణాకటాక్షాలు ఉండాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు గరళకంఠుని దీవెనలు ఉండాలని ప్రార్థించారు. పవిత్ర శివరాత్రి సందర్భంగా శివ భక్తులు ఉపవాస దీక్షను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించడం హిందూ సంప్రదాయంలో ప్రత్యేకతను సంతరించుకుందని కేసీఆర్ అన్నారు. దేశ వ్యాప్తంగా శివాలయాలు, భక్తుల శివనామస్మరణతో మారుమోగుతాయని అన్నారు. గరళాన్ని తన కంఠంలో దాసుకుని ముల్లోకాలను కాపాడుతున్న ఆ ఉమా శంకరుని కరుణాకటాక్షాలు తెలంగాణ ప్రజలకుండాలని ఆకాంక్షించారు. సుఖ శాంతులతో జీవించేలా ప్రజలందరినీ దీవించాలని కేసీఆర్ ఆ మహాశివున్ని ప్రార్థించారు.

**LOSS OF DOCUMENT**

General Public is hereby informed that Gift Settlement Deed vide **Document No. 4091 of 2016,** dated, 18-08-2015 at R.O. Hyderabad executed in favour of 1) Atul Desai and 2) Bakul Desai, in respect of Property bearing **Muncipal Nos. 4-1-415/A, 4-1-416, 4-1-417 & 4-1-418,** together with land admeasuring about **370 Sq. Yards** equivalent to 309.35 Sq. meter situated at ward B' Troop Bazar, Hyderabad and misplaced by the Registrar's office at their own premises i.e. R.O Hyderabad, and this became known to my clients at the time of "return" of the documents and till date, these documents have not been traced. Any person who is aware of, or in possession of the said document may kindly contact the undersigned.

P. Vidhyadhar Goud
Advocate
Flat No 504, Balappa Residency,
Street No 1, Himayatnagar, Hyderabad,
Ph: +91 9600427638

# సంపాదకీయం

editpage@suryaa.com

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ మధ్య పదే పదే ప్రస్తావిస్తున్న విషయం భారత్ లో ఎన్నికల్ని ప్రభావితం చెయ్యడానికి యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్మెంట్ సంస్థ 21 మిలియన్ డాలర్లు వెచ్చించడానికి కేటాయించిందని,దాన్ని తాము స్తంభింప జేస్తున్నామని.ఆ సంస్థ 1951 లో ఏర్పడిన అక్కడి అధికారిక సంస్థ.ఇతర దేశాలకు అభివృద్ధి పరంగా సాయం చెయ్యడం-విద్య,వైద్యం, వ్యవసాయం, ప్రకృతి వైపరీత్యాల వేళ మానవతా దృక్పథం తో సాయం లాంటివి- అమెరికా ప్రభుత్వం తరపున చేస్తుంది.

అది ఇంతవరకూ మన దేశంలో 17 బిలియన్ డాలర్లు ఖర్చు చేసి ఐదు వందలకు పైగా అభివృద్ధి పథకాలకు ఊతం ఇచ్చిందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.అలాగే గత సంవత్సరం కూడా 95 మిలియన్ డాలర్లు ఖర్చుతో ఏడు ప్రాజెక్టులు నడుస్తున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది.అయితే ఆలోచించాల్సిన విషయం ట్రంప్ ఆరోపణ. మన దేశంలో ఎన్నికల్లో ఓటర్ల శాతం పెంచడం ద్వారా ఫలితాల్ని ప్రభావితం చెయ్యడానికి, నిధులు ఖర్చు చేసినట్లు చెప్పారు.అలా నిజంగా జరిగిందా,లేక పూర్వ అధ్యక్షుడిపై బురద జల్లడానికి '

## ప్రత్యక్ష సాయమా? అదృశ్య హస్తమా?

చూశారా,నేను కాబట్టి ఖజానా పై బాధ్యత తో అలాంటి అనవ సర ఖర్చు ఆపుతున్నాను ' అని అమెరికా ప్రజలకు చెప్పుకోడానికి మాట్లాడుతున్నారా తెలియదు

.ఏదేమైనా ఇది మనకు ఇబ్బంది కలిగించే విషయం. ఎన్నికల్లో, అలా వేలు పెట్టే అవకాశం ఉంటే అమెరికా వదులుకోదు.కొన్ని దేశాల్లో అలా ఆడించడం,నచ్చిన వారు ఎన్నికయ్యేలా చూడడం చేస్తుందన్నది జగమెరిగిన సత్యం.ఇప్పుడు మన ప్రభుత్వం చెయ్యాల్సింది ఆ నిధుల్లో పైసా పైసా ఎలా వినియోగం అయ్యిందో చూసి,బహిర్గత పర్చడం. ప్రతిపక్షం చెయ్యాల్సింది ఆ విధంగా చెయ్యమని డిమాండ్ చెయ్యడం. అయితే ఆ పరిస్థితి కనబడడం లేదు.ఆ నిధులతో నీకంటే నీకు లబ్ధి కలిగిందంటూ బురద జల్లుకొంటున్నారు.ఉమ్మడిగా ఆలోచించాల్సిన దేశం సమస్య అనుకోవడం లేదు. ట్రంప్ ని ఆధారాలు అడగడం లేదు. ప్రజలకు అలాంటిదేమీ జరగలేదని భరోసా ఇవ్వడం లేదు. విచారకరం.ప్రజలకు నిజాలు తెలియడం తో బాటు ఎన్నికల విధానంలో పారదర్శకత పెంచాలి.బాహ్య ప్రలోభాలు,ప్రభావాలు ఉండే అవకాశం లేకుండా చూడాలి.మనది అతి పెద్ద ప్రజాస్వామ్యం.అమెరికా తో పోల్చితే మెరుగైనది.మన దేశం వయోజనులందరికీ ఓటు హక్కు కల్పించిన తర్వాత దశాబ్దాలు గడిస్తే కానీ అమెరికా ఆ హక్కు తన ప్రజలకు కల్పించ లేకపోయింది. మళ్లీ మన దేశపు ప్రజాస్వామ్యాన్ని ఉద్ధరించడానికి నిధులిస్తాడట.మాకేం అక్కరలేదని చెప్పడం ఎంతో మర్యాదకరం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఆర్థిక సంక్షోభంలో తెలంగాణ

- కాగ్ నివేదికలో స్పష్టమైన ఆర్థిక స్థితిగతులు
- రూ.26,050 కోట్లకు చేరిన రాష్ట్రం నికర ఆర్థిక లోటు
- అంచనాలకు, రాబడులకు పొంతన లేకుండా పోవడం ప్రధాన కారణం
- ఆర్థిక క్రమశిక్షణను పాటించకపోవడం మరో కారణం
- నివరికి రోజువారీ ఖర్చులకు కూడా నిధుల కొరత



తేజస్వి
హైదరాబాద్

తాజాగా కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) తెలంగాణ ఆర్థిక స్థితిగతుల గురించి ఒక నివేదికను విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా తొలిసారి నికర ఆర్థిక లోటు ఏకంగా 8,758 శాతానికి చేరింది. అంటే రాష్ట్ర ఖజానాకు వస్తున్న రెవెన్యూ ఆదాయానికి, ఖజానా నుంచి పెడుతున్న రెవెన్యూ ఖర్చుకు మధ్య ఆ మేరకు తేడా ఉంది. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ఈ విషయం వెల్లడించింది. 2025 జనవరి మాసాంతానికి గాను వార్షిక బడ్జెట్ స్థితిగతులపై కాగ్ ఇచ్చిన ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో నికర ఆర్థిక లోటు రూ.26,050 కోట్లకు చేరింది. జనవరి నెలాఖరుకు రెవెన్యూ ఆదాయం రూ.1,23,815.60 కోట్లు ఉండగా, రెవెన్యూ ఖర్చు రూ.1,49,866.10 కోట్లుగా నమోదైంది. ఆదాయం కంటే ఖర్చు రూ.26 వేల కోట్లకు పైగా ఉందని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వాస్తవానికి 2024 - 25 వార్షిక బడ్జెట్లో రూ.297.42 కోట్ల మేర నికర ఆర్థిక మిగులు ఉంటుందని ప్రభుత్వం అంచనా వేసింది. కానీ ఈ అంచనాలను తల కిందులు చేస్తూ ఏకంగా 8,758 శాతం మేరకు నికర లోటు చేరుకోవడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఈ మేరకు నికర ఆర్థిక లోటు ఎప్పుడూ లేదని, ఇది రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద ఆర్థిక తలపోటు లాంటి పరిస్థితి అని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వ అంచనాలకు, రాబడులకు పొంతన లేకుండా పోవడంతో ఏం చేయాలో అర్థం కాక ఆర్థిక శాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.2.21 లక్షల కోట్ల రెవెన్యూ ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసినా జనవరి మాసాంతానికి కేవలం రూ.1.23 లక్షల కోట్లు మాత్రమే నమోదు కావడం గమనార్హం.

2014లో ఏర్పడినప్పుడు ఆదాయ మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ప్రస్తుతం భారీ అప్పుల భారం, అధిక ఖర్చులు, మరియు ఆర్థిక క్రమశిక్షణ లోపంతో ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 2014-15లో రాష్ట్రం మొత్తం అప్పు రూ. 72,658 కోట్లు ఉండగా, 2023 నాటికి ఇది రూ. 6,71,757 కోట్లకు పెరిగింది. ఈ పెరుగుదల దాదాపు పది రెట్లు ఉంది, ఇది రాష్ట్ర ఆర్థిక స్థితిపై తీవ్రమైన ప్రభావం చూపింది. ఈ అప్పుల పెరుగుదలతో రాష్ట్రం అప్పు సేవల కోసం తన ఆదాయంలో 34% ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇది సంక్షేమ కార్యక్రమాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించాల్సిన నిధులను తగ్గించింది.

గత ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణను పాటించకపోవడం వల్ల రాష్ట్రం రోజువారీ ఖర్చులకు కూడా నిధుల కొరతను ఎదుర్కొంటోంది. రాష్ట్రం రెవెన్యూ సర్ ప్లస్ స్థితి నుండి రెవెన్యూ లోటు స్థితికి చేరుకుంది. ఇది ఆర్థిక నిర్వహణలో లోపాలను సూచిస్తుంది. రాష్ట్రం వివిధ సంక్షేమ పథకాలకు భారీగా ఖర్చు చేసింది, అయితే ఈ ఖర్చులు ఆదాయానికి అనుగుణంగా లేవు. రైతు బంధు, దళిత బంధు వంటి పథకాలు రైతులు మరియు దళితులకు ఆర్థిక సహాయం అందించాయి, కానీ ఈ పథకాల నిర్వహణ కోసం రాష్ట్రం అధికంగా అప్పులు చేయాల్సి వచ్చింది. దీంతో అప్పుల భారం మరింత పెరిగింది.

రాష్ట్రం ఆర్థిక నిర్వహణలో లోపాలు, అనవసర ఖర్చులు, మరియు అవినీతి కారణంగా కూడా ఆర్థిక లోటును ఎదుర్కొంటోంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ వంటి పెద్ద ప్రాజెక్టులు అధిక ఖర్చులతో నిర్మించబడ్డాయి, కానీ వీటి నుండి పొందిన ప్రయోజనాలు తక్కువగా ఉన్నాయి. దీంతో రాష్ట్రం ఆర్థికంగా మరింత బలహీనపడింది. ప్రస్తుతం, రాష్ట్రం రోజువారీ ఖర్చులకు కూడా నిధుల కొరతను ఎదుర్కొంటోంది. రాష్ట్రం రెవెన్యూ సర్ ప్లస్ స్థితి నుండి రెవెన్యూ లోటు స్థితికి చేరుకుంది. ఇది ఆర్థిక నిర్వహణలో లోపాలను సూచిస్తుంది.

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక లోటును తగ్గించడానికి మరియు ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడానికి కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ఈ పరిస్థితి మెరుగుపడే అవకాశం కనబడటం లేదు. ప్రభుత్వం ఆదాయ వనరులను పెంచుకోవాలి. దీని కోసం పన్నుల వసులును మెరుగు పరచాలి. వ్యాపార, పరిశ్రమలపై సమర్థవంతమైన పన్ను విధానం అమలు చేయాలి. ఆస్తిపన్నులను సమీక్షించి, సమర్థంగా వసూలు చేయాలి. అక్రమ రియల్ ఎస్టేట్, భూసమస్యలను పరిష్కరించడం వల్ల కూడా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచవచ్చు.

రెండో చర్యగా పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడే దిశలో పని చేయాలి. కొత్త పరిశ్రమలను రాష్ట్రానికి ఆకర్షించడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలి."మేక్ ఇన్ తెలంగాణ" కార్యక్రమాన్ని మరింత విస్తరించి, పెట్టుబడులను ఆకర్షించాలి. ఐటి, ఫార్మా, టెక్స్టైల్, ఆటో మొబైల్ రంగాల్లో ప్రోత్సాహకాలను అందించాలి.అలాగే వ్యవసాయ ఆధారిత వృద్ధి కూడా సాధించే మార్గంలో కార్యాచరణ రూపొందించాలి. అందులో భాగంగా వ్యవసాయ రంగాన్ని ఆధునికీకరించడం ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించాలి.వ్యవసాయ ప్రాసెసింగ్ యూనిట్లప్రోత్సహించడంద్వారా రైతుల ఆదాయాన్ని పెంచాలి.

అలాగే ప్రభుత్వ వ్యయాన్ని సమర్థంగా నియంత్రించడం ద్వారా లోటును తగ్గించవచ్చు. అనవసర ఖర్చులను కూడా ప్రభుత్వం తగ్గించుకోవాలి. ఇందులో భాగంగా ప్రాముఖ్యత లేని భవనాలు, ప్రాజెక్టులు, ఇతర ఖర్చులను తగ్గించాలి. ప్రభుత్వ ఉద్యోగ నియామ కాల్లో ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకోవడం అధికారిక వ్యయాలను తగ్గించడం అంటే ప్రభుత్వ అధికారులు విదేశీ ప్రయాణాలు, కాన్వాయ్లు, లగ్జరీ ఖర్చులను తగ్గించాలి. కొత్త అప్పులు చేయకుండా, ప్రస్తుత అప్పులను సమర్థంగా తిరిగి చెల్లించేందుకు ప్రణాళిక రూపొందించాలి. కేంద్ర ప్రభుత్వం, ఇతర సంస్థల సహాయాన్ని పొంది తక్కువ వడ్డీ రేటుతో నిధులను పొందడం.

అసలైన లబ్ధిదారులకు మాత్రమే సంక్షేమ పథకాలు అందేలా వ్యవస్థను మెరుగుపరచాలి.రైతు బంధు, దళిత బంధు వంటి పథకాలను సమీక్షించి, నాణ్యమైన అమలు విధానాలు రూపొందించాలి. ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలి.ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. ఇందులో భాగంగా రెవెన్యూ వ్యయం మరియు మూలధన వ్యయాన్ని సమతుల్యం చేయాలి. ప్రతి సంవత్సరం బడ్జెట్ను సంక్షోభ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రూపొందించాలి.

లాభదాయకమైన ప్రభుత్వ సంస్థలను అభివృద్ధి చేయాలి. ఆర్ టి సి, టి ఎస్ జెన్కో, సింగరేణి వంటి సంస్థల ఆర్థిక నష్టాలను తగ్గించాలి. ప్రైవేట్ రంగంతో కలిసి పలు ప్రాజెక్టులను పిపిపి (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ ) మోడల్లో అభివృద్ధి చేయాలి. కాళేశ్వరం వంటి పెద్ద ప్రాజెక్టుల నిధుల వినియోగాన్ని సమీక్షించి, అనవసర ఖర్చులను తగ్గించాలి.కొత్త ప్రాజెక్టులు ప్రారంభించే ముందు ఆర్థిక లాభసాటితనాన్ని అధ్యయనం చేయాలి. కేంద్ర ప్రభుత్వ నిధులను సమ ర్థం గా ఉపయోగించాలి. కేంద్ర పథకాల ద్వారా వచ్చే నిధులను సరికొత్త ప్రాజెక్టులకు మళ్లించకుండా, సరైన విధంగా వినియోగించాలి. కేంద్రం నుంచి వచ్చే నిధుల కోసం సముచిత వ్యూహాలు రచించాలి. హైదరాబాద్ను అంతర్జాతీయ పెట్టుబడిదారులకు కేంద్రంగా మార్చాలి. టూరిజాన్ని ప్రోత్సహించి ఎక్కువ విదేశీ మారకద్రవ్యాన్ని రాబట్టాలి. స్టార్టప్లు, ఎం ఎస్ ఎం ఈ కంపెనీలకు మద్దతుగా ఉపాధిని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి.

బలహీనపడిన ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఇప్పుడు ఉండటానికి అప్పుల పెరుగుదల, ఆర్థిక క్రమశిక్షణ లోపం, అధిక ఖర్చులు, మరియు ఆర్థిక నిర్వహణలో లోపాలు ముఖ్య కారణాలు. రాష్ట్రం ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడానికి కఠిన ఆర్థిక సంస్కరణలు, ఖర్చుల నియంత్రణ, మరియు ఆదాయ వనరుల పెంపు వంటి చర్యలను తీసుకోవాల్సిన అవసరం ఉంది.ఈ సందర్భంలో తెలంగాణ ఏ రకమైన చర్యలతో ఈ పరిస్థితిని ఎదుర్కుంటుందో వేచి చూడాల్సిందే.

# విద్వేష ప్రసంగాల ప్రచారంలో బీజేపీ

లిడాక్టర్. కోలాహలం రామ్ కిశోర్
9849328496

- దేశ వాతావరణాన్ని విషతుల్యంగా మారుస్తున్న నేతల ప్రసంగాలు
- విచ్ఛిన్న శక్తులని ఇవిపక్షాలపై ఆరోపణలు చేస్తునే దేశ ఐక్యత దెబ్బతీసే యత్నాలు
- రాష్ట్ర, కేంద్ర స్థాయి నాయకులు స్వయంగా చేస్తున్న విష ప్రచారాలు
- సంపదను ముస్లింలు దోచుకుంటున్నారంటూ ప్రధాని మోడీ ప్రసంగాలు
- ఉత్తరాది ఎన్నికలలో కాషాయం పార్టీ జయకేతనకు ఇది కూడా కారణమే

కుల, మత తేడాలకతీతంగా స్నేహం, సౌభ్రాతృత్వం విరాజిల్లిన నేల భారతదేశం. అయితే పాలక పార్టీ బీజేపీ ద్వేషపూరిత ప్రసంగాలు ఈ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ, దేశ వాతావరణాన్ని విషతుల్యంగా మారుస్తున్నాయి. ఇండియా హేట్ ల్యాబ్ (ఐహెచ్ఎల్) తాజాగా విడు దల చేసిన నివేదిక ప్రకారం, 2024లో ఈ ధోరణి మరింత విస్తరించింది.ఏప్రిల్ నుంచి జూన్ మధ్య జరిగిన సార్వత్రిక ఎన్నికలు, ఆపై మహారాష్ట్ర, జార్కండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నాయకుల ద్వేషపూరిత ప్రసంగాలు విస్తరించాయి. ఈ నివేదిక కేవలం సంఖ్యలను మాత్రమే వెల్లడించకుండా, ఈ ప్రసంగాల వెనుక ఉన్న వ్యూహాలను, కీలక పాత్రధారులను, వాటి సైద్ధాంతిక ప్రేరణలను కూడా బహిర్గతం చేసింది.

2024 నివేదిక ప్రకారం, ద్వేష ప్రచారంలో బీజేపీ, దాని అనుబంధ సంస్థలు ప్రత్యక్షంగా ముడిపడ్డాయి. గత ఎన్నికల్లో ఫ్రింజ్ సంఘాలు మాత్రమే విద్వేష ప్రసంగాలు చేసేవి. కానీ ఈసారి రాష్ట్ర, కేంద్ర స్థాయి నాయకులు స్వయంగా ఈ విష ప్రచారాన్ని నడిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ చేసిన ద్వేషపూరిత ప్రసంగాలను దేశమంతా గమనించింది. దీనివల్ల బీజేపీ దేశంలోనే అతి పెద్ద విద్వేష ప్రసంగం ప్రచారకారులుగా మారింది. బీజేపీ నాయకులు హాజరైన 340 సమావేశాల్లో 29.2 శాతం విద్వేష ప్రసంగాలు జరిగినట్లు నివేదిక వెల్లడించింది. ఇది గతేడాదితో పోలిస్తే పెరిగింది. అయినప్పటికీ, బీజేపీ కేవలం 50 సంఘటనలకే బాధ్యత వహించింది. సార్వత్రిక ఎన్నికల సమయంలో బీజేపీ చేసిన ద్వేష ప్రసంగాలు మొత్తం 76.7 శాతంగా నమోదు అయ్యాయి.కేవలం బీజేపీ మాత్రమే కాదు, విశ్వహిందూ పరిషత్ (విహెచ్ పీ), బజరంగ్ దళ్ వంటి హిందూత్వ సంస్థలు కూడా విద్వేష ప్రచారాన్ని మరింత పెంచాయి. వీరు పాల్గొన్న 279 కార్యక్రమాల్లో ద్వేష ప్రసంగాలు చోటుచేసుకున్నాయి. మహారాష్ట్రలోని సకల్ హిందూ సమాజ్ 56 ద్వేష ప్రసంగాలను నిర్వహించింది. సురేష్ చవాంకే, కాజల్ హిందుస్తానీ, బీజేపీ ఎమ్మెల్యే టి. రాజాసింగ్, నితీష్ రాణే వంటి మతతత్వవాదులు ఈ ప్రచారంలో కీలకంగా వ్యవహరించారు. 2024 ఏప్రిల్ 21న రాజస్థాన్ బన్స్వారాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ముస్లింలను చొరబాటు దారులుగా అభివర్ణిస్తూ, వారు హిందువుల సంపదను దోచుకుంటున్నారని ప్రధాని మోదీ చేసిన ప్రసంగం తీవ్ర ప్రభావం చూపించింది.



ఎన్నికల సమయంలో మొత్తం 373 ద్వేషపూరిత ప్రసంగాల ఘటనలు నమోదయ్యాయి. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, జార్కండ్ రాష్ట్రాలు దీనివల్ల అత్యధికంగా ప్రభావితమయ్యాయి.కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఒక్కడే 58 ద్వేషపూరిత ప్రసంగాలు చేశారు. 'ఓట్ జిహాద్', 'ల్యాండ్ జిహాద్' వంటి భయపెట్టే పదాలను పదే పదే ప్రస్తావించారు. యోగి ఆదిత్యనాథ్ 86 ద్వేష ప్రసంగాలు చేశారు. అంటే ప్రతి నాలుగు రోజులకు ఒకటి చొప్పున విద్వేష ప్రచారం జరిగింది. ఈ ప్రసంగా ల్లో ప్రధానంగా ముస్లింలు, క్రైస్తవు లు లక్ష్యంగా మారారు. బీజేపీ ఎన్నికల వ్యూహం పూర్తిగా మత భయాన్ని రెచ్చగొట్టడంపైనే ఆధారపడింది. ప్రధాని మోదీ, అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్ లాంటి నాయకులు "హిందువుల ఆస్తులను బంగ్లాదేశ్ చొరబాటుదారులకు, రోహింగ్యా శరణార్థులకు విరాళంగా ఇస్తారు" అంటూ ప్రతిపక్షాలను దుష్ప్రచారం చేశారు. ఈ ప్రసంగాల ప్రభావంగా మత అల్లర్లు, మూకదాడులు, వ్యవస్థాగత వివక్ష పెరిగాయి.

**సోషల్ మీడియా పాత్ర :** 2024లో ద్వేష ప్రసంగాలు కేవలం బహిరంగ సభలకే పరిమితం కాలేదు. సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా వ్యాప్తి చెందాయి. కొన్ని సెకన్ల వ్యవధిలోనే లక్షలాది మందికి చేరాయి. ఐహెచ్ఎల్ నివేదిక ప్రకారం, 995 ద్వేషపూరిత వీడియోలు ఫేస్బుక్, యూట్యూబ్, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్ఫామ్లలో ట్రాక్ చేయబడ్డాయి. ఒక్క ఫేస్బుక్లోనే 495 వీడియోలు హోస్ట్ చేయబడ్డాయి. 211 వీడియోలు యూట్యూబ్లో కనిపించాయి. బీజేపీ నాయకుల 266 మైనారిటీ వ్యతిరేక ద్వేష ప్రసంగాలు బహుళ వేదికలలో ప్రత్యక్ష ప్రసారం అయ్యాయి.

మొత్తం 1,165 ద్వేష ప్రసంగాల ఘటనల్లో 1,147 ముస్లింలను లక్ష్యంగా చేసుకున్నట్లు నివేదిక పేర్కొంది. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి యోగి, ఇతర బీజేపీ నాయకులు ద్వేషపూరిత కథనాలను ఎన్నికల ప్రచారంలో ప్రోత్సహించారు. ముస్లింలపై ప్రత్యక్ష హింసకు పిలుపునిచ్చిన 259 ప్రసంగాలు నమోదయ్యాయి. ముస్లిం వ్యాపారాలను బహిష్కరించాలని కోరుతూ 111 ప్రసంగాలు, మసీదులు, ముస్లిం ఇళ్లను ధ్వంసం చేయాలని కోరుతూ 274 ప్రసంగాలు, ముస్లింలపై ఆయుధాలు పట్టుకోవాలని కోరుతూ 123 ప్రసంగాలు జరిగాయని నివేదిక వెల్లడించింది.

ఉత్తరాఖండ్లో విశ్వహిందూ పరిషత్ నిర్వహించిన ఆయుధ పూజ కార్యక్రమంలో ఒక వక్త "హిందువులు కాని వారిని చంపడం మోక్షానికి దారి తీస్తుంది" అని బహిరంగంగా ప్రకటించాడు. గతేడాది ద్వేష ప్రసంగాలు ముస్లింలను మాత్రమే లక్ష్యంగా చేయలేదు. క్రైస్తవ వ్యతిరేకత కూడా పెరిగింది. 115 ద్వేష ప్రసం గాలు క్రైస్తవులను లక్ష్యంగా చేసుకున్నవిగా నమోదు అయ్యాయి. 2024 మార్చిలో అస్సాంలోని హిందూ జాతీయవాద సంస్థలు క్రైస్తవ పాఠశాల లపై దాడులకు పిలుపునిచ్చాయి. ఉత్తరప్రదేశ్లో రాష్ట్రీయ బజరంగ్ దళ్ నాయకులు కాథలిక్ పాఠశాలలపై దాడులు చేయాలని కోరారు. ఈ ద్వేష ప్రచారాల ప్రభావంగా మూకదాడులు, బలవంతపు "పునఃమార్పిడి" ఘటనలు పెరిగాయి.

ఇండియా హేట్ ల్యాబ్ 2024 నివేదిక ఓ భయంకరమైన వాస్తవాన్ని వెల్లడిస్తోంది. ద్వేష ప్రసంగాలు ఉద్దేశపూర్వక రాజకీయ ప్రాజెక్టుగా మారాయి. ముస్లింలను, క్రైస్తవులను అణగదొక్కేందుకు, భారత ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసేందుకు రూపొందించబడ్డాయి. ఈ ద్వేష ప్రచారం ప్రభావాలు రాబోయే సంవత్సరాల్లో మరింత పెరిగే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది.

# ప్రజలతోనా ? ప్రభుత్వం తోనా ?

వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి తో సహా ఆపార్టీ శాసనసభ సభ్యులు, శాసనమండలి సభ్యులందరూ ఈరోజు ప్రారంభమైన శాసనసభ బడ్జెట్ సమావేశాలకు హాజరై కేవలం కొద్ది నిమిషాలు మాత్రమే సభలో ఉండి గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలోనే సభ నుంచి నిష్క్రమించారు.అధికార కూటమి పార్టీల నేతలు, మీడియా సంస్థలతో పాటూ రాష్ట్ర ప్రజలు కూడా ఈ పరిణామాన్ని ముందే ఊహించారు. ఫ్యాన్ పార్టీ ప్రజాప్రతినిధులు సభలో ఉన్న కాస్త సమయంలో కూడా గవర్నర్ ప్రసంగానికి అడ్డుతగులుతూ జగన్ మోహన్ రెడ్డిని శాసనసభలో ప్రతిపక్ష నేతగా అధికారికంగా గుర్తించమని గగ్గోలుపెట్టడం గమనార్హం. సభలోని మొత్తం సభ్యులలో పదిశాతం, అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఎన్నికైన అతిపెద్ద పార్టీకి చెందిన నేతను ప్రతిపక్ష నేత గా అధికారికంగా గుర్తించాలి అనే నియమాన్ని 1969 నుంచి లోక్ సభ, రాజ్యసభలలో ఆచరిస్తున్నారు.ఆ విధంగా అధికారికంగా గుర్తింపు పొందిన ప్రతిపక్షనేతకు 1977 నుంచి కాబినెట్ మంత్రి హోదాతో పాటూ జీతాభత్యాలు లోక్ సభ, రాజ్య సభలలో వర్తింపచేస్తున్నారు. ఇవే నియమాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటూ దేశంలోని ఇతర రాష్ట్రాలూ ఆచరిస్తున్నాయి. కేంద్రంలో ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న 1970 నుంచి 1977 వరకు 5వ లోక్ సభలో మరియు 1979 నుంచి 1984 లో 7 వ లోక్ సభలో సుమారు 12 సంవత్సరాల పాటూ ప్రతిపక్ష నేత ఎవరూ అధికారికంగా లేరు. అదేవిధంగా రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న 1985 నుంచి 1989 వరకు 8 వలోక్ సభలో మరియు నరేంద్రమోడీ ప్రధానిగా ఉన్న 2014 నుంచి 2024 వరకు 16,17 లోక్ సభలలో 15 సంవత్సరాల పాటూ కేంద్రంలో అధికారికంగా ప్రతిపక్ష నేతలు ఎవ్వరూ లేరు. అదేవిధంగా దక్షిణాదిలో పొరుగు రాష్ట్రాలైన తెలంగాణా రాష్ట్రంలో జూన్ 2019 నుంచి డిసెంబర్ 2023 వరకూ 4 సంవత్సరాలకు పైగా మరియు తమిళనాడు రాష్ట్రంలో 1971 నుంచి 1976 వరకు ప్రతిపక్ష నేతలు ఎవరూ లేరు. సభా నియమాల ప్రకారం ఆసమయాలలో ఏ ఒక్క పార్టీకి 10 శాతం మంది సభ్యుల బలం ఆ చట్టసభలలో లేక పోవడమే దానికి ప్రధాన కారణం. సభా నియమాల ప్రకారం పది శాతం మంది సభ్యుల బలం లేని రెండవ పెద్ద పార్టీకి చెందిన నేతలు ఎవరూ తమకు అధికారికంగా ప్రతిపక్షనేత హోదా కేటాయించమని అడిగిన దాఖలాలు కేంద్రంలోనూ, ఇతర ఏరాష్ట్రంలోనూ అప్పటి నుంచి ఇప్పటి వరకూ కనిపించలేదు. రాజకీయ, చారిత్రక నేపధ్యం ఉన్న రాహుల్ గాంధీ లాంటి నేతే సభానియమాల ప్రకారం లోకసభలో ప్రతిపక్ష నేత హోదాకు అవసరమైన సంఖ్యా బలం లేక పది సంవత్సరాలపాటూ కేవలం పార్లమెంటు సభ్యునిగానే మనుగడ సాగించారు.2024 లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పది శాతం సభ్యుల బలం లభించడంతో రాహుల్ గాంధీ అధికారికంగా లోక్ సభలో ప్రతిపక్ష నేత నియమింపబడ్డారు. దేశవ్యాప్తంగా ఎప్పటినుంచో జరుగుతున్న ఇటువంటి పరిణామాలను విస్మరించి అయిదు దశాబ్దాలకు పైగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరిస్తున్న నియమాలకు విరుద్ధంగా సభలో పది శాతం సభ్యుల బలం లేని తమకు ప్రతిపక్ష నేత హోదా కేటాయించమని జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేయడం పలు విమర్శలకు తావిస్తుంది. ప్రజాస్వామ్యాన్ని, ప్రజాతీర్పును, చట్టసభలను అపహాస్యం చేసే చర్య గా దీనిని ప్రజలు భావించే పరిస్థితి ఏర్పడింది. 2019 లో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సమయంలో తెలుగుదేశం పార్టీకి కేవలం 23 స్థానాలు మాత్రమే లభించాయి. 175 స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో సభా నియమాల ప్రకారం 18 స్థానాలు లభించిన పార్టీకి చెందిన శాసనసభ్యునికే ప్రతిపక్ష నేత హోదా అధికారికంగా లభిస్తుంది.అప్పట్లో ఆరు స్థానాలు తగ్గి ఉంటే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు ప్రతిపక్ష నేత హోదా అధికారికంగా లభించి ఉండేది కాదు. ఈ నియమాన్ని ప్రామాణికంగా తీసుకుని టిడిపికి చెందిన ఆరుమంది శాసనసభ్యులు తమ పార్టీలోకి వస్తున్నారు దీంతో చంద్రబాబు నాయుడుకు ప్రతిపక్ష నేత హోదా పోవడం ఖాయమని ఆసమయంలో జగన్ మోహన్ రెడ్డితో పాటూ వై.యస్.ఆర్.సి.పి నేతలు బహిరంగంగానే వ్యాఖ్యానించారు. అందుకు తగ్గట్టుగానే టిడిపి శాసన సభ్యులు ఆరు గురిని తమ పార్టీలో చేర్చుకుని నారా చంద్రబాబు నాయుడుకి ప్రతిపక్షనేత హోదా తొలగించేందుకు వై.సి.పి నేతలు అప్పట్లో విశ్వప్రయత్నాలు చేశారు. కేవలం టిడిపికి చెందిన ముగ్గురు శాసనసభ సభ్యులు మాత్రమే అప్పట్లో పార్టీ మారడంతో నారా చంద్రబాబు నాయుడుకి ప్రతిపక్ష నేత హోదా తొలగించాలనే వై.సి.పి నేతల కుటిల యత్నాలు బెడిసికొట్టాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభలో ప్రతిపక్ష నేత హోదాకు 18 స్థానాలు అవసరమని జగన్ మోహన్ రెడ్డితో పాటూ వై.సి.పి నేతలూ నిర్ధారించినట్లు ఈ పరిణామాలన్నీ స్పష్టం చేస్తున్నాయి. సభా నియమాలను ప్రక్కన పెట్టి సంఖ్యా బలం లేకున్నా ప్రతిపక్ష నేత హోదా కేటాయించే ఉదారమైన, సిద్ధాంత పరమైన, విలువలతో కూడిన రాజకీయాలు ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్నాయా? 2019 లో తనకున్న ప్రతిపక్ష నేత హోదా తొలగించేందుకు పిరాయింపులు ప్రోత్సహించడం ద్వారా విఫలయత్నం చేసిన జగన్ మోహన్ రెడ్డికి చంద్రబాబు నాయుడు ఉదారంగా ప్రతిపక్ష నేత హోదా కేటాయిస్తారా ? ఈ విషయాలన్నీ రాష్ట్ర ప్రజలకు తెలియవు అని వై.సి.పి నేతలు అనుకుంటే అది కచ్చితంగా భ్రమే. గతంలో ప్రతిపక్ష నేత హోదాకు 10 శాతం స్థానాలు అవసరమని స్పష్టం చేసిన నేతలే నేడు కేవలం 11 స్థానాలకు ప్రతిపక్ష నేత హోదా కేటాయించమని కోరడం ఎంతవరకు సబబు ? పార్లమెంటు సభ్యునిగా, ప్రాంతీయ పార్టీ అధ్యక్షునిగా, అయిదు సంవత్సరాలు శాసనసభలో ప్రతిపక్ష నేతగా, అయిదు సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా అపార అనుభవం గడించిన వై.యస్.జగన్ మోహన్ రెడ్డికి శాసనసభా నియమాలు తెలియవు అనుకోవచ్చా ? కేవలం 11 మంది సభ్యులతో సాధారణ శాసనసభ సభ్యునిగా సభకు రావడం ఇష్టం లేకనే అనాదిగా ఆచరిస్తున్న సభా నియమాల ప్రకారం అమలుకు వీలుకాని ప్రతిపక్ష నేత హోదా అడుగుతున్నట్లు జగన్ మోహన్ రెడ్డి మనస్తత్వం తెలిసిన ప్రతి ఒక్కరికీ తెలుసు. సభకు రాకుంటే ఏమి చేసుకుంటారో చేసుకోండి అని గత కొద్దికాలంగా బీరాలు పలుకుతున్న జగన్ మోహన్ రెడ్డి 60 రోజులు శాసనసభకు హాజరు కాకుంటే తన శాసనసభ సభ్యత్వాన్ని అధికార పార్టీ రద్దు చేస్తుందని బయపడి హాజరు వేయించుకునేందుకే తన బృందంతో సహా శాసనసభలో అడుగుపెట్టి క్షణాల వ్యవదిలో సభ నుంచి వాకౌట్ చేసినట్లు అధికార పార్టీ కూటమి నేతలు కుండబద్దలు కొడుతూ ఉండడం గమనార్హం. శాసనసభ లోపల, బయట జగన్ మోహన్ రెడ్డి వ్యవహరించిన తీరుతో ప్రజలు కూడా కూటమి నేతల వ్యాఖ్యలను సమర్ధించే పరిస్తితి ఉద్భవించింది. అధికార పార్టీలో తనకు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చే ఉద్దేశ్యం కనిపించడం లేదు కనుక తాము ప్రజాసమస్యలపై సభ వెలుపలి నుంచే పోరాడుతామని సభనుంచి వాకౌట్ చేసిన తరువాత జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. శాసనాలు చేసే సభలో సభ్యునిగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి సభకు వెళ్ళకుండా పోరాటాలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా కనిపిస్తూ ఉంది. జగన్ మోహన్ రెడ్డి సభ వెలుపలి నుంచి ఎవరితో పోరాటం చేస్తారు ? సభానియమాల ప్రకారం శాసనసభలో ప్రతిపక్ష నేత హోదాకు సరిపడు పది శాతం సభ్యుల బలం తనకు ఇవ్వని ప్రజలపైనా? సంఖ్యా బలం లేకున్నా తనకు ప్రతిపక్ష నేత హోదా కేటాయించని అధికార కూటమి ప్రభుత్వం పైనా ? కేవలం తనకు అనుకూలురయిన నలుగురు పాత్రికేయుల సమక్షంలో నిర్వహించే ప్రెస్ మీట్ ల ద్వారానే ప్రజా సమస్యలపై జగన్ మోహన్ రెడ్డి, ఇతర నేతలు చేసే పోరాటాలు ప్రజలకు ఎంత వరకు ఉపయోగ పడతాయి ? వై.యస్.ఆర్.సి.పి అధినేత చేసే పోరాటాలు ప్రజల మన్ననలు పొందడంతో పాటూ ప్రజలకు ఉపయోగం కలిగినప్పుడే దాని ద్వారా జగన్ మోహన్ రెడ్డికి, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి లబ్ధి చేకూరుతుంది అనేది నిర్వివాద అంశం. జగన్ మోహన్ రెడ్డి, అతని బృందం శాసనసభకు వెళ్ళి ముఖాముఖి ప్రజాసమస్యలపై అధికార కూటమి పార్టీ నేతలను ప్రశ్నించినప్పుడే అది సాధ్యమౌతుంది. ప్రజాసమస్యలపై చిత్తశుద్ధితో ప్రణాళికాబద్ధంగా, పారదర్శకంగా పోరాడిన నేతలపైనే ప్రజలలో అభిమానం, విశ్వాసం ఉత్పన్నమౌతాయి. అంతే కానీ ఆచరణ సాధ్యం కాని, అసంబద్ధమైన, వ్యక్తిగత ప్రయోజనకరమైన డిమాండ్ లు చేస్తూ అధికార పార్టీని ఇబ్బందులకు గురి చేసి తద్వారా ప్రజలను మభ్య పెట్టాలనుకునే ప్రతి రాజకీయ పార్టీ మరియు దాని అధినేత అదే ప్రజా క్షేత్రంలో అభాసులుపాలు కాక తప్పదు.



కైలసాని శివప్రసాద్, 9440203999

## గోద్రేజ్ ఎంటర్ ప్రైజెస్‌కు లాక్స్ అండ్ ఆర్కిటెక్చరల్ సొల్యూషన్స్ డిజైన్ మార్క్ అవార్డ్

గోద్రేజ్ ఎంటర్ప్రైజెస్ గ్రూప్ యొక్క వ్యాపార విభాగం అయిన లాక్స్ అండ్ ఆర్కిటెక్చరల్ సొల్యూషన్స్, దాని వినియోగ మార్గదర్శక ఉత్పత్తులకు గౌరవనీయమైన ఇండియా డిజైన్ మార్క్ అవార్డ్ 2024తో సత్కరించబడింది. ఈ గుర్తింపు కంపెనీ ఆవిష్కరణ, ఉన్నతమైన కార్యాచరణ మరియు అత్యాధునిక డిజైన్ పట్ల నిబద్ధతను బలోపేతం చేస్తుంది. గోద్రేజ్ ఎంటర్ ప్రైజెస్ గ్రూప్, లాక్స్ అండ్ ఆర్కిటెక్చరల్ సొల్యూషన్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ & బిజినెస్ హెడ్, శ్రీ శ్యామ్ మోత్వానీ మాట్లాడుతూ, "లాక్స్ అండ్ ఆర్కిటెక్చరల్ సొల్యూషన్స్‌లో ఆవిష్కరణ మరియు డిజైన్ ఎల్లప్పుడూ ప్రధానమైనవి. ప్రతి ఉత్పత్తిలో డిజైన్ ఆలోచన పొందుపరచబడి ఉంటుంది, ప్రతి పరిష్కారం ఆర్కిటెక్చర్ మరియు డిజైన్లో తాజా పోకడలకు అనుగుణంగా ఆచరణాత్మక ప్రయోజనాలను అందిస్తుందని నిర్ధారిస్తుంది. ప్రతిష్టాత్మక ఇండియా డిజైన్ మార్క్ అవార్డులను ఏటా గెలుచుకోవడం గృహ భద్రత, కార్యాచరణ మరియు సౌందర్యశాస్త్రంలో కొత్త పరిశ్రమ ప్రమాణాలను సెట్ చేయడానికి మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. భారతదేశపు మొట్టమొదటి 'మేడ్ ఇన్ ఇండియా' IoT9 డిజిటల్ లాక్‌ను ప్రారంభించడం నుండి ఆర్కిటెక్చరల్ ఫిట్టింగ్లు మరియు సిస్టమ్స్‌లో మా పోర్ట్‌ఫోలియోను ఆవిష్కరించడం వరకు, మేము భద్రత మరియు డిజైన్ యొక్క సరిహద్దులను ముందుకు తీసుకువెళతానే ఉన్నాము. ఈ గుర్తింపును సంవత్సరం తర్వాత సంవత్సరం పొందడం అనేది శ్రేష్ఠత పట్ల మా అచంచలమైన అంకితభావానికి నిదర్శనం.



### గ్రీన్ రెసిడెన్షియల్ డెవలప్‌మెంట్‌పై
## ఐజిబిసి ఫోరమ్‌లో చర్చలు

విజయవాడ: సీఐఐ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి), విజయవాడలో గ్రీన్ రెసిడెన్షియల్ డెవలప్మెంట్ ఫర్ ఎ సస్టైనబుల్ ఫ్యూచర్ అనే అంశంపై సెషన్ను నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్లో గ్రీన్ బిల్డింగ్లు మరియు సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడంలో ముఖ్యమైన ముందడుగు అయిన ఈ సెషన్, పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడంతోపాటు నివాసితులకు ఉన్నత జీవన ప్రమాణాలను పెంపొందించడంలో విధాన రూపకర్తలు, సుస్థిరత నిపుణులు మరియు బిల్డర్ల సహకార విధానం ఎలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందనే దానిపై దృష్టి సారించింది. హరిత భవనాలు మరియు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గణనీయమైన పురోగతిని సాధించింది. శక్తి-సమర్థవంతమైన నిర్మాణ నియమావళిని అనుసరించడం లో మరియు స్థిరమైన నిర్మాణ పద్ధతులను ప్రోత్సహించడానికి ప్రోత్సాహకా లను అందించడంలో రాష్ట్రం చురుకుగా ఉంది. పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి గ్రీన్ రేటింగ్ పొందిన భవనాల కోసం ప్రాజెక్ట్ యొక్క మొత్తం స్థిర మూలధన పెట్టుబడిపై 25% సబ్సిడీని అందిస్తుంది. ఇది ఎంఎస్ ఎం ఈ లు మరియు పెద్ద పరిశ్రమలు రెండింటికీ వర్తిస్తుంది. ప్రారంభోత్సవంలో శ్రీ వై.వి. రమణారావు, ప్రెసిడెంట్, క్రెడాయ్ ఆంధ్ర ప్రదేశ్‌బీ శ్రీ కిరణ్ పరుచూరి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఆంధ్ర ప్రదేశ్ మరియు ఐజిబిసి అమరావతి చాప్టర్ చైర్మన్ విజయ సాయి మేకా మరియు ఐజిబిసి అమరావతి చాప్టర్ కో-ఛైర్ గణేష్ సాయి చైతన్య గాలి సమక్షంలో.ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐజిబిసి అమరావతి చాప్టర్ చైర్మన్ శ్రీ విజయ్ సాయి మెక్కా తన స్వాగత వ్యాఖ్యలలో విధాన రూపకర్తలు, పరిశ్రమ సంఘాలు మరియు తుది వినియోగదారుతో సమగ్రంగా అవగాహన కల్పించేందుకు మరియు గ్రీన్ రెసిడెన్షియల్ భవనాల దత్తతకు సహకరించాల్సిన అవసరం గురించి మాట్లాడారు. "నివాస రంగం అధిక సహజ వనరులను వినియోగిస్తుంది. ఐజిబిసి యొక్క గ్రీన్ బిల్డింగ్ పద్ధతులను అవలంబించడం ద్వారా, గృహాలు మరియు నివాస సంఘాలు తమ కార్బన్ పాదముద్రను తగ్గించగలవు, నీరు మరియు శక్తి వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయగలవు మరియు మొత్తం జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ మరియు అవస్థాపన వృద్ధికి ప్రధాన కేంద్రంగా ఎదుగుతోంది.

### అతుల్ గ్రీన్‌టెక్, వాలియోలతో హోండాయునైట్ భాగస్వామ్యం




ఎలక్ట్రిక్ వాహనాల కోసం త్వరిత మరియు సులభమైన బ్యాటరీ మార్పిడి సాంకేతికతతో కూడిన ఎలక్ట్రిక్ త్రీ వీలర్ల యొక్క కొత్త భావన యొక్క వాణిజ్యీ కరణను ప్రారంభించడానికి అతుల్ గ్రీన్టెక్ ప్రైవేట్ లిమిటెడ్ (అతుల్), వాలియో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (వాలియో) మరియు హోండా పవర్ ప్యాక్ ఎనర్జీ ఇండియా ఒక భాగస్వామ్యంలోకి ప్రవేశించాయి. బ్యాటరీలను రీఛార్జ్ చేయడానికి అవసరమైన డౌన్టైమ్ను తగ్గించడం ద్వారా ఎలక్ట్రిక్ వాహనాల సామర్థ్యం మరియు సౌలభ్యాన్ని మెరుగుపరచడం ఈ సహకారం లక్ష్యం. HEID యొక్క అధునాతన బ్యాటరీ సాంకేతికత, వాలియో యొక్క కాంపాక్ట్ పవర్ట్రెయిన్ యూనిట్ మరియు మూడు చక్రాల ఎలక్ట్రిక్ వాహనాలలో అతుల్ నైపుణ్యంతో కలిపి, పట్టణ రవాణాకు నమ్మకమైన మరియు స్థిరమైన పరిష్కారాన్ని అందిస్తుంది. ఈ చొరవ భారతదేశంలో EVల స్వీకరణను వేగవంతం చేస్తుందని, ఉద్గార తగ్గింపుకు దోహదపడుతుందని మరియు ఈ ప్రాంతంలో క్లీనర్ మరియు గ్రీన్ మొబిలిటీ పరిష్కారాలను ప్రోత్సహిస్తుందని భావిస్తున్నారు. "పరస్పర మార్పిడి ఉత్పత్తులు ఎలక్ట్రిక్ వాహన రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తాయి. బ్యాటరీలను రీఛార్జ్ చేయవలసిన అవసరాన్ని తొలగించడం ద్వారా అవి కస్టమర్ ఆదాయాలను పెంచుతాయి. ఎక్స్ఛేంజ్ స్టేషన్ల యొక్క విస్తృతమైన నెట్వర్క్ శ్రేణి ఆందోళనను తగ్గిస్తుంది. బ్యాటరీ కంపెనీ ఆస్తిగా ఉన్నందున, వినియోగదారులు తక్కువ వాహన ఖర్చులు మరియు తగ్గిన వారంటీ బాధ్యతల నుండి ప్రయోజనం పొందుతారు" - అని విజయ్ కేడియా, అతుల్ ఆటో డైరెక్టర్ అన్నారు.

## జీ తెలుగులో సంక్రాంతికి వస్తున్నాం




వరుస సూపర్హిట్ సినిమాలు, సరికొత్త కాన్సెప్టతో ఫిక్షన్, నాన్ఫిక్షన్ షోలతో అలరిస్తున్న జీ తెలుగు మరో త్రిపుల్ బొనాంజా ఎంటర్టైన్మెంట్తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్బస్టర్గా నిలిచిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాని వరల్డ్ టెలివిజ్ ప్రీమియర్గా ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. జీ తెలుగు 16 సీరియల్స్ పోటీపడే సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్, మధ్యతరగతి కుటుంబ కథతో ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందుతున్న లక్ష్మీ నివాసం సీరియల్ని ప్రారంభించనుంది. సంక్రాంతికి వస్తున్నాం మార్చి 1(శనివారం)న సాయంత్రం 6 గంటలకు, నటులు శ్రీకాంత్, రోజా, రాశి, డైరెక్టర్ అనిల్ రావిపూడి అతిథులుగా హాజరైనసూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ గ్రాండ్ లాంచ్ మార్చి 2(ఆదివారం) సాయంత్రం 6 గంటలకు, ప్రేమ, బాధ్యత, బంధాలే ప్రధానంగా సాగే సరికొత్త సీరియల్ లక్ష్మీ నివాసం ప్రారంభం మార్చి 3(సోమవారం) రాత్రి 7 గంటలకు.. మీ జీ తెలుగులో! త్రిపుల్ ధమాకా ఎంటర్టైన్మెంట్.. మార్చి 1 నుంచి 3 వరకు తప్పకుండా చూసేయండి!

### అల్పన్ లీబె జస్ట్ జెల్లీ నుంచి
## జంగిల్ ల్యాండ్ మరియు ఫ్రూటీ సలాడ్




పర్ఫెట్టి వ్యాన్ మిల్లీ హౌస్ నుండి దిగ్గజపు బ్రాండ్ అల్పన్ లీబె జస్ట్ జెల్లీ ఇంతకు ముందు ఎన్నడూ చూడని ఉల్లాసకరమైన జెల్లీ ఆకారాలు, జంగిల్ ల్యాండ్ మరియు ఫ్రూటీ సలాడ్‌ను పరిచయం చేసింది, రుచికరమైన విందుల కోసం తయారు చేయబడింది- ఉత్తేజభరితమైన ఉల్లాసకరమైన సాహసానికి మార్గం. విస్తృత శ్రేణి రంగులు, రుచులలోని కొత్త ఆకారాలలో కోతి, అరటి పండు ,అనాస పండు, స్ట్రాబెర్రీ, కమల పండ్లు, గ్రీన్ యాపిల్ వంటివి రుచితో వినోదాన్ని కలపడానికి ఒక విలక్షణమైన మార్గాన్ని కేటాయిస్తాయి. "వినియోగదారులు తమ జీవితాల్లో ప్రతి భాగంలో కొత్త అనుభవాలను కోరుకుంటారు మరియు ఆవిష్క్రణ మార్గంలో మేము కొనసాగుతున్న కారణంగా అల్పన్ లీబె జస్ట్ జెల్లీ జింగిల్ ల్యాండ్ మరియు ఫ్రూటీ సలాడ్‌లు మనకు ఒక ఉత్తేజభరితమైన మైలురాయి. రూ.10 ధరకి లభించే కోతి వంటి ఉత్తేజభరితమైన కొత్త ఆకారా లు పరిశ్రమలో మొదటి సారిగా వినియోగదారులు ఏ విధంగా నిమగ్నమవు తారని పరిమితులను చెరిపివేస్తూ, ప్రతి బైట్‌ను ఆట సమయం అవకాశంగా మారుస్తాయి. మేము నియమాన్ని సవాలు చేయడాన్ని కొనసాగిస్తూ, ప్రతి చోట ఉన్న స్నాకర్స్ యొక్క ఊహను రేకెత్తించే తాజా మరియు ఉత్తేజభరితమైనది తీసుకువస్తున్నాం" అని గుంజన్ ఖేతాన్, మార్కెటింగ్ డైరెక్టర్, పెర్ఫెట్టీ వాన్ మెల్ ఇండియా అన్నారు.

## మహా కుంభ్‌లో కోకా-కోలా ఇండియా సేవలు



న్యూఢిల్లీ: భారతదేశంలోని అతిపెద్ద ఆధ్యాత్మిక సమావేశాలలో ఒకటి మహాకుంభ్ 2025లో ప్రారంభమైనందున, కోకా-కోలా ఇండియా తమ 'మైదాన్ సాఫ్' ప్రచారంతో ప్రవర్తనా పూర్వక మార్పును నడిపించడంలో మరియు శాశ్వత విలువను సృష్టించడంలో ముందుంది. ఈ సంవత్సరం, బ్రాండ్ పర్యావరణ సవాళ్లను మాత్రమే ఎదుర్కోవడం లేదు బీ వ్యర్థాలను విలువగా మార్చే ఆలోచనాత్మక, కమ్యూనిటీ-ఆధారిత కార్యక్రమాలతో ఇది నిజమైన మార్పును ప్రేరేపిస్తుంది. రీసైకిల్ చేయబడిన పెట్ జాకెట్ల నుండి బాధ్యతాయుతంగా వ్యర్థాలను పారవేయడాన్ని ప్రోత్సహించే హైడ్రేషన్ కార్ట్ల వరకు, ఈ పర్యావరణ అనుకూల ఆవిష్కరణలు స్థానిక కమ్యూనిటీలకు సాధికారత ఇస్తూనే పర్యావరణాన్ని గౌరవించడం అంటే ఏమిటో పునర్నిర్వచించాయి.

"తాము సందర్శకులకు ఏవైనా ప్లాస్టిక్ బాటిళ్లను ఇక్కడ వేయమని చెబుతున్నాము, తద్వారా వాటిని రీసైకిల్ చేయవచ్చు. ఇది నీటిని అమ్మడం గురించి మాత్రమే కాదుకుంభ్ను శుభ్రంగా ఉంచడం గురించి" అని హైడ్రేషన్ కార్ట్ విక్రేత మాలా గోస్వామి అన్నారు.

ఈ కార్యక్రమంపై కోకాకోలా ఇండియా వైస్ ప్రెసిడెంట్ దేవయాని రాణా మాట్లాడుతూ "2025 మహాకుంభ్‌లో మా మైదాన్ సాఫ్ ప్రచారం యొక్క శాశ్వత ప్రభావం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఉమ్మడి కార్యక్రమాల ద్వారా, మేము సమాజాన్ని శక్తివంతం చేస్తున్నాము, బాధ్యతాయుతమైన ప్రవర్తనను ప్రోత్సహిస్తున్నాము మరియు సవాళ్లను అర్థవంతమైన అవకాశాలుగా మారుస్తున్నాము. వ్యర్థాలను నిర్వహించడానికి మాత్రమే కాకుండా, దానిని ఉద్దేశపూర్వకంగా ఎలా ఉపయోగించవచ్చో పునర్నిర్వచించటానికి మనం కలిసి పనిచేసినప్పుడు ఏమి సాధించవచ్చో తెలపటానికి ఈ ప్రచారం నిదర్శనంగా ఉంది" అని అన్నారు. మహా కుంభ్ 2025 ముగింపు దశకు చేరుకున్నందున, సందేశం స్పష్టంగా ఉంది: పర్యావరణ పరిరక్షణ ఇక్కడితో ఆగదు. సమాజాలను శక్తివంతం చేయడం, బాధ్యతాయుతమైన రీతిలో వ్యర్థాల నిర్వహణను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన అలవాట్లను పెంపొందించడం ద్వారా, కోకా కోలా ఇండియా యొక్క 'మైదాన్ సాఫ్' ప్రచారం దాని ప్రయోజనాలను మహా కుంభ్ పండుగను మించి విస్తరించేలా చేస్తుంది, నిరంతర పర్యావరణ నిర్వహణను ప్రేరేపిస్తుంది.

## ఫ్యూచర్ జనరాలి ఇండియా ఇన్సూరెన్స్ 'ఇట్స్ ఎ వండర్‌ఫుల్ వరల్డ్'

FUTURE GENERALI
TOTAL INSURANCE SOLUTIONS

ముంబై : ఫ్యూచర్ జనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ `ఇట్స్ ఎ వన్డర్ఫుల్ వరల్డ్' అనే కాఫీ టేబుల్ పుస్తకాన్ని ప్రారంభించడం ద్వారా తన డిఈఐ ప్రయాణంలో గర్వంగా కొత్త పేజీని తిప్పింది - ఇది చేరిక, స్థితిస్థాపకత మరియు మార్పు యొక్క జీవిత కథలను తీసుకువచ్చే కాఫీ టేబుల్ పుస్తకం.

ఒక గొప్ప కార్యక్రమంలో ప్రారంభించబడిన ఈ పుస్తకం, FGII యొక్క వైవిధ్యం, సమానత్వం మరియు చేరిక పట్ల అచంచలమైన నిబద్ధతలో ఒక శక్తివంతమైన మైలురాయిని సూచిస్తుంది, ప్రతి స్వరం వినిపించినప్పుడు, ప్రపంచం నిజంగా 'అద్భుతంగా' మారుతుందని రుజువు చేస్తుంది. ఈ పుస్తకం వివిధ రంగాలలోని వ్యక్తులతో పాటు FGII యొక్క PwD ఉద్యోగుల యొక్క సజీవ స్ఫూర్తిదాయకమైన కథలను అందిస్తుంది. ఇది ఫ్యూచర్ జనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ 1% ప్రాతినిధ్యాన్ని సాధించడంలో మైలురాయిని జరుపుకుంటుంది.

పుస్తక ఆవిష్కరణకు ప్రముఖ నటుడు మరియు నిర్మాత రానా దగ్గుబాటిబీ ప్రఖ్యాత నటి మరియు భరతనాట్య నృత్యకారిణి సుధా చంద్రన్‌బీ రెండుసార్లు పారాలింపిక్ ఛాంపియన్ అవని లేఖరా మరియు బోలెంట్ ఇండస్ట్రీస్ సిఈఓ శ్రీకాంత్ బొల్లా వంటి ప్రముఖ అతిథులు హాజరయ్యారు. ఈ ఆవిష్కరణ సందర్భంగా ఫ్యూచర్ జనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఈఓఅనుప్ రౌ మాట్లాడుతూ, "చేరిక అనేది కేవలం ఒక విధానం కాదుఅది ఒక వాస్తవికతగా ఉండాలి.

నిజమైన చేరిక అంటే ప్రతి వాటాదారుడికి టేబుల్ వద్ద ఒక స్థానం ఉంటుంది, మనం సృష్టించే పరిష్కారాలు మనం సేవ చేసే విభిన్న సమాజాలను ప్రతిబింబిస్తాయని నిర్ధారిస్తుంది. మా శ్రామిక శక్తిలో 1% మంది విభిన్న శక్తులు కలిగిన వ్యక్తులతో రూపొందించబడ్డారని మేము గర్విస్తున్నాము అన్నారు.

## సీఆర్‌డిఎంఓ వృద్ధి సామర్థ్యం 22 - 25 బిలియన్ల డాలర్లు




ఇన్నోవేటివ్ ఫార్మాస్యూటికల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్, పదకొండు ప్రముఖ సీఆర్‌డిఎంఓ కూడిన కొత్తగా ఏర్పడిన పరిశ్రమ సంస్థ, ఆవిష్కరణ, సహకారం మరియు విధాన వాదన ద్వారా ప్రపంచ ఔషధ విలువ గొలుసులో భారతదేశం యొక్క స్థానాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ ఔషధ విలువ గొలుసులో భారతదేశ స్థానాన్ని పెంచే లక్ష్యంతో పదకొండు సీఆర్‌డిఎంఓ లు ఐపిఎస్ఓను ఏర్పాటు చేయడానికి సహకరించాయి మరియు ఈ పరిశ్రమ సంస్థ హైదరాబాద్ లో బయోఆసియా 2025 మొదటి రోజు ప్రారంభించబడింది. గ్లోబల్ సరఫరా గొలుసు పునర్వ్యవస్థీకరణలు, ఏడిసిలు మరియు ఆన్ఎన్ ఏ చికిత్సా విధానాలు వంటి అధునాతన పద్ధతులు మరియు పెరుగుతున్న పెట్టుబడుల ద్వారా 2035 నాటికి భారతదేశం సీఆర్డిఎంఓ మార్కెట్ సామర్థ్యం $22-25 బిలియన్లకు పెరుగుతుందని హైలైట్ చేసే B నివేదిక "అన్లీషింగ్ ది టైగర్: ఇండియన్సీఆర్డిఎంఓ సెక్టార్ 2025"తో పాటు మేము పత్రికా ప్రకటనను కూడా జత చేసాము. ఈ నివేదిక నియంత్రణా క్రమబద్ధీకరణ, ప్రతిభ విస్తరణ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధితో సహా రంగాన్ని స్కేలింగ్ చేయడానికి కీలకమైన ఆవశ్యకతలను వివరిస్తుంది.

సింజీన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్సీఈఓ డిజిగ్నేట్ పీటర్ బెయిన్స్, వృద్ధిని సాధించడానికి అన్ని వాటాదారులలో ఇటువంటి సహకారాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. "భారతీయ సీఆర్‌డిఎంఓ రంగం ప్రధాన పరివర్తనకు సిద్ధంగా ఉంది, ప్రపంచ బయోఫార్మా మరియు విస్తృత లైఫ్ సైన్సెస్ అవుట్సోర్సింగ్ మార్కెట్ నమూనాలకు సేవ చేయడంలో అగ్రగామిగా మారే అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని గ్రహించడానికి భారతీయ సీఆర్డిఎంఓ పర్యావరణ వ్యవస్థలోని అన్ని వాటాదారుల మధ్య మార్పు మరియు సహకారం అవసరం. ప్రముఖ పరిశ్రమ ఆటగాళ్ళుగా, స్వాభావిక సామర్థ్యాన్ని గ్రహించడానికి, చిన్న అణువుల అభివృద్ధి మరియు తయారీలో మన గుర్తించబడిన బలాలను దాటి కొత్త సాంకేతికతలు మరియు పద్ధతులలోకి వెళ్లాలనే దృష్టి, ఆశయం మరియు ఉద్దేశ్యాన్ని మనం వ్యక్తపరచాలి. ఇతర భౌగోళికాలతో పోటీ పడటానికి భారతదేశంలో మరింత పోటీతత్వ నియంత్రణ మరియు ఆర్థిక పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి మనం ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి మరియు సహకరించాలి." అన్నారాయన.

## కిరాణాప్రో బ్రాండ్ అంబాసిడర్‌గా పివి సింధు



న్యూఢిల్లీ/హైదరాబాద్: భారతదేశంలోని ప్రముఖ ఏఐ-ఆధారిత క్విక్ కామర్స్ ప్లాట్ ఫామ్ కిరాణాప్రో, భారతదేశ బ్యాడ్మింటన్ ఐకాన్ పివి సింధును పెట్టుబడిదారుడిగా మరియు బ్రాండ్ అంబాసిడర్గా స్వాగతించడం ద్వారా ఒక పెద్ద ముందడుగు వేసింది. కిరాణాప్రో ప్రఖ్యాత భారత షట్లర్ మరియు ఒలింపిక్ పతక విజేత నుండి గణనీయమైన పెట్టుబడిని పొందింది. ఈ పెట్టుబడి కిరాణాప్రో యొక్క సీడ్ ఫండింగ్ రౌండ్లో మొదటి నిబద్ధతను సూచిస్తుంది. ఈ వ్యూహాత్మక సహకారం అత్యాధునిక సాంకేతికత మరియు ఏఐ-ఆధారిత పరిష్కారాలతో పోరుగున ఉన్న కిరాణా దుకాణాలను శక్తివంతం చేయడం ద్వారా భారతదేశ రిటైల్ దృశ్యాన్ని విప్లవాత్మకంగా మార్చాలనే బ్రాండ్ లక్ష్యంపై సింధు నమ్మకాన్ని నొక్కి చెబుతుంది. పివి సింధు మరియు కిరాణాప్రో మధ్య భాగస్వామ్యాన్ని కార్నర్ స్టోన్ స్పోర్ట్ సులభతరం చేస్తోంది, ఇది బ్రాండ్ యొక్క దీర్ఘకాలిక దృక్పథానికి అనుగుణంగా ఉండే సజావుగా సహకారాన్ని నిర్ధారిస్తుంది.

ఈ భాగస్వామ్యం తర్వాత, పివి సింధు బహుళ డిజిటల్ మరియు సాంప్రదాయ మీడియా ప్రచారాలలో కనిపిస్తుంది, ఆమె జెర్సీపై కిరాణా ప్రో లోగోను ధరిస్తుంది, దాని ప్రేక్షకులతో బ్రాండ్ యొక్క సంబంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది. కంపెనీ టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లోకి తన పరిధిని విస్తరించాలని చూస్తున్న సమయంలో, ఈ సంఘం నమ్మకం మరియు పరిచయాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.

కిరాణాప్రో సహ వ్యవస్థాపకుడు & సిఈఓ దీపక్ రవీంద్రన్ మాట్లాడుతూ, "ఈ భాగస్వామ్యం కిరాణాప్రోకు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. పివి సింధు నైపుణ్యం మరియు సంకల్పానికి ప్రతిరూపం. లక్షలాది కిరాణా స్టోర్లను లక్షలాది స్థానిక కస్టమర్ లకు అనుసంధానించే దేశవ్యాప్త నెట్‌వర్క్ ను నిర్మించే పనిని మేము చేపట్టాము. సింధు మద్దతు మా ప్రయత్నాలకు గుర్తింపు మరియు స్థానిక సమాజాలను సాధికారపరచడం కోసం మేము మరింత కష్టపడి పనిచేయడానికి ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. అన్నారు.

పివి సింధు మాట్లాడుతూ, "నేను ఎల్లప్పుడూ సాధికారత శక్తిని నమ్ముతాను మరియు కిరాణాప్రో పొరుగు కిరాణా దుకాణాలు సాంకేతికతను స్వీకరించడానికి, కొత్త అవకాశాలను అన్ లాక్ చేయడానికి మరియు పెరుగుతున్న డిజిటల్ ప్రపంచంలో అభివృద్ధి చెందడానికి సహాయం చేయడం ద్వారా నిజమైన మార్పును తీసుకువస్తోంది. ఇది రిటైల్కు అతీతంగా ఉంటుంది - ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మార్చడం మరియు భారతదేశం యొక్క మొత్తం అభివృద్ధికి దోహదపడటం గురించి. కమ్యూనిటీలను సాధికారపరచడం మరియు శాశ్వత ప్రభావాన్ని సృష్టించడం అనే ఈ అర్థవంతమైన మిషన్కు మద్దతు ఇవ్వడానికి బ్రాండ్ అంబాసిడంగా మరియు పెట్టుబడిదారుడిగా కిరాణాప్రోలో చేరడం నాకు గర్వంగా ఉంది." అన్నారు.

## కోటక్ కొత్త బ్రాండ్ ఫిలాసఫీ 'హౌస్లా హై తో హెూ జాయేగా'




ముంబై - కోటక్ మహీంద్రా బ్యాంక్ తన పరివర్తనను సూచించే 'హౌస్లా హై తో హెూ జాయేగా' అనే కొత్త గ్రూప్ బ్రాండ్ తత్వశాస్త్రాన్ని ప్రకటించింది. ఈ శక్తివంతమైన కొత్త గ్రూప్ బ్రాండ్ తత్వశాస్త్రం కోటక్ యొక్క నిబద్ధతను బలోపేతం చేస్తుంది. ఇంకా, కేవలం ఒక బ్యాంకుగానే కాకుండా, ఆశాజనక భారతీయుల కోసం ఒక సమగ్ర ఆర్థిక సేవల సంస్థగా నిలబెట్టడానికి నూతన దృక్పథాన్ని ప్రతిబింబి స్తుంది. ఈ తత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, కోటక్ బహుళ-ఛానల్ మార్కెటింగ్ ప్రచారాన్ని ప్రారంభించింది. టెలివిజన్, డిజిటల్, ప్రింట్, అవుట్డోర్ మరియు సోషల్ మీడియా ద్వారా విస్తరించనున్న ఈ ప్రచారం, భారతీయులను వారి లక్ష్యాలను సాధించడానికి మరింత ధైర్యంగా ముందుకు సాగేలా ప్రేరేపించడమే లక్ష్యంగా పెట్టుకుంది. రోహిత్ భాసిన్, ప్రెసిడెంట్-హెడ్ అఫ్లుయెంట్, బిజినెస్ బ్యాంకింగ్ మరియు చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, కోటక్ మహీంద్రా బ్యాంక్ మాట్లాడుతూ "'హౌస్లా హై తో హెూ జాయేగా' కేవలం ఒక బ్రాండ్ తత్వశాస్త్రం మాత్రమే కాదుఇది కోటక్‌లో ఒక విప్లవాత్మక ఉద్యమానికి తొలి అడుగు. ఇది మా వ్యాపారానికి కొత్త శక్తిని అందించడంతో పాటు, సరైన ఆర్థిక భాగస్వామ్యం ఉన్నప్పుడు అసాధారణ ఫలితాలు సాధించగలమనే మా లోతైన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది కోటక్లో అనేక సాహసోపేతమైన మార్పులకు నాంది మాత్రమే, ఆశాజనక భారతీయులకు మరింత సమర్థవంతమైన సేవలను అందించేందుకు తీసుకునే కొత్త దిశను ఇది సూచిస్తుంది." అని అన్నారు. పెద్ద కలల కోసం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడానికి మద్దతునివ్వడమే లక్ష్యంగా పెట్టుకుంది. 'హౌస్లా హై తో హెూ జాయేగా' ఈ నమ్మకానికి నిదర్శనం, ఇది అన్ని వర్గాల భారతీ యుల ఆకాంక్షలు, ధైర్యాన్ని మరియు ఆశావాదాన్ని ప్రతిబింబిస్తుంది. కోటక్లో, ఈ ప్రచారం వ్యక్తిగత పురోగతినే కాకుండా, దేశవ్యాప్తంగా ఉన్న అపారమైన అవకాశాలను జరుపుకునే సందేశంగా నిలుస్తుందని మేము విశ్వసిస్తున్నామన్నారాయన.

## ఇన్ఫ్లూయెంజా వైరస్‌కు జైడస్ లైఫ్ సైన్సెస్ వ్యాక్సిన్

zydus
Dedicated To Life

అహ్మదాబాద్: ప్రముఖ, ఆవిష్కరణ ఆధారిత, ప్రపంచ ఔషధ సంస్థ అయిన జైడస్, 2025 దక్షిణ అర్ధగోళంలో ఉపయోగించడానికి WHO సిఫార్సు చేసిన క్వాడ్రివాలెంట్ ఇన్ఫ్లుఎంజా వైరస్ వ్యాక్సిన్ల కూర్పు ప్రకారం సీజన్ యొక్క మొట్టమొదటి భారతదేశపు ఫ్లూ రక్షణను విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది. కంపెనీ యొక్క క్వాడ్రివాలెంట్ ఇన్యాక్టివేటెడ్ ఇన్ఫ్లుఎంజా వ్యాక్సిన్ వాక్సిఫ్లూ-4, A/విక్టోరియా/4897/2022 (H1N1)pdm09-లాంటి వైరస్, A/క్రొయేషియా/10136RV/2023 (H3N2)-లాంటి వైరస్, B/ఆస్ట్రియా/1359417/2021 - లాంటి వైరస్, B/ఫుకెట్/3073/2013 (B/యమగాటా వంశం)-లాంటి వైరస్1 నుండి రక్షణను అందిస్తుంది. ఇన్ఫ్లుఎంజా A మరియు ఇన్ఫ్లుఎంజా B రెండింటి జాతులను కవర్ చేయడం ద్వారా క్వాడ్రివాలెంట్ వ్యాక్సిన్ విస్తృత రక్షణను అందిస్తుంది మరియు టీకా అసమతుల్యత ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఈ వ్యాక్సిన్ను సెంట్రల్ డ్రగ్ లాబొరేటరీ క్లియర్ చేసింది. జైడస్ లైఫ్సైన్సెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షార్విల్ పటేల్ మాట్లాడుతూ, "అభివృద్ధి చెందుతున్న మరియు అభివృద్ధి చెందిన దేశాలలో ప్రజారోగ్యానికి నివారణలు కీలకం మరియు వ్యాక్సిన్ లు జీవన నాణ్యతను మెరుగుపరిచే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. భారతదేశంలో, ఆరోగ్య సంరక్షణ సవాళ్లను పరిష్కరించగల సరసమైన, అధిక-నాణ్యత వ్యాక్సిన్ లను పొందాల్సిన అవసరం ఉంది. వాక్సిఫ్లూ-4 వంటి వ్యాక్సిన్లతో మేము వార్షిక రోగనిరోధకత మరియు ఫ్లూ వ్యాప్తిని నివారించడం ద్వారా ప్రజారోగ్యానికి సేవ చేస్తున్నాము." అని అన్నారు.

### భారత్‌లో అతి పెద్ద హెూమ్ హెల్త్ కేర్ నెట్‌వర్క్‌గా
## స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్

STAR Health Insurance
Personal & Caring
The Health Insurance Specialist

ఇండియా: భారతదేశపు రిటైల్ హెల్త్ ఇన్సూరెన్స్ దిగ్గజం స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్) తమ హెచ్హెచ్సీ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా 100 ప్రాంతాలకు విస్తరించడం ద్వారా దేశంలోనే అతి పెద్ద హెూమ్ హెల్త్ కేర్ (హెచ్‌హెచ్‌సీ) ప్రొవైడరుగా నిల్చింది. 2023 జులైలో ప్రారంభించిన ఈ ప్రోగ్రాం, ప్రస్తుతం స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కస్టమర్లలో 85 శాతం మందికి, జేబుపై ఎలాంటి అదనపు భారం పడకుండా మూడు గంటల్లోపే, ఇంటి ముంగిట్లోనే క్యాష్లెస్ వైద్య సంరక్షణ సేవలు అందిస్తోంది. భారత్‌లో ఆరోగ్య సంరక్షణ సేవలను మరింతగా అందుబాటులోకి తెచ్చేందుకు, లభ్యత మరియు అఫోర్డబిలిటీని పెంచేందుకు ఇది తోడ్పడుతోంది. "హెల్త్ ఇన్సూరెన్స్ అంటే ఆర్థిక కవరేజీకి మాత్రమే పరిమితం కాకుండా అంతకు మించి సేవలు అందించే విధంగా ఉండాలని స్టార్ హెల్త్ విశ్వసిస్తుంది. అందుబాటు ధరలో, అందుబాటు స్థాయిలోని ఆరోగ్య సంరక్షణకు మరియు వ్యక్తులకు మధ్య వారధిగా ఇది నిలుస్తోంది. వైద్య సంరక్షణ పొందే క్రమంలో ఎదురయ్యే అధిక హాస్పిటలైజేషన్ వ్యయాలు, లాజిస్టిక్స్ పరమైన సవాళ్లు, ఒత్తిళ్లులాంటి అడ్డంకులను తొలగించడమనేది మా లక్ష్యం. కస్టమర్లకు సౌకర్యవంతంగా ఉండేలా నాణ్యమైన వైద్య సంరక్షణను వారి చెంతకే తేవడం ద్వారా వారు మరింత నిశ్చింతగా ఉండేలా తోడ్పడాలనేది మా ఉద్దేశం. మా కస్టమర్ల మారుతున్న అవసరాలకు అనుగుణంగా హెల్త్కేర్ అందుబాటులో ఉండేలా చూడటంపై మేము ప్రధానంగా దృష్టి పెడుతున్నామనేందుకు ఇది నిదర్శనం" అని స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈవో ఆనంద్ రాయ్ తెలిపారు.

### ఆరుగురు భారతీయులకు రోటరీ 'గ్లోబల్ ఛాంపియన్స్ ఆఫ్ పీస్'



వ్యవసాయ ఆవిష్కరణల ద్వారా గ్రామీణ సంఘర్షణలను నివారించడంలో ఆమె చేసిన అద్భుతమైన కృషికి 2024-25 సంవత్సరానికి ప్రతిష్టాత్మకమైన పీపుల్ ఆఫ్ యాక్షన్: ఛాంపియన్ ఆఫ్ పీస్ గుర్తింపును పొందిన ఆరుగురు ప్రపంచ గ్రహీతలలో స్వాతి హెర్కల్ కూడా ఉన్నారని రోటరీ ఇంటర్నేషనల్ ఈరోజు ప్రకటించింది. మహారాష్ట్రలోని వై రోటరీ క్లబ్ సభ్యురాలు హెర్కల్, భారతదేశంలో చిన్న తరహా రైతులు ఎదుర్కొంటున్న పెరుగుతున్న ఆర్థిక ఒత్తిళ్లకు ప్రతిస్పందనగా ఈ చొరవను అభివృద్ధి చేశారు. ఈ సంవత్సరం విజేతలను అభినందిస్తూ, రోటరీ ఇంటర్నేషనల్ 2024-25 అధ్యక్షురాలు స్టెఫానీ ఉర్చిక్ ఇలా అన్నారు, "శాంతి నిర్మాణం సంఘర్షణను పరిష్కరించడం, విశ్వాసాన్ని పెంపొందించడం మరియు అవగాహనను పెంపొందించడం వైపు మొదటి అడుగు వేసే వ్యక్తులతో ప్రారంభమవుతుంది. వారి కమ్యూనిటీలలో ప్రయత్నాలకు నాయకత్వం వహించడం ద్వారా, ఈ గౌరవ విజేతలు అట్టడుగు స్థాయి చొరవలు శాశ్వత శాంతికి ఎలా పునాది వేయగలవో ఉదాహరణగా చూపిస్తారు."

### గ్లోబల్ లాట్ కనెక్టివిటీ ప్రొవైడర్ వైర్పాస్‌తో జతకట్టిన హెచ్‌పిఎల్



కుండ్లి, ఫిబ్రవరి 25, 2025: స్మార్ట్ మీటర్ విభాగంలో తన ఉనికిని పెంచుకోవాలని చూస్తున్న హెచ్పిఎల్ ఎలక్ట్రిక్ & పవర్ లిమిటెడ్ (ఎలక్ట్రిక్ పరికరాలు మరియు స్మార్ట్ మీటర్లలో దీర్ఘకాల నాయకురాలు, అధునాతన మీటరింగ్ మౌలిక సదుపాయాలలో ఆర్ఎఫ్ మెష్ టెక్నాలజీ కోసం గ్లోబల్ లాట్ కనెక్టివిటీ ప్రొవైడర్ వైర్పాస్తో కలిసి భారతదేశంలో మొట్టమొదటి "వైర్ పాస్ సర్టిఫైడ్ ఇన్-మీటర్ గేట్ వే"ని ప్రారంభించింది. ఈ ఆఫర్ సాంప్రదాయ గేట్వేలలో అడ్డంకులను తగ్గిస్తుందని మరియు పౌరులు 24/7 విద్యుత్కు సజావుగా ప్రాప్యత పొందేలా చేస్తుందని భావిస్తున్నారు. ఈ ఉత్పత్తి యొక్క ప్రత్యేక లక్షణాల గురించి హెచ్ పిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ రిషి సేథ్ మాట్లాడుతూ, "స్మార్ట్ మీటర్లోనే పూర్తిగా ధృవీకరించబడిన గేట్ వేను పొందుపరచడం ద్వారా, సాధారణంగా పాచీ సెల్యులార్ కవరేజ్తో పోరాడుతున్న యుటిలిటీల కోసం మేము విస్తరణను సులభతరం చేస్తున్నాము. విశ్వసనీయ డేటా సేకరణను నిర్ధారించడంతో పాటు, ఈ విధానం యాజమాన్యం యొక్క మొత్తం ఖర్చును గణనీయంగా తగ్గిస్తుంది మరియు రోల్ అవుట్ ను సులభతరం చేస్తుంది, భారతదేశంలో ఏఎంఐ ల్యాండ్స్కేప్ను సంభావ్యంగా మారుస్తుంది." అన్నారు.

# ప్రధాని మోడీ మహాశివరాత్రి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ: మహాశివరాత్రి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు శ్రేయస్సు, మంచి ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు.
"శివుడికి అంకితం చేయబడిన పండుగ అయిన మహాశివరాత్రి శుభాకాంక్షలు. ఈ దివ్య సందర్భం మీ అందరికీ ఆనందం, శ్రేయస్సు మరియు మంచి ఆరోగ్యాన్ని తీసుకురావాలని మరియు అభివృద్ధి చెందిన భారతదేశం కోసం మీ సంకల్పాన్ని బలోపేతం చేయాలని కోరుకుంటున్నాను" అని ప్రధాని మోదీ Xలో రాశారు.
కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఈ పవిత్ర పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.
"పవిత్రమైన మహాశివరాత్రి పండుగ సందర్భంగా దేశవాసులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.
శివుడు మరియు శక్తి కలయిక యొక్క ఈ పండుగ ఆధ్యాత్మికత, ఆత్మపరిశీలన మరియు విశ్వాసం యొక్క గొప్ప పండుగ.
అందరి సంక్షేమం కోసం నేను దేవాధిదేవ్ మహాదేవ్ను ప్రార్థిస్తున్నాను" అని అమిత్ షా X పై రాశారు.
కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ పౌరులకు ఆనందం, శ్రేయస్సు మరియు ఆరోగ్యం కోసం ఆకాంక్షించారు.
"మీ అందరికీ పవిత్ర మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు! మహాదేవ్ మీ అందరి జీవితంలో ఆనందం, శ్రేయస్సు మరియు ఆరోగ్యాన్ని పెంచుగాక.
జై భోలేనాథ్!" అని సింగ్ ఎక్స్‌లో రాశారు.



# మరోమారు రష్యా పర్యటనకు మోడీ

● 'గ్రేట్ పేట్రియాటిక్ వార్' వార్షికోత్సవంలో పాల్గొనే అవకాశం ● భారత సైనిక దళం కూడా ఈ పరేడ్‌లో కవాతు నిర్వహించనున్నట్లు వార్తలు ● భారత విదేశాంగ శాఖ నుంచి రాని అధికారిక ప్రకటన ● వివిధ దేశాధినేతలను పరేడ్‌కు ఆహ్వానిస్తున్నామన్న క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్

న్యూఢిల్లీ: గొప్ప దేశభక్తి యుద్ధంలో విజయం సాధించి 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మే 9న మాస్కోలోని రెడ్ స్క్వేర్లో జరిగే కవాతుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రష్యాను సందర్శించే అవకాశం ఉందని రష్యన్ వార్తా సంస్థ టిఏఎస్ఎస్ బుధవారం సైనిక వర్గాలను ఉటంకిస్తూ నివేదించింది. "మే 9న మాస్కోలో జరిగే కవాతును సందర్శించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రణాళికలు వేస్తున్నారు. అది జరిగే అవకాశం చాలా ఎక్కువ" అని ఏజెన్సీ వర్గాలు తెలిపాయని తెలిపింది. "భారత సాయుధ దళాల సెరిమోనియల్ యూనిట్ యొక్క రెడ్ స్క్వేర్లో కవాతులో పాల్గొనే విషయం కూడా చర్చనీయాంశమైంది, ఇది రిహార్సల్స్ కోసం కనీసం ఒక నెల ముందు రావాలి." ముఖ్యంగా, భారత సైనిక సిబ్బంది డెలివరీకి సంబంధించిన సమస్యలు ప్రస్తుతం చర్చించబడుతున్నాయని మూలం పేర్కొన్నది.
మే 9న మాస్కోలో జరగనున్న కార్యక్రమాల్లో అనేక ఆహ్వానించబడిన దేశాలు తమ భాగస్వామ్యాన్ని ధృవీకరించాయని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ గతంలో చెప్పారని .
ఉక్రెయిన్లో యుద్ధాన్ని ముగించే దిశగా అమెరికా మరియు రష్యా అధికారుల మధ్య చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఈ పర్యటన మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ నెల ప్రారంభంలో రియాద్లో మొదటి రౌండ్ చర్చలు జరిగాయి. ప్రధానమంత్రి మోడీ తన మునుపటి పర్యటనలలో రష్యా అధ్యక్షుడు మరియు ఉక్రెయిన్ దేశాధినేత వ్లోడ్మిర్ జెలెన్స్కీతో జరిగిన సమావేశాలలో శాంతి కోసం బలమైన వాదన చేశారు.



# కొత్త వివాదంలో మమతా బెనర్జీ..

● వివాదంగా మారిన విశ్వకర్మ పూజ సెలవు రద్దు..
● రంజాన్‌కి కేటాయించడంపై బీజేపీ ఆగ్రహం..
● చివరకు వెనక్కి తగ్గిన బెంగాల్ ప్రభుత్వం..



కోల్కతాః వెస్ట్ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ మరో వివాదంలో ఇరుక్కున్నారు. కోల్కతా మున్సిపల్ కార్పొరేషన్ జారీ చేసిన ఉత్తర్వులు ఇప్పుడు బీజేపీకి ఆయుధంగా మారింది. మున్సిపల్ పాఠశాలల్లో "విశ్వకర్మ పూజ"కు సెలవును రద్దు చేసి, ఈ సెలవు దినాన్ని "రంజాన్" పండగకు కేటాయించడాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుబడుతోంది. ఈ ఉత్తర్వుల ప్రకారం ఈద్కి ఒకటికి బదులుగా రెండు రోజులు సెలవులు ఇచ్చినట్లు పేర్కొంది. ఈ ఉత్తర్వులను కోల్కతా మేయర్, రాష్ట్ర మంత్రిగా ఉన్న ఫిర్హాద్ హకీమ్ ఫిబ్రవరి 25న జారీ చేశారు. దీనిపై బీజేపీ, అధికార టీఎంసీని తీవ్రంగా విమర్శిస్తోంది. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మైనారిటీ బుజ్జగింపు రాజకీయాలు మరోసారి బహిర్గత మయ్యాయని ఆరోపించింది. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ బండారీ మాట్లాడుతూ.. "మమతా బెనర్జీ నేతృత్వంలోని బెంగాల్ ప్రభుత్వం రాజ్యాంగ సూత్రాల కన్నా ఓటు బ్యాంక్ రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తోంది" అని ఆరోపించారు. ప్రభుత్వం ముస్లింలను ఏకపక్షంగా చేర్చడం ద్వారా, ఓబీసీ రిజర్వేషన్లను మార్చడానికి ప్రయత్నించిందని, ఓబీసీ వర్గాలకు రిజర్వేషన్లు అందకుండా చేసిందని ఆరోపించారు. హిందువులు, ముఖ్యంగా ఓబీసీలకు విశ్వకర్మ పూజ చాలా ప్రాముఖ్యత కలిగింది. బీజేపీ నేత అమిత్ మాల్వియా కూడా మమతా బెనర్జీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. "మమతా బెనర్జీ తన స్నేహితుడు, ఆధునిక సుహ్రావర్దీ అయిన ఫిర్హాద్ హకీమ్, కోల్కతా మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల్లో విశ్వకర్మ పూజ కోసం సెలవులను రద్దు చేయాలని ఆదేశించారు" అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అయితే, బెంగాల్ ప్రభుత్వం ఈ ఉత్తర్వులను అనుకోకుండా జరిగిన తప్పిదంగా పేర్కొంటూ ఉపసంహరించుకుంది.



న్యూఢిల్లీ : కజాన్లో గతేడాది భారత ప్రధాని మోదీ – చైనా అధినేత జిన్పింగ్ మధ్య భేటీ జరిగిన తర్వాతే ఇరు దేశాల సంబంధాలు కొంత మెరుగ య్యాయి. ఈ విషయాన్ని చైనా దౌత్యవేత్త షు ఫిహాంగ్ ధ్రువీకరించారు. వాస్తవానికి ఇరు దేశాధినేతల భేటీ తర్వాత భారత విదేశాంగ కార్యదర్శి

# త్వరలో జిన్‌పింగ్ - మోడీ భేటీ

● కజాన్‌లో కలయనున్న ఇరుదేశాల నేతలు ● ఇరు దేశాల సంబంధాలు మెరుగుకు ప్రయత్నం : చైనా దౌత్యవేత్త ప్రకటన

విక్రమ్ మిస్రీ బీజింగ్లో పర్యటనతో ఇరు దేశాలు పలు అంశాలపై ఓ అవగాహనకు వచ్చేందుకు ఉపయోగపడిందన్నారు.
తాజాగా విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, చైనా మంత్రి వాంగ్యి మధ్య భేటీ అనంతరం ఫిహాంగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. జీ20 సహా ఇతర కీలక వేదికలపై ఇరు దేశాలు పరస్పరం సహకరించుకోవాలని పేర్కొన్నారు. "అధ్యక్షుడు జిన్పింగ్, ప్రధాని మోదీ కజాన్లో భేటీ తర్వాత నుంచి నాటి నుంచి ఇరు పక్షాలు చర్చల్లో అంగీకారానికి వచ్చిన అంశాలను బలంగా అమలు చేస్తున్నాయి.
వివిధ స్థాయిల్లో సంప్రదింపులు జరుగుతున్నాయి. చాలా అంశాల్లో సమష్టిగా అవగాహనకు వచ్చాం" అని 3వ ఇండో–చైనా యూత్ డైలాగ్ వద్ద ఫిహాంగ్ ఓ ఆంగ్ల వార్తా పత్రిక వద్ద వ్యాఖ్యానించారు.
మోదీ, జిన్పింగ్ 2024 బ్రిక్స్ సదస్సు సందర్భంగా కొద్దిసేపు భేటీ అయ్యారు. ఇరు దేశాలు తూర్పు లద్దాఖ్లో ఉద్రిక్తతలు చల్లార్చుకొని బలగాలను వెనక్కి రప్పించాలని నిర్ణయించారు. తాజాగా జైశంకర్, వాంగ్యీ భేటీలో కూడా పరస్పర విశ్వాసం పెంపొందించుకొనే చర్యలు చేపట్టాలని, సంయుక్తంగా సరిహద్దుల్లో శాంతిని కాపాడాలని నిర్ణయించారు.
మరోవైపు, ఈ ఏడాది చివర్లో చైనా షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) చైనా ఆతిథ్యం ఇవ్వనుంది. దీనిలో ప్రధాని మోదీ పాల్గొంటారని ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే యూరేషియన్ బ్లాక్లో భారత్ పాత్రను ఫిహాంగ్ ప్రశంసించారు. న్యూదిల్లీతో కలిసి పనిచేయడానికి బీజింగ్ సిద్ధంగా ఉందన్నారు.

## బందీ-ఖైదీల మార్పిడిపై కుదిరిన సయోధ్య

● టెల్ అవీవ్ వేదికగా ఒప్పందం కుదిరిందన్న హమాస్
● విడుదలకానున్న 600 మంది పాలస్తీనా ఖైదీలు



పాలస్తీనాః మొత్తానికి ఇజ్రాయెల్–హమాస్ మధ్య బందీలు–ఖైదీల విడుదలకు మార్గం సుగమం అయింది. తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హమాస్.. ఇజ్రాయెల్ బందీలను విడుదల చేస్తుండగా.. ఇజ్రాయెల్.. పాలస్తీనా ఖైదీలను విడుదల చేస్తోంది. అయితే ఇజ్రాయెల్ బందీల విడుదల సమయంలో హమాస్ క్రూరంగా ప్రవర్తిస్తోందని ఇజ్రాయెల్ ఆరోపించింది.
దీంతో పాలస్తీనా ఖైదీల విడుదల విషయంలో జాప్యం చేసింది. దీంతో కొంత సందిగ్ధం ఏర్పడింది. మొత్తానికి టెల్ అవీవ్ వేదికగా హమాస్–ఇజ్రాయెల్ మధ్య సయోధ్య కుదిరిందని హమాస్ మంగళవారం ప్రకటించింది.
తొలి ఒప్పందంలో భాగంగా ఇప్పటి వరకు హమాస్.. 33 మంది ఇజ్రాయెల్ బందీలను విడుదల చేసింది. తాజాగా నలుగురు బందీల మృతదేహాలను కూడా అప్పగించనున్నట్లు హమాస్ ప్రకటించింది. ఇక పాలస్తీనా ఖైదీలను కూడా ఇజ్రాయెల్ విడుదల చేయనుంది. 600 మంది పాలస్తీనా ఖైదీలు విడుదలకానున్నారు. ఇదిలా ఉంటే తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించాలని ఇజ్రాయెల్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మిగిలిన 63 మంది బందీలను కూడా స్వదేశానికి తీసుకురావాలని ఇజ్రాయెల్ ప్రయత్నిస్తోంది. అయితే దీనిపై మరోసారి చర్చించాల్సిన అవసరం ఉంటుంది.
జనవరి 19న అమెరికా మద్దతుతో ఈజిప్ట్, ఖతార్ మధ్యవర్తుల సాయంతో కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. అయితే ఈ ఒప్పందం శనివారంతో ముగుస్తుంది.
అనంతరం ఏం జరుగుతుందో సస్పెన్స్ మారింది. ఇప్పటివరకు హమాస్.. 33 మంది ఇజ్రాయెల్ బందీలను విడుదల చేసింది. ఇజ్రాయెల్.. 2,000 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. గురువారం మరో నలుగురు బందీల మృతదేహాలను హమాస్ అప్పగించనుంది.
2023 అక్టోబర్ 7న హమాస్ నేతృత్వంలో ఇజ్రాయెల్పై దాడి చేసి 251 మందిని బందీలుగా తీసుకెళ్లిపోయారు. అనంతరం గాజాపై ఇజ్రాయెల్ దాడి చేసింది. దీంతో వందలాది మంది పాలస్తీనియులు ప్రాణాలు కోల్పోయారు.
గాజాను ఐడీఎఫ్ పూర్తిగా ధ్వంసం చేసింది. ఇదిలా ఉంటే గాజాను స్వాధీనం చేసుకుంటామని ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రకటనను అరబ్ దేశాలు ఖండించాయి.

# దోషులైన నేతలపై జీవితకాల నిషేధం

● పిల్‌పై కేంద్రం, ఈసీల అభిప్రాయం కోరిన సుప్రీం ● లైఫ్ లాంగ్ ఎన్నికలలో పోటీ నిషేధం సరికాదన్న కేంద్రం ● ఆరేళ్లుంటే సరిపోతుందని కేంద్రం అఫిడవిట్ ● హత్యలు చేసిన వారే పార్టీ అధ్యక్షులవుతున్నారని పిటీషనర్ ఆందోళన



న్యూఢిల్లీ : దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు కోరింది. ఆ క్రమంలో సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం తాజాగా తన అభిప్రాయాన్ని వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసింది. వివిధ కేసుల్లో దోషులుగా తేలిన నేతలపై జీవిత కాల నిషేధాన్ని విధించాలన్న అభ్యర్థను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసులో సదరు వ్యక్తిపై ఆరేళ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుందని తెలిపింది. ఓ వ్యక్తిపై జీవిత కాల నిషేధం అనేది కఠినతరమని పేర్కొంది. అయితే రాజకీయ నేతలపై జీవిత కాల నిషేధం ఎన్నేళ్లు అనే దానిపై నిర్ణయాధికారం పార్లమెంట్దేనని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఖరాకండిగా తేల్చి చెప్పింది. దోషులుగా రుజువు అయితే జీవితకాల నిషేధాన్ని విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కేంద్రం తన అభిప్రాయాన్ని వివరిస్తూ.. సుప్రీంకోర్టులో బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు కోరింది. ఆ క్రమంలో సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం తాజాగా తన అభిప్రాయాన్ని వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసింది. కాగా దేశంలో రాజకీయాలు నేరమయమ య్యాయంటూ సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తంచేసింది. ఇది దేశం ఎదుర్కొం టున్న అతిపెద్ద సమస్య అని పేర్కొంది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన వ్యక్తులు తిరిగి పార్లమెంటు, శాసనసభల్లోకి ప్రవేశిస్తుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హత్యలు చేసినవారు రాజకీయ పార్టీలకు అధ్యక్షులుగా ఉండటంపైనా ఆవేదన వ్యక్తం చేసింది. నేరచరిత ఉన్న నేతలు పార్టీలు నడపకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానికి ఉందని స్పష్టంచేసింది. మాజీ, సిటింగ్ ఎంపీ/ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు త్వరగా విచారించడంతో పాటు.. న్యాయస్థానాల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని న్యాయ వాది అశ్వినీ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్లతో కూడిన ధర్మాసనం పేర్కొన్న విషయం విదితమే. మరోవైపు ఈ అంశంపై పిటీషనర్ ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8, 9ల కింద శిక్షపడిన నాయకులపై జీవితకాల నిషేధం విధించే అంశాన్ని పరిశీలించేటప్పుడు రాజకీయపార్టీల పదాధికారులపైనా దాన్ని కొనసాగించే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. హత్య చేసిన వారుకూడా గుర్తింపుపొందిన పార్టీలకు అధ్యక్షులుగా ఉండేందుకు ప్రస్తుత చట్టం అవకాశం కల్పిస్తోందని, దాన్ని పునఃపరిశీలించాలని కోరారు.

# సూడాన్‌లో కూలిన సైనిక విమానం

● 46 మంది మృతి
● శాఖల నడుమ అంతర్యుద్ధమే కారణమని గుసగుసలు



వాడి సాయిద్నా: సూడాన్ లో మంగళవారం ఘోర విమాన ప్రమాదం చోటు చేకుంది. వాడి సయిద్నా వైమానిక స్థావరం నుంచి ఓ సైనిక విమానం టేకాఫ్ అయిన కాసేపటికే నివాసాల మధ్య కుప్ప కూలింది. ఈ ఘటనలో 46మంది సైనిక సిబ్బందితో పాటు పలువురు పౌరులు సైతం ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పది మందికి పైగా గాయపడినట్లు అధికారులు బుధవారం వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలు మాత్రం తెలియరాలేదని.. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఘటనా స్థలంలో ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సూడాన్ పై పట్టు కోసం సైన్యం , పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ మధ్య కొనసాగుతున్న అంతర్యుద్ధం ఇటీవల తీవ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో న్యాలా ప్రాంతంలో ఇటీవల ఓ సైనిక విమానాన్ని కూల్చివేసినట్లు డార్ఫర్ పశ్చిమ ప్రాంతాన్ని నియంత్రిస్తున్న ఆర్ ఎస్ ఎఫ్ ప్రకటించింది. అయితే ప్రస్తుత ప్రమాదానికి ఈ ఘర్షణలకు సంబంధం ఉందా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.

# తమిళంలో మాట్లాడలేకపోతున్నా...నన్ను మన్నించండి

● కేంద్రమంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు ● కేంద్రానికి, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య త్రిభాషా సూత్రం విధానంపై వివాదం ● ఇప్పటికే బిజెపి - డిఎంకెల నడుమ ముదిరిన మాటల యుద్ధం ● ఈ క్రమంలో కోయంబత్తూరు వచ్చిన కేంద్ర హెూం మంత్రి



చెన్నై: జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు - కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళనాడులోని కోయంబత్తూర్లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే అతి ప్రాచీన భాష తమిళం అని పేర్కొన్నారు. అటువంటి గొప్ప భాషలో మాట్లాడలేకపోతున్నందుకు తనను క్షమించాలని ఆయన అక్కడి ప్రజలను కోరారు. అధికార డీఎంకే ప్రభుత్వంపై ఈ సందర్భంగా విరుచుకుపడ్డారు. 2026 ఎన్నికల్లో దేశ వ్యతిరేక పార్టీ అయిన డీఎంకే ఓటమి పాలవుతుందని.. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. 2024 భాజపాకు చారిత్రాత్మక ఏడాదిగా నిలిచిందని షా అన్నారు. అదే ఏడాది నరేంద్ర మోదీ మూడో సారి ప్రధానిగా ఎన్నికయ్యారని.. చాలా ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మహారాష్ట్ర, హరియాణా, దిల్లీ ప్రజలు భాజపాపై విశ్వాసంతో తమకు అధికారం కట్టబెట్టారని అన్నారు. కుటుంబ రాజకీయాలను, అవినీతిని అంతం చేస్తూ.. 2026లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

**రూ.కోట్లు కుమ్మరించినాఆహిందీని ఆమోదించం**

జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం పేర్కొంది. అయితే తాము ద్వి భాషా సూత్రానికే కట్టుబడి ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డీఎంకే ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఇదే విషయంపై తమిళనాడు సీఎం స్టాలిన్ స్పందిస్తూ...'తమిళ భాషకు, ప్రజలకు, రాష్ట్రానికి నష్టం కలిగించే చర్యలను అనుమతించేది లేదు' అని స్పష్టం చేశారు. దీనిపై తమిళనాడు నేతలకు, కేంద్రానికి మధ్య వాగ్యుద్ధం కొనసాగుతోన్న వేళ తమిళ భాషను కీర్తిస్తూ అమిత్ షా ప్రసంగించడం గమనార్హం.

# మస్క్ పౌరసత్వం రద్దు

● కెనడా ప్రభుత్వం యత్నాలు మొదలు
● ఇప్పటికే హౌస్ ఆఫ్ కామన్స్‌లో పిటిషన్
● దీంతో పాస్ పోర్టును రద్దు చేయాలన్న అంశం పరిశీలన



మాస్కో: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతో గుర్రుగా ఉన్న జస్టిన్ ట్రూడో ప్రభుత్వం తాజాగా డోజ్ సారథి మస్క్పై చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు విదేశీ ప్రభుత్వంతో కలిసి కెనడా సార్వ భౌమత్వాన్ని తుడిచిపెట్టడానికి యత్నిం చారంటూ ఆయనపై ఆరోపణలు చేస్తూ హౌస్ ఆఫ్ కామన్స్లో ఓ పిటిషన్ దాఖలైంది. దీంతో మస్క్ కెనడా పౌరస త్వాన్ని, పాస్పోర్టును రద్దు చేయాలన్న అంశాన్ని పరిశీలిస్తోంది. ఇప్పటికే ఈ పిటిషన్ పై 2,82,037 మంది కెనడా పౌరులు సంతకాలు చేశారు. ప్రధాని జస్టిన్ ట్రూడోను ఉద్దేశించిన ఈ పిటిషన్ జూన్ 20 వరకు ఓపెన్‌గా ఉంటుంది. రచయిత క్యూలియా రీడ్, ఎన్డీపీ పార్లమెంట్ సభ్యుడు చార్లే ఆంగుస్ దీనిని తయారు చేశారు. కెనడా జాతీయ ప్రయోజనాలను దెబ్బతీసేలా మస్క్ చర్యలు ఉన్నాయని దానిలో ఆరోపించారు. "ప్రస్తుతం మస్క్ విదేశీ ప్రభుత్వంలో భాగస్వామి అయ్యారు. కెనడా సార్వభౌమ త్వంపై దాడికి యత్నించారు" అని ఆ పిటిషన్లో ఆరోపించారు. ఈ పిటిషన్పై మస్క్ స్పందించారు. 'కెనడా నిజమైన దేశం కాదు' అని ఎక్స్లో పోస్టు చేసి.. ఆతర్వాత దానిని డిలీట్ చేశారు. తమ దేశ పౌరుడు ఏదైనా మోసానికి పాల్పడి నా.. ఇమిగ్రేషన్ శాఖకు తప్పుడు సమాచారం తెలియజేసినా పౌరసత్వాన్ని రద్దు చేసే అధికారం కెనడా ప్రభుత్వానికి ఉంది. టెస్లా సీఈవో ఎలాన్ మస్క్కు ఇప్పుడు దక్షిణాఫ్రికా పౌరసత్వం ఉంది. అక్కడే ఆయన జన్మించారు. 1989లో వారి కుటుంబం కెనడా వలస రావడంతో అక్కడ సిటిజన్ షిప్ వచ్చింది. ఆ తర్వాత 2002లో అమెరికా వాసిగా మారారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమెరికా–కెనడా మధ్య ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. కొన్నాళ్లుగా ట్రంప్ కెనడాను 51వ రాష్ట్రంగా పేర్కొంతోంది, దీనికి తోడు ఆ దేశాన్ని బెదిరిస్తూ అదనపు టారిఫ్లు విధిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసింది.

# బంగ్లాదేశ్‌లో ఏదో జరగబోతోంది

● ఆర్మీ చీఫ్ వ్యాఖ్యల వెనక ఆంతర్యం ఏమిటి.. ● యూనస్‌పై తిరుగుబాటు తప్పదా..? ● పాక్ జోక్యంపై అసహనంగా ఉన్న బంగ్లా ఆర్మీ..



ఢాకా : బంగ్లాదేశ్ లో పరిణామాలు వేగంగా మారుతున్నట్లు కనిపిస్తోంది. ఆర్మీ చీఫ్ వకార్ ఉజ్ జమాన్ వ్యాఖ్యలు చూస్తే, రాబోయే కొన్ని రోజుల్లో మహ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పకపోవచ్చని తెలుస్తోంది. ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వంపై బంగ్లాదేశ్ ఆర్మీ తీవ్ర అసహనంతో ఉందని స్పష్టంగా తెలుస్తోంది. ఇందుకు తాజాగా, బంగ్లా ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలు మద్దతు ఇస్తున్నాయి. దేశంలో శాంతిభద్రతల సమస్యపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో క్షీణిస్తున్న శాంతిభద్రతల గురించి, ఫిబ్రవరి 25న జరిగిన జాతీయ అమరవీరుల సైనిక దినోత్సవంలో ఆయన మాట్లాడారు.
దిగజారిన పరిస్థితులకు, భద్రతా పరిస్థితికి రాజకీయ కలహాలే కారణమని, ప్రజలు ఒకరినొకరు దూషించుకుంటున్నారని చెప్పారు. పోలీసుల అసమర్థత గురించి వ్యాఖ్యానించారు. అంతర్గత పోరాటాలు బంగ్లాదేశ్ సార్వభౌమత్వాన్ని ప్రమాదంలో పడేసే అవకాశం ఉందని అంతర్గత విభజనలు ఆగిపోవాలని జమాన్ అన్నారు. షేక్ హసీనా దిగిపోయిన తర్వాత యూనస్ ప్రభుత్వాధినేతగా బాధ్యతలు తీసుకున్నారు. అప్పటి నుంచి అక్కడ హిందువులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. రాడికల్ ఇస్లామిస్ట్ గ్రూపులు రెచ్చిపోతున్నాయి.

**యూనస్ పై, పాక్ జోక్యంపై బంగ్లా ఆర్మీలో అసహనం:**

ప్రస్తుత పాలనపై బంగ్లా సైన్యం తీవ్ర అసహనంతో ఉందని తెలుస్తోంది. యూనస్ ప్రభుత్వం పాకిస్తాన్ తో చెట్టాపట్టాల్ వేసుకు తిరుగుతోంది. ఇటీవల పాక్ ఐఎస్ఐ చీఫ్ బంగ్లాదేశ్ పర్యటనకు వచ్చాడు. ఆ సమయంలో సైన్యంలో నాలుగో స్థానంలో ఉన్న క్వార్టర్ మాస్టర్ జనరల్ అయిన లెఫ్టినెంట్ జనరల్ మహ్మద్ ఫైజుర్ రెహ్మాన్తో ఐఎస్ఐ చీఫ్ సమావేశం అయ్యారు. ఫైజుర్ రెహ్మాన్ పాకిస్తాన్కి గట్టి మద్దతుదారుగా ఉన్నారు.
పాకిస్తాన్ తన రాజకీయ ప్రాక్సీల ద్వారా బంగ్లాదేశ్ లో జోక్యం చేసుకుంటుండటం సైన్యంలోని మెజారిటీ కమాండర్లకు నచ్చడం లేదని వినికిడి. ఈ నేపథ్యంలోనే యూనస్ సర్కార్ కి ఆర్మీ చీఫ్ వకార్ ఉజ్ జమాన్ పరోక్షంగా అల్టిమేటం విధించినట్లు తెలుస్తోంది. ఇస్లామిస్ట్, రాడికల్గా పరిగణించే లెఫ్టినెంట్ జనరల్ మహ్మద్ ఫైజుర్ రెహ్మాన్ ని బంగ్లాదేశ్ కొత్త ఆర్మీ చీఫ్గా నియమించేందుకు పాక్ ఐఎస్ఐ, యూనస్ ప్రభుత్వాలు సహకరిస్తున్నాయని తెలుస్తోంది.

**షేక్ హసీనాఆకు సన్నిహితుడు జమాన్ఆ**

షేక్ హసీనా పాలన సమయంలో వకార్ ఉజ్ జమాన్ ఆర్మీ చీఫ్ గా నియమితులయ్యారు. ఇతడికి హసీనా కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఇతడి భార్య హసీనాకు బంధువు. జమాన్ ప్రజాస్వామ్య వ్యవస్థను కురుకునే వ్యక్తి. ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకం ఉంటచే జమాన్, షేక్ హసీనా పాలనలో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించారు.

**ట్రంప్ రాఆకతో మారిన పరిస్థితులు:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రాకతో ప్రస్తుతం బంగ్లాదేశ్ పరిస్థితులు మారుతున్నాయి. గతంలో జో బైడెన్, హిల్లరీ క్లింటన్ వంటి డెమొక్రాట్ నేతలతో మహ్మద్ యూనస్ కి చాలా చిక్కని సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అయితే, ట్రంప్ రావడంతో పరిస్థితులు మారాయి. బంగ్లాదేశ్కి ఇచ్చే ఆర్థిక సాయాన్ని కూడా ట్రంప్ కట్ చేశాడు. ఇటీవల మోడీ, ట్రంప్ భేటీలో బంగ్లాదేశ్ విషయాన్ని మోడీ చూసుకుంటారని ట్రంప్ చెప్పడాన్ని చూస్తే, రానున్న రోజుల్లో ఏదో ఒక గొప్ప కార్యక్రమం బంగ్లాదేశ్ లో జరిగే అవకాశమే కనిపిస్తోంది. తాజాగా, ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనంగా కనిపిస్తున్నాయి.

# ఈ దేశం మీ సేవలను మరచిపోదు

**వీర్ సావర్కర్ వర్ధంతి సందర్భంగా ప్రధాని మోడీ నివాళులు**



న్యూఢిల్లీ: హిందూత్వ సిద్ధాం తకర్త వీర్ సావర్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయనకు నివాళులర్పించారు మరి యు దేశం ఆయన "అమూల్యమైన సహకారాన్ని"ఎప్పటికీ మరచిపోలే మని అన్నారు. "వీర్ సావర్కర్ వర్ధంతి సందర్భంగా దేశ ప్రజలందరి తరపున ఆయనకు గౌరవపూర్వక నివాళులు. స్వాతంత్ర్య ఉద్యమంలో తపస్సు, త్యాగం, ధైర్యం మరియు పోరాటంతో నిండిన ఆయన అమూల్యమైన సహకారాన్ని కృతజ్ఞత గల దేశం ఎప్పటికీ మరచిపోదు" అని ప్రధాని మోదీ హిందీలో X లో పోస్ట్ చేశారు.

# మార్చి 1, 2 తేదీలలో అనంతపురం శ్రీ గంగమ్మ జాతర

**గంగమ్మ తల్లిని దర్శించుకుని పూజలు చేసిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

**మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఆలయ పూజారులు**

అనంతపురం: అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లె మండలంలో అనంతపురం గంగమ్మ తల్లిని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా.. మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికారు. కాగా.. మార్చి 1, 2 తేదీలలో అనంతపురం శ్రీ గంగమ్మ జాతర జరగనుంది. జాతర సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో మంత్రి రాంప్రసాద్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు, మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత జిల్లా స్థాయి అధికారులను మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు.

గంగమ్మ జాతర నిర్వహణ పై మీడియాతో మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడారు. మార్చి 1, 2 తేదీలలో జరిగే అనంతపురం గంగమ్మ జాతరను కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. భక్తులను దృష్టిలో ఉంచుకొని అందరికీ అమ్మవారి దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారి ప్రసాదాలను అందజేస్తామని చెప్పారు. జాతరలో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య చర్యలు చేపడతాం.. గంగమ్మ జాతర విజయవంతం కోసం అధికారులు సహకరించాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు.





# 'మహాలక్ష్మీ'తో మహా ఇబ్బంది



● సిబ్బందితో పాటు ప్రయాణీకుల ఆగ్రహం ● డబ్బులు చెల్లించి..నిలబడటం ఏమిటంటున్న పురుషులు
● రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ పథకం ● ఉచిత ప్రయాణ పథకం అమలు చేసే ముందు విధి
. ● విధానాలు ఖరారు చేస్తే బాగుండేదని అభిప్రాయం

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. ఆరు గ్యారంటీలంటూ తన మేనిఫెస్టోలో పథకాలను పొందు పరిచింది. అందులోభాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమని.. దానికి మహాలక్ష్మీ పథకం పేరిట అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. ఇచ్చిన హామీల అమలులో భాగంగా మహాలక్ష్మీ పథకాన్ని.. ఏసీ బస్సుల మినహా అన్ని బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అమలకు శ్రీకారం చుట్టింది. అందుకోసం విధి విధానాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఖరారు చేయలేదు. దీంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళల ప్రయాణం ఇష్టారాజ్యంగా మారిపోయిందంటూ ఆర్టీసీ సిబ్బందే అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ క్రమంలో విధి నిర్వహణలో పడుతోన్న ఇబ్బందులను కళ్లకు కట్టినట్లు వివరిస్తున్నారు. బస్సు ఎక్కిన మహిళలు.. మగవారి సీట్లలో కూర్చోవడం. టికెట్లు తీసుకున్న పురుషులే కాదు.. రూ.1330 చెల్లించి నెల మొత్తానికి బస్సు పాస్ తీసుకున్న వారు సైతం బస్సు ప్రయాణంలో నిల్చోవడం. పురుషులు ఎక్కారు.. వారి సీట్లలో నుంచి లేవాలంటూ మహిళా కండాక్టర్లు ఆరిచి గోల పెట్టినా ఆ సీట్లలో కూర్చొన్న వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ.. లెగవకపోవడం. ఇక ఆధార్ కార్డు చూపించి.. బస్సు గమ్యస్థానం వరకు టికెట్ తీసుకొని.. మధ్యలోనే మహిళలు దిగిపోతున్నారని కండాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బస్సు గమ్యస్థానం చేరుకునే సరికి... టికెట్ తీసుకున్న మహిళాలు బస్సులో లేకపోవడంతో.. బస్టాండ్లోని కంట్రోలర్లు వేసే ప్రశ్నలకు సమాధానం ఇచ్చుకోలేక.. తాము పడుతోన్న వేదన అంతా ఇంతా కాదని వారు వాపోతున్నారు. అంతే కాదు.. తమపై కేసులు నమోదు చేస్తున్నారంటూ కండాక్టర్లు కన్నీటి పర్యంతమవుతూ చెబుతున్నారు.

**ఇక చిల్లర సమస్య..** నగరంలో ముఖ్యంగా సీటీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులంతా దాదాపుగా బస్సు పాస్లు కొనుగోలు చేసుకొని ప్రయాణిస్తారు. ఇక మహిళలు ఉచిత ప్రయాణం. దీంతో ఇతర ప్రాంతాల నుంచి వైద్యం కోసం భాగ్య నగరానికి తరలి వచ్చే ప్రయాణికులు సిటీ బస్సు ఎక్కి రూ. 100, రూ. 200, రూ. 500 నోట్లు ఇస్తే..వాటికి టికెట్కు సరిపడా తీసుకొని.. మిగిలిన నగదు తిరిగి ప్రయాణికుడికి ఇచ్చే పరిస్థితి సిటీ బస్సుల్లో ఉండడం లేదు. దీంతో బస్సు కండాక్టర్కి, ప్రయాణికుడికి మధ్య ఘర్షణ చోటు చేసుకొంటుంది. ఈ నేపథ్యంలో పలువురు కండాక్టర్లు విసుగుతో ప్రయాణికులపై ఆగ్రహం వ్యక్తం చేస్తే.. ఇరువురి మధ్య తగువులాట ప్రారంభమవుతోంది. ఇలా చెప్పుకొంటూ పోతే.. పలు ఇబ్బందులు తాము స్వయంగా అనుభవిస్తున్నామని తెలంగాణ ఆర్టీసీ సిబ్బంది.. తన ఇబ్బందులను ఏకరువు పెడుతున్నారు. అంతేకాదు.. ఏదైనా పథకాలు ప్రజా ప్రయోజనార్థం అమలు చేయాలంటే.. ముందుగా విధి విధనాలు ఖరారు చేసి.. ఆ తర్వాత వాటిని అమలు చేయాలని.. అంతేకానీ.. ఓ పద్దతి పాడు లేకుండా.. ఈ తరహా పథకాలను ఇలా.. ఈ విధంగా అమలు పరిస్థితే.. అసలుకే మోసం వస్తుందని ఆర్టీసీ సిబ్బందే కాదు.. ప్రయాణికులు సైతం ప్రభుత్వానికి సూచిస్తున్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం




● రెండు పట్టభద్రులు, ఒక టీచర్ స్థానానికి పోలింగ్ ●ఓటు హక్కు వినియోగించుకోనున్న 6,62,100 గ్రాడ్యుయేట్స్
● తమ ప్రతినిధిని ఎన్నుకోనున్న 22,493 మంది ఉపాధ్యాయులు ● పట్టభద్రుల బరిలో 64 మంది, టీచర్స్ స్థానంలో 10 మంది పోటీ ●మూడు స్థానాలకు మొత్తం 1116 పోలింగ్ కేంద్రాలు ●ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
●మార్చి మూడో తేదిన ఓట్ల లెక్కింపు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ స్థానాలకు రేపు ఎన్నికలు జరగనున్నాయి. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గంలో పది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 123 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరగనుంది. 22,493 మంది ఓటర్లు ఉన్నారు. 13,503 మంది పురుషులు, 8,985 మంది మహిళలు ఉన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల పరిధిలో ఎన్నిక జరుగుతోంది. యుటీఎఫ్ నుంచి కోరెడ్ల విజయగౌరి, ఏపీటీఎఫ్ తరపున పాకలపాటి రఘువర్మ, పీఆర్టీయూ నుంచి గాదె శ్రీనివాసులనాయుడు పోటీ చేస్తున్నారు.

ఇక, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి 34 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. టీడీపీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, పీడీఎఫ్ అభ్యర్థి డీవీ రాఘవులు మధ్యనే ప్రధానంగా పోటీ ఉంటుంది. మొత్తం 3,14,984 ఓట్లు ఉంటే.. 1,83,347 మంది పురుషులు, 1,31,618 మంది మహిళలు ఉన్నారు. 19 మంది ట్రాన్స్ జండర్స్ కూడా ఉన్నారు. మొత్తం 456 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

మరోవైపు.. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో 30 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు మధ్య ప్రధానంగా పోటీ ఉంటుంది. మొత్తం 3,46,529 ఓట్లు ఉన్నాయి. మొత్తం 416 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇక ఈ పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరగనుంది. ఈ ఓట్ల లెక్కింపు మార్చి మూడో తేదిన చేపడతారు..

# రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి

● ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలు సమీక్షించిన మంత్రి ఉత్తమ్ ● సుమారు 7 నుంచి 9 మీటర్ల ఎత్తున మట్టి పేరుకుపోయి ఆటం కలిగిస్తోందన్న మంత్రి ● టన్నెల్ ప్రమాదాలకు సహాయమందించే ఎక్స్పర్ట్ను తీసుకొచ్చామని వెల్లడి

హైదరాబాద్ : శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఉత్తమ్ కుమార్రెడ్డి, ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్నారు. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. సొరంగంలో సుమారు 7 నుంచి 9 మీటర్ల ఎత్తున మట్టి పేరుకుపోయింది. ప్రధాన అడ్డంకిగా ఉన్న చివరి మీటర్లలో నీరు ప్రవహిస్తోంది. పూడుకున్న మట్టి తీస్తే తప్ప టీబీఎం ముందు భాగానికి వెళ్లలేని పరిస్థితి ఉంది. ఎక్స్పర్ట్ను తీసుకొచ్చి వారి సాయం తీసుకుంటున్నాం : ఎస్ఎల్బీసీ సొరంగంలో ఇరుక్కున్న 8 మందిని కాపాడేందుకు రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాద స్థలికి చేరుకునేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. దేశ సరిహద్దుల్లో టన్నెల్స్ నిర్మించే నిపుణులు, ఎక్కడ టన్నెల్ ప్రమాదం జరిగినా సహాయక చర్యల్లో పాల్గొన్న ఎక్స్పర్ట్ను తీసుకొచ్చి వారి సాయం తీసుకుంటున్నామని చెప్పారు."సొరంగం నుంచి వారిని బయటకు తీసేందుకు టన్నెల్ ఎక్స్పర్ట్, రిటైర్డ్, ఉద్యోగంలో ఉన్న ఆర్మీ ఆఫీసర్లను తీసుకొచ్చాం. వారిని సొరంగంలోనికి పంపించాం. పూర్తిస్థాయిలో డీ వాటరింగ్ చేసేందుకు నిర్ణయం తీసుకున్నాం. లోపల టన్నెల్ బోరింగ్ మెషిన్ ఏదైతో కోలాప్స్ అయిందో దాన్ని గ్యాస్ కటర్స్ ఉపయోగించి వాటిని తొలగించడం జరుగుతుంది. అందరిని కచ్చితంగా ఆపరేషన్ పూర్తి చేసి బయటకు తీసుకువస్తామని అనుకుంటున్నాం." - ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి చెప్పారు



**ఎక్స్పర్ట్స్ సూచనలతో ముందుకెళ్తున్నాం :** సహాయక చర్యలు మరింత వేగవంతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. గ్యాస్ కట్టర్తో కట్ చేసి దెబ్బతిన్న టీబీఎంను వేరు చేస్తామని, ఎస్ఎల్బీసీ పూడికలోకి వెళ్లాలని నిర్ణయించినట్లు చెప్పారు. మట్టి, నీరుతో పేరుకుపోయిన స్టీల్ను పూర్తిగా తొలగించాలని నిర్ణయించారు. ప్రకృతి విపత్తును రాజకీయం చేసి లబ్ధిపొందాలి అనుకునే వారికోసం తను మాట్లాడుకోవాలని అనుకోవడం లేదన్నారు. దేశ, విదేశాల్లో ఉన్న టన్నెల్ ఎక్స్పర్ట్స్ సూచనలతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు.

# కేసువేసిన వ్యక్తి ఎలా చనిపోయాడు



● మరణాల వెనుక ఉన్న మిస్టరీ ఏంటి..? ● కేదార్ మృతిపై కేటీఆర్ ఎందుకు స్పందించడు?
● లాయర్ సంజీవ్ రెడ్డి మృతిపైనా అనేక అనుమానాలు ● సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. తన వ్యాపార భాగస్వామి కేదార్ మృతిపై కేటీఆర్ అసలు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.తెలంగాణలో మూడు అనుమానాస్పద మరణాలు జరగాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

కాళేశ్వరంపై కేసు వేసిన రాజలింగమూర్తి, వాదిస్తున్న సంజీవ్ రెడ్డి, ఇప్పుడు కేదార్ అనుమానస్పదంగా మృతి చెందారని.. ఈ మరణాలపై కేటీఆర్ అసలు ఎందుకు విచారణ కోరడం లేదని ప్రశ్నించారు. వీటిపై ఫిర్యాదు కనుక వస్తే ప్రభుత్వం తప్పకుండా విచారణ జరుపుతోందని సీఎం అన్నారు. ప్రతి ఇష్యూపై స్పందించే కేటీఆర్ ఇప్పుడు ఎందుకు రియాక్ట్ అవ్వడం లేదని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై వాదించిన లాయర్ సంజీవ్ రెడ్డి కూడా మృతిచెందడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని సీఎం వ్యాఖ్యానించారు. ఇప్పుడు సీఎం చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

ఈ ముగ్గురు మృతిచెందడంపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే.. ప్రభుత్వం తప్పకుండా విచారిస్తోందని అన్నారు. గతంలో కేటీఆర్ కు వ్యాపార భాగస్వామిగా ఉన్న కేదార్ కు డ్రగ్స్ టెస్ట్ చేయగా పాజిటివ్ వచ్చింది. అయితే కేదారి అధిక మోతాదులో డ్రగ్స్ సేవించడంతోనే మృతి చెందినట్లు వార్తలు కూడా వస్తున్నాయి. అయితే కేదార్ మృతిచెందినప్పుడు పక్కనే ఓ తెలంగాణ మాజీ ఎమ్మెల్యే కూడా ఉన్నట్లు సమాచారం. ఆ ఎమ్మెల్యే ఎవరో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. దుబాయిలో కేదార్ మరణ వెనుక ఓ పెద్ద మిస్టరీనే ఉందని ఆయన వ్యాఖ్యానించారు. రీసెంట్ గా హైదరాబాద్ లో ఓ రాజకీయ ప్రముఖుడు ఇచ్చిన డ్రగ్స్ పార్టీ రాడిసన్ హెూటల్ లో జరిగిందని%% అందులో కేదార్ కూడా ఉన్నారని సీఎం చెప్పారు.

'ప్రధాన కేసుల్లో ఉన్న వారు ఇలా వరుసగా మృతిచెందడం వెనుక ఉన్న అసలు మిస్టరీ ఏమిటి..? దీనిపై బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడడం లేదు. వీటిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే విచారణ జరిపిస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలతో పాటు, టాలీవుడ్లోనూ పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. కేటీఆర్ డ్రగ్స్ తీసుకుంటారని గతంలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు కేదార్ మృతిచెందడం, అది కూడా దుబాయిలో.. ఈ మరణాల వెనుక అసలు కారణాలేంటో పెద్ద చర్చే జరుగుతోంది.

తెలుగు చిత్ర పరిశ్రమలో పలువురు ప్రముఖులతో కేదార్కు మంచి సత్సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. కేదార్ టాలీవుడ్ లో పెద్ద సినిమాలు నిర్మించలేదు. ఒకట్రెండు చిత్రాలకు మాత్రమే ఆయన నిర్మాతగా వ్యవహరించారు. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, విజయ దేవరకొండతో ఆయనకు మంచి సన్నిహిత్యం ఉందని తెలుస్తోంది. దుబాయిలో జరిగిన ఓ ఈవెంట్ కు హాజరైన కేదార్.. తనకు కేటాయించిన రూంకి వెళ్లి నిద్రపోయారు. ఆ నిద్రలోనే ఆయన మృతిచెందారు. అయితే ఈక్రమంలోనే కేదార్ తో తెలంగాణకు చెందిన మాజీ ఎమ్మెల్యే కూడా ఉన్నట్టు సమాచారం. ఆ ఎమ్మెల్యే ఎవరో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రశించారు. ఆ మాజీ ఎమ్మెల్యేను దుబాయి పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం.

# కోటప్పకొండపై వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

● - వేడుకల్లో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు ● రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చిన భక్తులు, ప్రముఖులు
● కొండకింద ఎటుచూసినా రద్దీ ● అన్నదాన సత్రాల్లో పెద్దఎత్తున భోజనాలు

కోటప్పకొండ : మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండకు భక్తులు పోటెత్తారు. త్రికోటేశ్వరుడిగా కొలువైన పరమేశ్వరుడి దర్శనానికి బారులు తీరారు. తెల్లవారుజామున రెండు గంటలకే తికోటేశ్వర స్వామివారికి బిందె తీర్థంతో తొలి పూజ మొదలయ్యింది. అనంతరం మొదలైన దర్శనాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు తరలివస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రంలో మహాపుణ్యక్షేత్రంగా పేరుగాంచిన కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామిని పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, హైకోర్టు న్యాయమూర్తులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు దర్శించుకున్నారు. వారిలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రి టీజీ భరత్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు బి. రామాంజనేయులు, కొలికపూడి శ్రీనివాసరావు, పత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, జంగా కృష్ణమూర్తి ఉన్నారు.

అలాగే మాజీమంత్రి మెరుగు నాగార్జున, మురుగుడు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు ఉన్నారు. అదేవిధంగా హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వి.సుజాత, జస్టిస్ కె.సురేష్ రెడ్డి, జస్టిస్ కృష్ణమోహన్, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఇంటెలిజెన్స్ ఎస్పీ రామ్మోహన్, ఆర్డీవో మధులత, డిప్యూటీ డైరెక్టర్ ప్రాసిక్యూషన్ బైరా కోటేశ్వరరావులు త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

నరసరావుపేట, చిలకలూరిపేట నియోజకవర్గాల్లోని దారులన్నీ కోటప్పకొండకే అంటున్నాయి. ఆర్టీసీ 500 సర్వీసులను కోటప్పకొండకు నడుపుతోంది. కొండ కింద తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు చేసింది. కొందరు బస్సుల్లో కొండపైకి వెళ్తున్నారు. కొందరు చేదుకో కోటయ్యా అంటూ మెట్లమార్గంలో కొండపైకి చేరుకుంటున్నారు. త్రికోటేశ్వర-త్రిభువనపాలా అంటూ స్వామివారిని దర్శించుకుంటున్నారు. కొండకింద ఎటుచూసినా రద్దీ కనిపిస్తోంది. తిరుణాళ్ల సందర్భంగా పెద్దఎత్తున బొమ్మలు, ఇతర దుకాణాలు ఏర్పాటయ్యాయి. తిరునాళ్లకు వచ్చిన వారు పిల్లల కోసం ఏదో ఒకటి కొనుక్కెళ్తున్నారు. బెల్లం చెరుకుల రుచి చూస్తున్నారు. దానికి అనుగుణంగానే లారీలకొద్దీ బెల్లం చెరుకులు అమ్ముతున్నారు.

విద్యుత్ ప్రభల వెలుగుల కోసం భక్తులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రభలు కొండకు చేరుకున్నాయి. 80 నుంచి 90 అడుగుల ఎత్తైన భారీ ప్రభలను ట్రాక్టర్లతో జాగ్రత్తగా లాక్కుంటూ ఆయా గ్రామాల ప్రజలు త్రికోటేశ్వరుడి చెంతకు చేర్చారు. కోటప్పకొండకు కొండత జనం తరలివస్తున్నా భక్తులెవరకీ అన్నపానీయాలకు లోటుఉండదు. ఇందుకోసం కొండకింద ఉన్న అన్నదాన సత్రాల్లో పెద్దఎత్తున భోజనాలు పెడుతున్నారు. ఉదయం మొదలైన అన్నదానాలు అర్ధరాత్రి వరకూ నిరాటంకంగా జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# అదుర్స్ సీన్ రిపీట్

**' నాకేం తెలియదు - సంబంధం లేదు'**

**పోలీసుల విచారణలో వంశీ సమాధానాలు**



మంగళగిరి: సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏ1గా ఉన్న వల్లభనేని వంశీని పోలీసులు రెండో రోజు కస్టడీలోకి తీసుకుని విచారించారు. ఆయనతో పాటు మరో ఇద్దరు నిందితులను ఉదయం 10 గంటలకు జిల్లా జైలు నుంచి కస్టడీలోకి తీసుకున్నారు. అక్కడినుంచి కృష్ణలంక పోలీస్స్టేషన్కు తరలించారు. సుమారు ఐదు గంటలకు పైగా ప్రశ్నించారు. రెండో రోజు విచారణలో 20కి పైగా ప్రశ్నలను పోలీసులు సంధించారు.పోలీసులు అడిగిన ప్రశ్నలకు ఇవాళ కూడా తనకేం తెలీయదని వంశీ సమాధానం చెప్పినట్లు తెలిసింది. ముగ్గురు ఏసీపీలు వేర్వేరుగా నిందితులను విచారించారు. సత్యవర్ధన్ను హైదరాబాద్ ఎందుకు తీసుకెళ్లారు? ఎవరెవరకు తీసుకెళ్లారు? అని ప్రశ్నించినట్లు సమాచారం. భూకబ్జాలకు సంబంధించిన ప్రశ్నలు వంశీని అడిగినట్లు తెలిసింది. భూకబ్జాల్లో ఎవరెవరు పాల్గొన్నారని ప్రశ్నించగా తనకేం సంబంధం లేదని ఆయన జవాబిచ్చినట్లు తెలుస్తోంది.

జిటల్ ఆధారాలను చూపి పోలీసులు వంశీని పలు ప్రశ్నలు అడిగారు. చాలా వాటికి తనకేం తెలీదని సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. సాయంత్రం 3:15 గంటల సమయంలో కృష్ణలంక పోలీస్స్టేషన్ నుంచి నిందితులను జీజీహెచ్కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం విజయవాడ జిల్లా జైలు అధికారులకు నిందితులను అప్పగించారు. జైలులోకి వెళ్లే సమయంలో తన అనుచరులు ఎదురుపడగా వారిని వంశీ పలకరించారు.

కృష్ణలంక పోలీస్స్టేషన్ నుంచి జీజీహెచ్కు తరలించే క్రమంలో కొందరు మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు వంశీ సమాధానమిచ్చారు. తనపై వచ్చినవన్ని ఆరోపణలేనని చెప్పారు. ఆయన విచారణ నేపథ్యంలో జిల్లా జైలు, కృష్ణలంక పోలీస్స్టేషన్ వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు జిల్లా జైలులో జైళ్ల శాఖ డీఐజీ వరప్రసాదరావు ఆకస్మిక తనిఖీ చేశారు. జైలు భద్రత, ఆహార నాణ్యత, ఖైదీల సంఖ్యపై వివరాలను జైలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంశీకి కల్పిస్తున్న భద్రత గురించి వివరాలు తెలుసుకున్నారు. ఆయన ఉంటున్న బ్యారక్ను పరిశీలించారు. కోర్టు ఆదేశాల ప్రకారం అందులో వసతులు కల్పించినట్లు సమాచారం.

# యాగంటికి భక్తుల తాకిడి..

**మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రత్యేక పూజలు..**



యాగంటిమహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి అమ్మ వార్లకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.. ఇందిరమ్మ దంపతులు దర్శించుకున్నారు.. యాగంటి ఆలయ క్షేత్రానికి చేరుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి %-% ఇందిరమ్మ దంపతులకు ఆలయం మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు, ఆలయ సంప్రదాయబద్ధంగా తలపాగా ధరించిన మంత్రి స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను భక్తిశ్రద్ధలతో తలపై ఉంచుకొని ఉమా మహేశ్వర స్వామి వారి సన్నిధికి చేరుకున్నారు.. ఏకశిలపై కొలువున్న ఉమామహేశ్వరులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు విశేష అభిషేక ప్రత్యేక పూజలను నిర్వహించారు, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా, ఉదయం 5 గంటల నుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, కుంకుమార్చన, సహస్రనామావళి, వంటి విశేష పూజలను, వేద పండితుల మంత్రోచ్చారణాలతో ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు, ఇక, యాగంటిలో స్వామి అమ్మ వారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున తరలి వచ్చిన భక్తులు క్యూలైన్ల లో నిలిచి ఉన్నారు, స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు రెండు గంటల సమయం పడుతున్నట్లు భక్తులు వెల్లడించారు. మరోవైపు.. ఉమామహేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.. స్వామి అమ్మ వారి సన్నిధిలో తాను రాజకీయాలు మాట్లాడదలుచుకోలేదన్నారు.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు తామిచ్చిన హామీలన్నీ నెరవేర్చే విధంగా ఉమామహేశ్వరులు, అనుగ్రహించాలని కోరుకున్నట్లు వెల్లడించారు, మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటాం

**బయో ఏషియా-2025 సదస్సుకు అద్భుత స్పందన**

**ని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్ బా బు**




హైదరాబాద్: బయో ఏషియా-2025 సదస్సుకు తాము ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన వచ్చిందని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్బాబు అన్నారు. బయో ఏషియా సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించారు. "బయో ఏషియా చరిత్రలో ఈ ఏడాది సదస్సు ఒక మైలు రాయిగా నిలుస్తుంది. దేశ, విదేశాల నుంచి 4వేల మంది ఫార్మా, హెల్త్ కేర్ ఇండస్ట్రీ లీడర్స్, పాలసీ మేకర్స్, ఆవిష్కర్తలు హాజరయ్యారు. హెల్త్, ఫార్మా రంగాలకు చెందిన 100 మంది నిపుణులు ఆయా రంగాల్లో నెలకొన్న సవాళ్లను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సదస్సులో 200కు పైగా బీ టూ బీ (బిజినెస్ టూ బిజినెస్) మీటింగ్స్ జరిగాయి. గతేడాది కంటే ఈసారి ఎక్కువ పెట్టుబడులు వచ్చాయి.అమెరికాకు చెందిన బయో టెక్నాలజీ దిగ్గజ సంస్థ 'ఆమ్జెన్' మన దగ్గర భారీగా పెట్టుబడి పెట్టింది. ఈ సంస్థ వల్ల సుమారు మూడు వేల మందికి ఉపాధి లభిస్తుంది. ఈ ఏడాది సదస్సుకు దేశ భవిష్యత్తును మార్చే సత్తా ఉన్న ప్రతిభ గల యువ ఆవిష్కర్తలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు. వారి ఆలోచనల్లో నుంచి పుట్టుకొచ్చిన ఈ ఆవిష్కరణలు ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం చూపిస్తాయి. మొత్తం 84 స్టార్టప్స్ సదస్సులో పాల్గొన్నాయి. ఆవిష్కరణలకు అండగా ఉండేందుకు, కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు, పరిశ్రమలతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. తెలంగాణను నాణ్యమైన మానవ వనరులకు హబ్గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్పై దృష్టి సారించాం. సంబంధిత రంగంలో అనుభవమున్న 4 పరిశ్రమల సహకారంతో 'సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీ' పేరిట ప్రత్యేక కోర్సును ప్రారంభించాం. మొదటి బ్యాచ్లో 140 మంది విద్యార్థులు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. వీరిలో 82 మంది అమ్మాయిలే ఉండటం విశేషం. 60 శాతం మంది అభ్యర్థులు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారే. పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటాం. మీతో పాటు కలిసి నడుస్తాం. ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటాం. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని బయో ఏషియా-2025 వేదికగా పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేస్తున్నా" అని శ్రీధర్బాబు తెలిపారు.



# సంక్రాంతి నుంచి శివరాత్రి వరకు

# మహా జన కుంభ మేళా

## చివరి రాజస్నానానికి పోటెత్తిన కోట్లాది భక్తులు
## ఇప్పటి వరకూ 63 కోట్ల మంది పుణ్యస్నానాలు
## చివరి ఘట్టానికి భారీగా తరలివస్తోన్న భక్తులు

**144 ఏళ్లకు ఒక్కసారి వచ్చే ఈ మహా క్రతువు. శివరాత్రి రోజున జరిగే చివరి రాజస్నానంతో పరిసమాప్తమవుతోంది. ప్రయాగ్ రాజ్ వేదికగా గత 45 రోజుల నుంచి జరుగుతోన్న మహా కుంభమేళా . చివరి రోజు.. అలాగే, శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన శివరాత్రి పర్వదినం కూడా కావడంతో.. గంగా స్నానానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వవచ్చారు. నెలన్నర రోజులుగా జనజాతరను తలపించిన ప్రయాగ్రాజ్లోని త్రివేణీ సంగమంలో రికార్డుస్థాయిలో భక్తులు పుణ్యస్నానాలు చేశారు. రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరాయంగా కొనసాగిన పుణ్యస్నానాలు నేటితో (మహాశివరాత్రి ఫిబ్రవరి 26న) పరిసమాప్తం కానున్నాయి. జనవరి 13న పుష్య పౌర్ణమి రోజున మొదలైన మహాకుంభమేళా ఫిబ్రవరి 26న మహాశివరాత్రితో ముగియనుంది. ఈ 46 రోజుల పాటు గంగా తీరంలో పగలు, రేయికి నడుమ విభజన రేఖ చెరిగిపోయింది. ఇప్పటి వరకూ 65 కోట్ల మందికిపైగా భక్తులు ప్రయాగ్రాజ్లో పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

మహా కుంభమేళా ముగిసింది. జనవరి 13న మకర సంక్రాంతితో మొదలైన మహా కుంభమేళా ఉత్సవాలు ఫిబ్రవరి 26న మహా శివరాత్రితో పూర్తయ్యాయి. ప్రతీ రోజు సగటున 1 కోటి 19 లక్షల మంది భక్తులు త్రివేణి సంగమంలో స్నానం చేసినట్లు రికార్డ్స్ చెబుతున్నాయి. గత 45 రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో మొత్తం సుమారు 66 కోట్ల మంది భక్తులు పాల్గొన్నట్లు యూపీ సర్కారు లెక్కలు చెబుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వ్యాపార ప్రముఖులు ముకేష్ అంబానీ, గౌతం అదానీ, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్.. ఇలా చెప్పుకుంటూపోతే మహా కుంభమేళాలో స్నానం చేసిన ప్రముఖుల జాబితా చాలా పెద్దదే ఉంది.

**లోక్ సభ ఎన్నికల్లో ఓటింగ్ కంటే ఎక్కువ**

2024 లోక్ సభ ఎన్నికల్లో ఓటేసిన జనం కంటే మహా కుంభమేళాకు వచ్చిన జనం సంఖ్యనే ఎక్కువగా ఉంది. లోక్ సభ ఎన్నికల కోసం 97 కోట్ల 97 లక్షల 51 వేల 847 మంది ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్నారు. వారిలో 64 కోట్ల 64 లక్షల మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. కానీ మహా కుంభమేళాకు మాత్రం ఫిబ్రవరి 25న రాత్రి 8 గంటల సమయానికే 64 కోట్ల 60 లక్షల మంది స్నానాలు ఆచరించారు. ఫిబ్రవరి 26న మహా కుంభమేళా



ముగిసే సమయానికి ఆ సంఖ్య మరో కోటికి పైనే దాటింది

**పెట్టిన ఖర్చు, వచ్చిన ఆదాయం**

మహా కుంభమేళా కోసం ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం 7,500 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేళాకు కనీసం 45 కోట్ల మంది భక్తులు వస్తారని యూపీ సర్కార్ అంచనా వేసింది. తద్వారా రూ. 2 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని యూపీ సర్కారు ఆశించింది. అయితే, యూపీ సర్కారు ఆశించిన దానికన్నా మరో 20 కోట్ల మంది భక్తులు ఎక్కువే వచ్చారు. దీంతో తమ రాష్ట్ర ఆదాయం కూడా 3 లక్షల కోట్లు దాటే అవకాశం ఉందని భావిస్తున్నట్లు తాజాగా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. యూపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా మాట్లాడుతూ యోగి ఈ వ్యాఖ్యలు చేశారు.

**రెండు పెద్ద విషాదాలు**

జనవరి 29న సాయంత్రం మహా కుంభమేళాలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ తొక్కిసలాటలో 30 మంది వరకు చనిపోగా మరో 60 మందికిపైగా భక్తులు గాయపడ్డారు. ఫిబ్రవరి 15న న్యూ ఢిల్లీ రైల్వే స్టేషన్ లో ప్రయాగ్ రాజ్ వచ్చే రైళ్లు నిలిచే ప్లాట్ ఫామ్ పై తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో జనం గాయపడ్డారు. ఇవే కాకుండా మహా కుంభమేళాకు వచ్చిపోయే క్రమంలోనూ రెండు మూడు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. మధ్యప్రదేశ్లో ఫిబ్రవరి 11న అలా జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్కు చెందిన చెందిన ఏడుగురు భక్తులు చనిపోయారు.

**ప్రయాగ్రాజ్లో భారీగా ట్రాఫిక్ జామ్..**

రాష్ట్రంతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి యాత్రికులను తరలించే కార్లు, వ్యాన్లు, బస్సుల పొడవైన క్యూలు.. 2025 మహా కుంభమేళా జరిగే ప్రయాగ్రాజ్లోని నిర్దేశిత ప్రవేశ మార్గాల వద్ద గంటల తరబడి నిరీక్షించాయి. హెచ్టీ నివేదిక ప్రకారం.. రోడ్లను క్లియర్ చేయడానికి వాహనాలను పార్కింగ్ ప్రదేశాలకు పోలీసులు పంపిస్తున్నారు.

**మహా కుంభమేళా 2025 ట్రాఫిక్ అడ్వైజరీ..**

మహా కుంభమేళా చివరి దశకు చేరుకోవడంతో ట్రాఫిక్ను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ట్రాఫిక్ నియంత్రణ, రద్దీ నిర్వహణ, ముఖ్యంగా చివరి పవిత్ర స్నానం నేపథ్యంలో రానున్న రోజుల్లో భక్తుల ప్రయాణం సజావుగా సాగేలా సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని ఉత్తరప్రదేశ్ డీజీపీ ప్రశాంత్ కుమార్ తెలిపారు. నిత్యం వేలాది వాహనాలు నగరంలోకి ప్రవేశిస్తున్నప్పటికీ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా నగర పోలీసులు వాహనాలను దారి మళ్లించే పనిలో నిమగ్నమయ్యారని వివరించారు.

“ప్రయాగ్రాజ్లో జరుగుతున్న కుంభమేళాతో అయోధ్యలోని రామమందిరం వంటి సమీప ధార్మిక క్షేత్రాలకు భక్తులు సందర్శిస్తున్నారు. ఫలితంగా ఆయా ప్రాంతాల్లోనూ భారీ జనసంచారం, ట్రాఫిక్ రద్దీ కనిపిస్తోంది. వాటిని ముందుగానే పసిగట్టిన నగర పాలక సంస్థ కూడా వాహనాలు సజావుగా వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అయోధ్యకు వెళ్లే ఏ భక్తుడికైనా ఎలాంటి అసౌకర్యం ఉండదు. మా ట్రాఫిక్, డైవర్షన్ ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి,” అని అయోధ్య మేయర్ గిరీష్ పతి త్రిపాఠి చెప్పారు. జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళా ఉత్సవంలో 65 కోట్లకు పైగా భక్తులు పాల్గొన్నారని అధికారులు తెలిపారు.

## కుంభమేళాలో మెరిసిన సినీ తారలు



సినీ ప్రముఖులు కూడా త్రివేణి సంగమంలో స్నానాలు చేసి మహా కుంభమేళాపై తమకున్న భక్తి భావాన్ని చాటుకున్నారు. అక్షయ్ కుమార్, కత్రినా కైఫ్, హేమా మాలిని, అనుపమ్ ఖేర్, రాజ్ కుమార్ రావ్, తమన్నా, అదా శర్మ ఇక్కడ పుణ్య స్నానాలు చేశారు. అంతేకాదు.. రెమొ డిసౌజ, ప్రీతి జింటా, జూహీ చావ్లా నుండి టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ వరకు అనేక మంది సినీ ప్రముఖులు మహా కుంభమేళాలో సందడి చేశారు. అమెరికా నుండి యాపిల్ సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ భార్య లారెన్స్ పావెల్ కూడా మహా కుంభమేళాకు వచ్చారు. ఇలా దేశ, విదేశాల నుండి ఎంతోమంది మహా కుంభమేళాకు రావడంతో ఇదొక ఇంటర్నేషనల్ ఈవెంట్ అయిపోయింది.

## ప్రపంచంలోనే అతి పెద్ద ట్రాఫిక్ జామ్!




కొన్ని రోజుల క్రితం మహా కుంభమేళా నేపథ్యంలో ప్రయాగ్రాజ్ నగరంలోకి ప్రవేశించడానికి దాదాపు 300 కిలోమీటర్లు వాహనాలు క్యూ కట్టాయి. మధ్యప్రదేశ్ నుంచి ఉత్తర్ప్రదేశ్లోకి వెళ్లే రహదారుల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఎక్కువగా ఉన్నాయని, వివిధ జిల్లాల్లో పోలీసులు ట్రాఫిక్ను నిలిపివేయాల్సి వచ్చిందని, ఫలితంగా యాత్రికులు గంటల తరబడి చిక్కుకుపోయారని హెచ్టీలో వచ్చిన ఒక నివేదిక పేర్కొంది. ఫలితంగా ఈ రోడ్లు చాలా వరకు భారీ పార్కింగ్ స్పాట్లుగా మారాయి.ఇది ప్రపంచంలోనే అతి పొడవైన ట్రాఫిక్ జామ్ అని ఆన్లైన్లో నెటిజన్లు తమ కష్టాలను చెప్పుకున్నారు.



## ఐసీసీ ర్యాంకింగ్స్.. మళ్లీ టాప్-5లోకి విరాట్ కోహ్లి

భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్లో తిరిగి టాప్-5లోకి వచ్చాడు. కోహ్లి ఒక స్థానం మెరుగై ఐదో స్థానంలో నిలిచాడు. శుభ్మన్ గిల్, బాబర్ అజామ్, రోహిత్ శర్మ హెన్రిచ్ క్లాసెన్ వరుసగా మొదటి నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. శ్రేయస్ అయ్యర్ 9వ ర్యాంకులోనే ఉండగా.. కేఎల్ రాహుల్ రెండు స్థానాలు మెరుగై 15వ ర్యాంకులో నిలిచాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్లో శ్రీలంక స్పిన్నర్ మహీశ్ తీక్షణ అగ్రస్థానంలో ఉన్నాడు. రషీద్ ఖాన్, కుల్దీప్ రెండు, మూడు స్థానాల్లో కొనసాగుతున్నారు. మహ్మద్ సిరాజ్ రెండు స్థానాలు దిగజారి 12వ ర్యాంకుకు పడిపోగా.. షమి ఒక స్థానం మెరుగై 14వ ర్యాంకులో నిలిచాడు.

ఆల్రౌండర్ల ర్యాంకింగ్స్లో టాప్-10లో ఎలాంటి మార్పులు లేవు. అఫ్గానిస్థాన్ ఆటగాడు మహ్మద్ నబీ అగ్రస్థానంలో, రవీంద్ర జడేజా 9వ ర్యాంకులో కొనసాగుతున్నారు. న్యూజిలాండ్ ప్లేయర్ మైకేల్ బ్రాస్వెల్ ఏకంగా 26 స్థానాలు ఎగబాకి 11వ ర్యాంకు దక్కించుకున్నాడు.




# హర హర మహాదేవ

### పురాతన శివాలయంలో టీమిండియా క్రికెటర్ల పూజలు



దేశవ్యాప్తంగా మహాశివరాత్రి పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకొంటున్నారు. ప్రజలందరూ మహాదేవుని భక్తిలో మునిగిపోతున్నారు. పరమేశ్వరుడిని ఆశీస్సులు పొందేందుకు ఆలయాలకు పోటెత్తుతున్నారు. ఈ క్రమంలో టీమిండియా క్రికెటర్లు పురాతన శివుని ఆలయాన్ని దర్శించుకున్నారు. మహా శివుడికి ప్రత్యేక పూజలు చేశారు . ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరలవుతున్నాయి. ప్రతిష్ఠాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ లో టీం ఇండియా అద్భుతంగా ఆడుతోంది. ఈ టోర్నీలో మొదట బంగ్లాదేశ్ను, ఆ తర్వాత పాకిస్థాన్ను ఓడించి భారత జట్టు ఇప్పటికే సెమీఫైనల్కు చేరుకుంది. ఈ మెగా టోర్నీలో టీమిండియా తన తదుపరి మ్యాచ్ ఆదివారం (మార్చి 02)న న్యూజిలాండ్ తో ఆడనుంది. కాగా దుబాయ్ లో జరిగిన భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ కు పలువురు టీమిండియా క్రికెటర్లు హాజరయ్యారు. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ తదితరులు స్టేడియానికి వచ్చి భారత్ కు మద్దతు పలికారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో వైరలయ్యాయి. కాగా మహా శివరాత్రి సందర్భంగా టీమిండియా క్రికెటర్లు ముంబైలోని పురాతన బాబుల్నాథ్ ఆలయాన్ని దర్శించుకున్నారు. తిలక్ వర్మతో పాటు దీపక్ చాహర్ మరియు కర్ణ్ శర్మ లు మహా శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను తన సోషల్ మీడియా ఖాతాల్లో షేర్ చేశాడు తిలక్ వర్మ. అందులో ముగ్గురూ సంప్రదాయ దుస్తులు ధరించి నుదుటిపై తిలకం, మెడలో రుద్రాక్ష మాలలతో కనిపించారు. 'హర్ హర్ మహాదేవ్' అని తమ ఫొటోలకు క్యాప్షన్ ఇచ్చాడు తిలక్ వర్మ.

ఐపీఎల్ 2025లో దీపక్ చాహర్, తిలక్ వర్మ, కర్ణ్ శర్మ ఒకే జట్టు తరపున ఆడనున్నారు. ఐపీఎల్ 2025 వేలంలో దీపక్ను ముంబై ఇండియన్స్ రూ. 9.25 కోట్లకు కొనుగోలు చేసింది. స్పిన్నర్ కర్ణ్ శర్మను ముంబై రూ. 50 లక్షలకు చేర్చుకుంది. ఇక తిలక్ ఇప్పటికే జట్టులో కీలక ప్లేయర్ గా ఉన్నాడు. ముంబై జట్టు అతన్ని 8 కోట్ల రూపాయలకు రిటైన్ చేసుకుంది.

# ఫైనల్ కి వెళ్ళేది వారే!

### ఆస్ట్రేలియన్ ఉరుముల దొర బోల్డ్ ప్రిడిక్షన్



ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఫైనల్ పోరుకు భారత్, ఆస్ట్రేలియా జట్లు ముందున్నాయని మాజీ ఆల్రౌండర్ డేనియల్ క్రిస్టియన్ అభిప్రాయపడ్డాడు. ఆసీస్ జట్టు ఐసీసీ టోర్నమెంట్లలో అద్భుత ప్రదర్శన చేస్తుందని, యువ బ్యాటర్లు, బౌలింగ్ విభాగం మెరుగుపడుతున్నాయని తెలిపాడు. భారత జట్టు కూడా బలమైన జాగ్రత్తలతో ఆడుతుండటంతో, ఫైనల్ పోరు ఆసక్తికరంగా మారనుందని అన్నాడు. అయితే, సెమీ ఫైనల్ దశ తర్వాతే ఖచ్చితమైన ఫలితం తెలుస్తుందని సూచించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో జట్లు అద్భుత ప్రదర్శన కనబరిచుతున్నాయి. ఇప్పటికే గ్రూప్-ఏ నుంచి రెండు జట్లు సెమీ ఫైనల్కు అర్హత సాధించాయి. ఇదిలా ఉండగా, ఫైనల్లో తలపడే జట్ల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు ఆస్ట్రేలియా మాజీ ఆల్రౌండర్ డేనియల్ క్రిస్టియన్.డేనియల్ క్రిస్టియన్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు అద్భుత ప్రదర్శన కనబరుస్తోందని అన్నాడు. ఇటీవల శ్రీలంక, పాకిస్థాన్తో జరిగిన సిరీస్లో అంతగా రాణించకపోయినా, ఐసీసీ టోర్నమెంట్లలో మాత్రం ఆసీస్ ఆటగాళ్లు తమ ఉత్తమ ప్రతిభను చూపుతారని అన్నారు. ఇంగ్లాండ్తో జరిగిన మ్యాచ్లో జోస్ ఇంగ్లిష్, అలెక్స్ కేరీ, గ్లెన్ మ్యాక్స్వెల్ అద్భుతంగా ఆడారని, బౌలింగ్ విభాగంలో కూడా మంచి ప్రదర్శన కనబర్చారని తెలిపారు. హేజిల్వుడ్, కమ్మిన్స్, స్టార్క్ లాంటి కీలక బౌలర్లు లేకున్నా, ఆసీస్ బౌలర్లు 350 పరుగులు ఇచ్చారని.. ఈ విధంగా బౌలింగ్ కొనసాగితే ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని క్రిస్టియన్ అభిప్రాయపడ్డాడు. అయితే బ్యాటింగ్ విభాగంలో యువ ఆటగాళ్లు అద్భుతమైన షాట్లు ఆడుతున్నారని, మిడిలార్డర్ మెరుగుపడుతున్నందున జట్టు మరింత బలంగా మారుతోందని అన్నాడు.

ఈ నేపథ్యంలో ఫైనల్ పోరులో భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్యే పోటీ నెలకొనవచ్చని క్రిస్టియన్ అభిప్రాయపడ్డాడు. ఆసీస్ జట్టు నెమ్మదిగా తన రిథమ్ను అందుకుంటోందని, ఒత్తిడిని జయిస్తూ ముందుకు సాగుతున్నదని చెప్పాడు. అయితే లీగ్ దశలో దక్షిణాఫ్రికాతో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దీనివల్ల ఇరు జట్లకు చెరో పాయింట్ లభించగా, అఫ్ఘనిస్తాన్తో జరిగే చివరి లీగ్ మ్యాచ్ కీలకంగా మారిందని పేర్కొన్నారు.

అఫ్ఘనిస్తాన్ను చిన్న జట్టుగా తీసుకోవడం పొరపాటేనని క్రిస్టియన్ హెచ్చరించాడు. గతంలో ఎన్నో జట్లను షాక్కు గురి చేసిన అఫ్ఘన్ జట్టు, తమ ఆటతో ప్రపంచ క్రికెట్లో మంచి గుర్తింపు తెచ్చుకుందని చెప్పాడు. కాబట్టి ఆసీస్ జట్టు అఫ్ఘనిస్తాన్ను తేలికగా తీసుకోకుండా పూర్తిగా గట్టిగా ఆడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డాడు.

ఇదే సమయంలో భారత జట్టును కూడా ఫైనల్కు ప్రధానంగా లెక్కలోకి తీసుకోవాలని క్రిస్టియన్ చెప్పాడు. కోహ్లీ, రోహిత్, శుభ్మన్ గిల్ వంటి బ్యాటర్లు అద్భుత ఫామ్లో ఉండగా, షమీ, హార్దిక్, కుల్దీప్ యాదవ్ లాంటి బౌలర్లు ప్రత్యర్థులకు సవాలు విసురుతున్నారు. సెమీ ఫైనల్ దశ పూర్తైన తర్వాత మాత్రమే ఫైనల్కు అర్హత సాధించే జట్లు ఖరారవుతాయని, అయితే ప్రస్తుత ప్రదర్శనను బట్టి చూస్తే భారత్-ఆస్ట్రేలియా ఫైనల్ పోరుకు రంగం సిద్ధమవుతోందని అభిప్రాయపడ్డాడు.




# ఇమ్రాన్ ఖాన్ వల్లే ఈ పరిస్థితి

### పాకిస్థాన్ వరుస పరాజయాలపై పీసీబీ మాజీ ఛైర్మన్ ఆగ్రహం

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆతిథ్య పాకిస్థాన్ వరుస పరాజయాలను ఎదుర్కొంది. వరుసగా రెండు మ్యాచుల్లో న్యూజీలాండ్, భారత్ చేతుల్లో ఓడి.. టోర్నీ నుంచి నిష్క్రమించింది. సొంత మైదానాల్లో ఘోర పరాభవాలను ఎదుర్కొన్న పాకిస్థాన్పై విమర్శల వర్షం కురుస్తోంది. పాక్ మాజీ క్రికెటర్లు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) మాజీ ఛైర్మన్ నజామ్ సేథి ఫైర్ అయ్యారు. మాజీ కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ వల్లే పాక్ క్రికెట్ పతనమైందని మండిపడ్డారు. ఇమ్రాన్ ఆధ్వర్యంలో మేనేజ్మెంట్ తీసుకున్న నిర్ణయాలే ఈ పరిస్థితి కారణం అని పేర్కొన్నారు.'పాకిస్తాన్ క్రికెట్ జట్టుపై దేశంలోని అభిమానుల ఆగ్రహం సరైందే. పాక్ ప్రదర్శన అట్టడుగు స్థాయికి చేరుకుందని క్రికెట్ వర్గాలు అంటున్నాయి. 1990, 1996లో వన్డేల్లో.. 2016లో టెస్టుల్లో, 2018లో టీ20ల్లో అగ్రస్థానం సాధించిన జట్టు. 1992లో ప్రపంచకప్, 2017లో ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన టీమ్.. ఈ రోజు జింబాబ్వేతో సమానవుతుందా?. 2019లో ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆధ్వర్యంలో కొత్త మేనేజ్మెంట్ తీసుకున్న నిర్ణయాలే ఈ పరిస్థితికి కారణం. దేశవాళీ క్రికెట్ను పూర్తిగా మార్చేశారు. దశాబ్దాలుగా అత్యుత్తమ క్రికెటర్లను అందిస్తోన్న దేశవాళీ క్రికెట్ను నిర్లక్ష్యం చేశారు. పాకిస్థాన్కు సరిపోని ఆస్ట్రేలియన్ హైబ్రిడ్ మోడల్తో పతనం ప్రారంభమైంది' అని నజామ్ సేథి పేర్కొన్నారు.'పీసీబీలో రాజకీయాలు ఎక్కువైపోయాయి. పీసీబీ విధానాలు పూర్తిగా దారితప్పాయి. విదేశీ కోచ్లను నియమించారు, ఇష్టమైన వారిని సెలక్టర్లుగా ఎంపిక చేశారు, మేనేజ్మెంట్లో పాతవారిని తీసుకున్నారు.. ఇలా ఎన్నో జరిగాయి. చివరగా జట్టులోని సహచరులతో కెప్టెన్కు పడకపోవడం, టీమ్ గ్రూప్లు విడిపోవడంను మేనేజ్మెంట్ పట్టించుకోలేదు. అన్ని కలిపి ఇప్పుడు దారుణమైన ఫలితాలను చూడాల్సి వస్తోంది. సమస్యలను పరిష్కరించి.. నైపుణ్యాన్ని ఎంకరేజ్ చేస్తే జట్టు గాడిన పడుతుంది' అని నజామ్ సేథి ఎక్స్లో రాసుకొచ్చారు.



# ధోనీని కెప్టెన్ చేసినా పాక్‌తో ఏమీ చేయలేరు

### : సొంత టీమ్ పై మాజీ క్రికెటర్ సెటైర్లు




ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్తో జరిగిన మ్యాచ్లో పాకిస్థాన్ జట్టు పేలవ ఫామ్తో సెమీస్ చేరకుండానే ఇంటిముఖం పట్టింది. ఆతిథ్య జట్టే ఇలా సెమీస్ కూడా చేరుకోకుండాపోవడం బాధాకరమంటూ పాక్ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు సొంత ప్లేయర్లపై మాజీ క్రికెటర్లు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా పాక్ ఆటతీరుపై మాజీ మహిళా కెప్టెన్ సనా మీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటగాళ్లు ఎంపిక సరిగా లేదంటూ సెటైర్లు వేశారు.

"ప్రస్తుతం 15 మంది ప్లేయర్లున్న పాకిస్థాన్ టీమ్కు ఎంఎస్ ధోనీ లేకుంటే యూనిస్ ఖాన్ లాంటి స్టార్లను కెప్టెన్గా అపాయింట్ చేసినా ఆ జట్టుతో వారు ఏమీ చేయలేరు. నేను మ్యాచ్ చూస్తుండగానే నా ఫ్రెండ్ నుంచి ఓ మెసేజ్ వచ్చింది. టీమ్ఇండియా స్కోర్ 100/2. ఇక మ్యాచ్ చేజారినట్టే అని అందులో రాసుంది. అయితే తుది స్క్వాడ్ అనౌన్స్ చేసినప్పుడే ఈ మ్యాచ్ మన చేజారిపోయిందని నాకు తెలసుని చెప్పా. నియమాలకు అనుకూలంగా ఈ జట్టు ఎంపిక జరగలేదు. 15 మందితో కూడిన టీమ్ను ప్రకటించినప్పుడే టోర్నీలో సగం మ్యాచ్లు ఓడినట్టే అని అనుకున్నాను. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికాతో జరిగిన రెండు సిరీస్లలో ఆడిన కీలక ప్లేయర్లను సెలక్షన్ కమిటీ తొలగించింది" అని సనా మీర్ అన్నారు.

**16ఏళ్ల తర్వాత తొలిసారి :** ఛాంపియన్స్ ట్రోఫీలో ఆతిథ్య జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించడం గత 16 ఏళ్లలో ఇదే తొలిసారి. అంతకుముందు 2009 ఎడిషన్కు ఆతిథ్యమిచ్చిన సౌతాఫ్రికాకు ఇదే పరిస్థితి ఎదురైంది. 2009 ఛాంపియన్స్ ట్రోఫీలో సఫారీ జట్టు మూడు మ్యాచ్లో ఒకదాంట్లో నెగ్గి, మిగిలిన రెండింటిలో ఓడారు. దీంతో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచి లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించారు. కాగా, లీగ్ దశలో పాకిస్థాన్ తమ మూడో మ్యాచ్లో బంగ్లాదేశ్ను ఢీ కొట్టనుంది. ఈ మ్యాచ్ గురువారం జరగనుంది. ఈ మ్యాచ్ ఫలితం సెమీస్పై ఎలాంటి ప్రభావం చూపకున్నా పాకిస్థాన్ పరువు కాపాడుకునేందుకైనా నెగ్గాల్సి ఉంది.

# వింటేజ్ సచిన్ ఈజ్ బ్యాక్

### ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ లో మాస్టర్స్ టీమ్ కు మరో విజయం



ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ టోర్నమెంట్లో ఇండియా మాస్టర్స్ వరుసగా రెండో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. సచిన్ తెందుల్కర్ నేతృత్వంలోని ఆ జట్టు బుధవారం ఆడిన మ్యాచ్లో 9 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్ను చిత్తు చేసింది. మొదట ధవళ్ కులకర్ణి (3/21), పవన్ నేగి (2/16), అభిమన్యు మిథున్ (2/27)ల ధాటికి ఇంగ్లాండ్ 8 వికెట్లకు 132 పరుగులే చేయగలిగింది.టిమ్ ఆంబ్రోస్ (23), డారెన్ మ్యాడీ (25) మాత్రమే రెండకెల స్కోర్లు సాధించారు. ఆ తర్వాత లక్ష్యాన్ని ఇండియా 11.4 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. తొలి మ్యాచ్లో 10 పరుగులే చేసిన సచిన్ ఈ సారి దూసుకెళ్లాడు. 21 బంతుల్లోనే 34 పరుగులు చేసి ఔటయ్యాడు. ట్రేడ్ మార్క్ షాట్లతో అలరించిన మాస్టర్ 5 ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టాడు. గుర్కీరత్ (63లి), మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. యువరాజ్ (27లి) కూడా మంచి స్కోర్తో రాణించాడు.

**ఇండియా మాస్టర్స్ జట్టు :** సచిన్‌తెందూల్కర్ (కెప్టెన్), సౌరభ్ తివారీ, గుర్కీరత్ సింగ్ మాన్, అంబటి రాయుడు, యువరాజ్ సింగ్, స్టువర్ట్ బిన్నీ, యూసుఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్, పవన్ నేగి, ఓజా, అభిమన్యు మిథున్, ధవల్ కులకర్ణి, రాహుల్ శర్మ, షాబాజ్ నదీమ్, వినయ్ కుమార్

**దశాబ్దం తర్వాత :** ఇక ఈ జట్టులో మాజీ ఆల్రౌండర్ యువరాజ్ సింగ్ కూడా ఉన్నాడు. శ్రీలంకతో మ్యాచ్లో యువీ బరిలోకి దిగాడు. దీంతో దశాబ్ద కాలం తర్వాత సచిన్- యువీ మైదానంలో కలిసి ఆడారు. ఈ జోడీ 2011 వన్డే వరల్డ్కప్లో ఎన్నో చిరస్మరణీయ ఇన్నింగ్స్లు ఆడింది. వీరిద్దరూ మళ్లీ టీమ్ఇండియా జెర్సీ ధరించి ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయ్యారు.

**మ్యాచ్లు ఎక్కడ జరగనున్నాయి?** %×మీా% మ్యాచ్లకు భారత్లోని మూడు ప్రధాన నగరాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. తొలి ఐదు మ్యాచ్లు నవీ ముంబయిలో షెడ్యూల్ చేశారు. ఆ తర్వాతి మ్యాచ్లు రాజ్కోట్లో నిర్వహిస్తారు. సెమీస్ ఇంకా, ఫైనల్ మ్యాచ్లకు రాయ్పూర్ వేదిక కానుంది.

**లైవ్ ఎక్కడ చూడవచ్చు? :** %×మీా% మ్యాచ్లను డిస్నీం హాట్స్టార్ (వయా జియోస్టార్), కలర్స్ సినీప్లెక్స్ (%ాణ �de ఎణ%), కలర్స్ సినీప్లెక్స్ సూపర్హిట్స్ ద్వారా లైవ్ చూడవచ్చు. అన్ని మ్యాచ్లు రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతాయి.

# గుణ శేఖర్ 'యుఫోరియా' షూట్ పూర్తి



గుణ హ్యాండ్ మేడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద నీలిమ గుణ నిర్మాణంలో గుణ శేఖర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'యుఫోరియా'. నూతన నటీనటులు, సీనియర్ యాక్టర్స్ కాంబోలో గుణ శేఖర్ ఓ ట్రెండీ టాపిక్ మీద ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. నేటి సమాజాన్ని ప్రతిబింబించేలా సాగే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ తాజాగా పూర్తయింది. ఈ మేరకు మేకర్లు అప్డేట్ ఇచ్చారు. యుఫోరియా షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. యుఫోరియా టైటిల్ గ్లింప్స్, కాన్సెప్ట్ తెలియజేసేలా వదిలిన వీడియో అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంతో విఘ్నేశ్ గవిరెడ్డి టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండగా సీనియర్ నటి భూమిక ఇందులో ముఖ్య పాత్రలో కనిపించబోతోన్నారు. సారా అర్జున్, నాజర్, రోహిత్, లిఖిత యలమంచలి, పృథ్వీరాజ్ అడ్డాల, కల్పలత, సాయి శ్రీనిక రెడ్డి వంటి వారు ఇతర పాత్రల్లో నటించారు.

# ఇంగ్లీష్ రాని ప్రాజెక్ట్ మేనేజర్ 'విజ్ఞాన్ కుమార్' క్యారెక్టర్



విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తు న్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా తెరకెక్కుతోంది. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నుంచి జీవన్ కుమార్ నటించిన ఇంగ్లీష్ రాని ప్రాజెక్ట్ మేనేజర్ 'విజ్ఞాన్ కుమార్' క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. విగ్ పెట్టుకునే విజ్ఞాన్ కుమార్ ఇంగ్లీష్ రాకున్నా ప్రాజెక్ట్ మేనేజర్ గా తన టీమ్‌ను ఎలా లీడ్ చేశాడు, ఇలాంటి ప్రాజెక్ట్ మేనేజర్‌తో ఇతర ఎంప్లాయిస్ ఎలాంటి పాట్లు పడ్డారు అనేది ఎంటర్‌టైనింగ్‌గా ఉండబోతోంది. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

# అందమా అందమా అంటూ '8 వసంతాలు' ఫస్ట్ సింగిల్



మోస్ట్ సక్సెస్ ఫుల్ పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ బిగ్ స్టార్లతో హై-బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లను నిర్మించడమే కాకుండా కంటెంట్-రిచ్ మూవీలను రూపొందిస్తోంది. ఇంటర్నేషనల్ అవార్డులు గెలుచుకుని విమర్శకుల ప్రశంసలు పొంది 'మను'తో దర్శకుడిగా డెబ్యు చేసి దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టితో కాన్సెప్ట్ బేస్డ్ మూవీ '8 వసంతాలు'ను నిర్మిస్తున్నారు. MAD ఫేమ్ అనంతిక సనీల్‌కుమార్ ఈ మూవీలో హీరోయన్. ఇందులో ఆమె శుద్ధి అయోధ్య పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ ఇప్పటికే మంచి క్రియేట్ చేసింది. మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్ ని కిక్ స్టార్ట్ చేస్తున్నారు. ఈ సినిమాలో ఫస్ట్ సింగిల్ అందమా అందమా మార్చి 3న విడుదల కానుంది. స్టార్ కంపోజర్ హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ పాట కోసం బ్లాక్ బస్టర్ ట్యూన్ ని కంపోజ్ చేశారు. వనమాలి రాసిన ఈ పాటని హేషమ్ అబ్దుల్ వహాబ్ ఆవని మల్హార్ పాడారు. సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లీడ్ పెయిర్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా వుంది.

# "తల్వార్" ఆడియో గ్లింప్స్



హీరో ఆకాష్ జగన్నాథ్ నటిస్తున్న యాక్షన్ ఎంటర్ టైనర్ మూవీ "తల్వార్". ఈ సినిమాను వార్నిక్ స్టూడియోస్ బ్యానర్ పై భాస్కర్ ఇ.ఎల్.వి నిర్మిస్తున్నారు. యువ దర్శకుడు కాశీ పరశురామ్ రూపొందిస్తున్నారు. ఈయన ఇంతకు ముందు అశ్వథ్థామ, లక్ష్య సినిమాలకి రైటర్ గా పని చేసి "రణస్థలి" అనే సినిమా డైరెక్ట్ చేసారు. ఈ చిత్రంలో పూరి జగన్నాథ్, ప్రకాష్ రాజ్, షిన్ టామ్ చాకో, అనసూయ భరద్వాజ్, అజయ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా "తల్వార్" సినిమా నుంచి పవర్ ఫుల్ ఆడియో గ్లింప్స్ రిలీజ్ చేశారు. "తల్వార్" ఆడియో గ్లింప్స్ ఆద్యంతం ఆకట్టుకునేలా సాగింది. వాయిస్ ఓవర్ లో ఆకాష్ జగన్నాథ్ తరతరాలుగా జరుగుతున్న యుద్ధం, రక్తపాతం గురించి పవర్ ఫుల్ డైలాగ్ చెప్పారు. యుద్ధం జరిగే తీరు మారినా..చివరకు రక్తపాతంతో ముగుస్తోందనే డైలాగ్ ఇంప్రెస్ చేయగా.. అధర్మంతో అయినా ధర్మాన్ని గెలిపించేందుకు సిద్ధమంటూ కథానాయకుడు చెప్పిన డైలాగ్ ఈ ఆడియో గ్లింప్స్ కు హైలైట్ గా నిలుస్తోంది.

# మార్చి 7న రాక్షస



కన్నడ డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటించిన తాజా చిత్రం రాక్షస. లోహిత్ హెచ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం టైమ్ లూప్ హారర్ కాన్సెప్ట్ తో రూపొందించారు. మార్చి 7న ఈ చిత్రం విడుదల కానుంది. ఫిబ్రవరి 28న విడుదల విడుదల కావలసిన ఈ చిత్రాన్ని కొన్ని అనివార్య కారణాలతో వారం రోజులపాటు వాయిదా వేశారు. ఫైనల్ గా మార్చి 7న ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ వరల్డ్ వైడ్ గా ఈ సినిమా ప్రేక్షకులకు ముందుకు రానుంది. గతంలో శివరాజ్ కుమార్ నటించిన వేద చిత్రాన్ని విడుదల చేసిన ఎంవీఆర్ కృష్ణ రాక్షస ట్రైలర్ నచ్చి తెలుగు రైట్స్ ను దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్ కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్ పై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ.."బెటర్ ఔట్ పుట్ కోసం మా చిత్రాన్ని వారం రోజులు పాటు వాయిదా వేశాం. మార్చి 7న విడుదలకు అన్ని సన్నాహాలు చేస్తున్నాం.



# మళ్ళీ వస్తున్న బాలయ్య 'ఆదిత్య 369'

నటసింహం నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో శ్రీ దేవి మూవీస్ సంస్థ నిర్మించిన తొలి భారతీయ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369' నేటి సాంకేతికతలకి అనుగుణంగా డిజిటలైజ్ చేయబడి ఈ సమ్మర్ లో గ్రాండ్ రీ-రిలీజ్ కి సిద్ధం అవుతోది. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ నేపథ్యంలో వచ్చిన మొదటి సినిమాగా పేరొందిన ఈ చిత్రం శివలెంక కృష్ణప్రసాద్ నిర్మాణంలో సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో రూపొందింది. శ్రీ కృష్ణదేవరాయలుగా నందమూరి బాలకృష్ణ నటన, సింగీతం దర్శక నైపుణ్యం, ఎస్. పి బాల సుబ్రహ్మణ్యం గాత్రం-సమర్పణ, జంధ్యాల సంభాషణలు, ఇళయరాజా అద్భుత సంగీతం, శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మాణ విలువలు, ఇతర నటీనటుల ప్రతిభ, అబ్బుర పరిచే సెట్స్, ఫైట్స్, దుస్తులు, నృత్యం ఇలా ప్రతీ ఒక్కరు చరిత్రలో నిలిచిపోయేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్రలు పోషించారు. చలనచిత్ర పరిశ్రమలో ఎన్నో సినిమాలు ఉన్నా , కొన్ని ప్రజల హృదయాల్లో, కళాభిమానుల లైబ్రరీలలో ఉండిపోయేవి, వాళ్లు ఎప్పుడూ మాట్లాడుకునేవి ఉంటాయి... ఆ కోవకు చెందిన చిత్రమే 'ఆదిత్య 369'.

# మార్చి 7న తెలుగులో 'ఛావా'



ఛత్రపతి శంభాజీ మహారాజ్ వీరగాధని వివరించే చారిత్రక ఇతిహాసం, అపూర్వమైన ప్రశంసలు అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతున్న బ్లాక్ బస్టర్ 'ఛావా' తెలుగు రిలీజ్‌కు సిద్ధంగా ఉంది! మొదట హిందీలో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల డిమాండ్‌కు అనుగుణంగా ఇప్పుడు మార్చి 7, 2025న తెలుగులో డబ్ చేయబడి థియేటర్లలో విడుదల కానుంది. సౌత్ ఇండియన్ సినిమా పవర్‌హౌస్ అయిన ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూ షన్స్ ద్వారా ఛావా తెలుగులో రిలీజ్ కానుంది. 300 కంటే ఎక్కువ బ్లాక్ బస్టర్ తెలుగు, హిందీ, ఇంగ్లీష్ చిత్రాలను రిలీజ్ చేసిన ట్రాక్ రికార్డ్ వున్న గీతా ఆర్ట్స్ ఛావా సినిమాప్రతి మూలకు చేరేలా చూసుకోవడానికి పర్ఫెక్ట్ పార్ట్నర్. దినేష్ విజన్ మాడ్డాక్ ఫిల్మ్స్ నిర్మించిన ఛావాలో విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించారు, రష్మిక మందన్న యేసుబాయి భోంస్లేగా, అక్షయ్ ఖన్నా ఔరంగజేబుగా, డయానా పెంటీ జినత్-ఉన్-నిస్సా బేగంగా, అశుతోష్ రాణా హంబిర్రావ్ మోహితేగా, దివ్య దత్తా సోయారాబాయిగా నటించారు. ఫిబ్రవరి 14న విడుదలైనప్పటి నుండి ఈ చిత్రం రికార్డు స్థాయిలో వసూళ్లు సాధించింది, కేవలం 11 రోజుల్లో భారతదేశంలో ?417.20 కోట్ల %+దీూజ% ని అధిగమించింది.

# 'టుక్ టుక్' మ్యాజిక్‌తో ఎంటర్‌టైన్‌మెంట్



వైవిధ్యమైన సినిమాలకు, న్యూ కాన్సెప్ట్‌లకు, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే చిత్రాలకు తెలుగులో ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. అలాంటి చిత్రాలను చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా లేకుండా అఖండ విజయాన్ని అందిస్తుంటారు మన తెలుగు ప్రేక్షకులు. ఇప్పుడు ఈ కోవలోనే ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం 'టుక్ టుక్'. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మహా శివరాత్రి కానుకగా విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ న్యూ ఏజ్ స్టోరీతో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ఆడియన్స్‌కు కొత్త అనుభూతిని పంచుతుంది. ముఖ్యంగా ఈ చిత్రంలో ఉండే స్కూటర్ కమ్ ఆటో ఎన్నో మ్యాజికల్ పవర్స్‌ను కలిగి ఉంటుంది. అందరూ ఆ వెహికల్ ప్రేమలో పడిపోతారు. దానికి ఓ మంచి రహస్యం కూడా ఉంటుంది. సినిమాలో ఎంతో ఎంటర్‌టైన్‌మెంట్‌ను కూడా పంచుతుంది. యువతరం నచ్చే అంశాలతో పాటు కుటుంబ ప్రేక్షకులు మెచ్చే భావోద్వేగాలు కూడా ఈ చిత్రంలో ఉన్నాయి. తప్పకుండా ఈ చిత్రం అన్ని వర్గాల ఆదరణ పొందుతుందనే విశ్వాసం వుంది' అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ సుప్రీత్ సి.కృష్ణ దర్శకత్వం వహించిన, "టుక్ టుక్" ఒక ఆహ్లాదకరమైన సినిమాటిక్ అనుభూతిని అందిచేలా ఉంటుంది. అసలు కథలో ఆ స్కూటర్ కమ్ ఆటో పాత్ర ఏంటి అనేది సినిమాలో ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. ఈ కథ ఒక గ్రామం నేపథ్యంలో కొనసాగుతుంది. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుంది. ఈ వేసవికి ప్రేక్షకులకు మంచి వినోదం అందించండానికి మార్చి 21న మా టుక్ టుక్ రెడీ అవుతోంది' అన్నారు.

# "చంద్రేశ్వర" శివుని పాట విడుదల



శివ బాలాజీ ఫిలింస్ పతాకంపై బేబీ అఖిల సమర్పణలో సురేష్ రవి, ఆశా వెంకటేష్ హీరో హీరోయిన్లుగా జీవి పెరుమాళ్ వర్ధన్ దర్శకత్వంలో డాక్టర్ రవీంద్ర చారి నిర్మించిన ఎమోషనల్ ఎంటర్ టైనర్ 'చంద్రేశ్వర'. ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా 'చంద్రేశ్వర' సినిమాలోని శివుని పాటను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ డాక్టర్ రవీంద్ర చారి మాట్లాడుతూ – నేను సినిమా ఇండస్ట్రీలోకి రావాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. అయితే శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అన్నట్లు చంద్రేశ్వర మూవీతో నేను పరిశ్రమలోకి అడుగుపెడుతున్నా. మా మూవీలో ఈశ్వరా అని సాగే ఈ పాటను మహాశివరాత్రి రోజు రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. ఆర్కియాలజీ నేపథ్యంలో ఎమోషనల్ తో కూడిన సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రమిది.

# 'నేనెక్కడున్నా' థ్రిల్లర్ మెసేజ్‌తో పాప్ కార్న్ ఎంటర్‌టైనర్



'నేనెక్కడున్నా' సినిమాతో ప్రముఖ బాలీవుడ్ నటుడు – సీనియర్ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి తెలుగు చిత్రసీమకు హీరోగా పరిచయం అవుతున్నారు. ఇందులో ఎయిర్ టెల్ ఫేం సషా చెత్రి హీరోయిన్. కేబీఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి నిర్మించిన చిత్రమిది. మాధవ్ కోదాడ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ శుక్రవారం సినిమా విడుదల కానున్న సందర్భంగా మిమో చక్రవర్తి తెలుగు మీడియాతో ముచ్చటించారు. ఆ ఇంటర్వ్యూ విశేషాలు...

**మిమో చక్రవర్తి వెల్కమ్ టు టాలీవుడ్!**

థాంక్యూ. ఫైనల్లీ ఫిబ్రవరి 28న 'నేనెక్కడున్నా' విడుదల కావడం సంతోషంగా ఉంది. నా చైల్డ్ హుడ్ అంతా సౌత్ మూవీస్ చూస్తూ గడిపా. ఊటీలో మా నాన్నకి (మిథున్ చక్రవర్తి)కి హోటల్ ఉంది. నేను అక్కడ ఉన్నాను. అందువల్ల, తెలుగు తమిళ సినిమాలు చూస్తూ పెరిగా.

**మీరు తెలుగు సినిమా చేస్తున్నారని తెలిసినప్పుడు మిథున్ చక్రవర్తి గారి రియాక్షన్ ఏమిటి?**

హ్యాపీగా ఫీలయ్యారు. నువ్ 100 పర్సెంట్ ఇవ్వు' అని చెప్పారు. ఆర్టిస్టులకు, హీరో హీరోయిన్లకు భాష అనేది అడ్డు కాదు. కాకూడదు. ఇవాళ నేను తెలుగు సినిమా చేశా. రేపు అవకాశం వస్తే తమిళ, మలయాళ, పంజాబీ, భోజ్ పూరి సినిమాలు చేస్తాను. నాకు తెలుగు సినిమాలో అవకాశం రావడం పట్ల నాన్న సంతోషం వ్యక్తం చేశారు. భాష రాదని అసలు ఆలోచించవద్దని చెప్పారు.

**మిథున్ చక్రవర్తి గారు మీకు ఏమైనా సలహాలు ఇచ్చారా?**

ఏ పని చేసినా 100 పర్సెంట్ నిజాయతీగా చేయమని చెప్పారు. నటుడిగా మాత్రమే కాదు, వ్యక్తిగా కూడా నిజాయతీగా ఉండమని చెప్పారు. ఒకవేళ ఏదైనా పని చేయకూడదని అనిపిస్తే చేయవద్దని చెప్పారు.

**జర్నలిజం మీద తక్కువ సినిమాలు వచ్చాయి. ఇందులో మీకు నచ్చిన అంశం ఏమిటి?**

ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా ఇది. కథ విన్నప్పుడు ఇందులో మహిళా సాధికారిత, మహిళా జర్నలిజం గురించి మాత్రమే చెప్పలేదు. ఇదొక సందేశాత్మక సినిమా కాదు. ఇందులో మెసేజ్ ఉంది. ఎట్ ద సేమ్ టైమ్... ఇదొక కంప్లీట్ పాప్ కార్న్ ఎంటర్‌టైనర్. పాటలు, మంచి యాక్షన్ సీక్వెన్సులు, సన్నివేశాలు ఉన్నాయి. మహిళా జర్నలిస్టులు తమ కాళ్ళ మీద ఎందుకు నిలబడలేరు? అనే చక్కటి సందేశాన్ని ఇస్తుంది.

# 'శబ్ధం' స్క్రీన్ ప్లే, యూనిక్ కాన్సెప్ట్ హై ఎమోషన్ వున్న హారర్ ఫిల్మ్



'వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రెస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్ధం' కోసం చేతులు కలిపారు. 7G ఫిల్మ్స్ శివ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సిమ్రాన్, లైలా, లక్ష్మీ మీనన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ తో సినిమాపై క్యూరియాసిటీ పెంచాయి. ఈ సినిమా ఫిబ్రవరి 28న ఆంధ్రాలో ఎన్ సినిమాస్, నైజాంలో మైత్రి డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో ఆది పినిశెట్టి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**'శబ్ధం' హారర్ సినిమాల్లో ఎంత డిఫరెంట్‌గా వుంటుంది?**

శబ్ధం మంచి కథా బలం ఎమోషన్ వున్న హారర్ జోనర్ సినిమా. రెగ్యులర్ హారర్ సినిమాలకి చాలా భిన్నంగా వుంటుంది. ఆత్మలని ఒక సైంటిఫిక్ మెథడ్ లో అన్వేషించే విధానం చాలా కొత్త అనుభూతిని ఇస్తుంది. స్క్రీన్ ప్లే చాలా ఇంట్రెస్టింగ్ గా వుంటుంది. ఇలాంటి సినిమాలు తీయడం కూడా కష్టమే. ఇలాంటి వరల్డ్ ని ఇంతకు ముందు ఎవరూ చూపించలేదు. హారర్ సినిమాల్లో 'వైశాలి' ఎంత డిఫరెంట్ సినిమానో శబ్ధం కూడా అంత డిఫరెంట్‌గా స్పెషల్ గా వుంటుంది. టెక్నికల్‌గా సినిమా చాలా రిచ్‌గా వుంటుంది.

**శబ్ధంలో సౌండ్ రోల్ ఏమిటి ?**

ఇందులో నాది పారానార్మల్ ఇన్వెస్టిగేటర్ క్యారెక్టర్. తను ఆత్మలని సౌండ్ తోనే పసిగడుతుంటాడు. సౌండ్ అనేది ప్రతి సీన్‌లో ఇంపార్టెన్స్ వుంటుంది. నిజానికి నేను ఆత్మలని నమ్మను. కానీ ఈ సినిమా కోసం మెటిరియల్ చదువుతున్నపుడు నిజంగా అలాంటి అదృశ్యశక్తులు ఉంటాయోమో అనిపించింది.

**డైరెక్టర్ అరివళగన్ గురించి ?**

మా డైరెక్టర్ అరివళగన్‌కి థాంక్ యూ చెప్పాలి. వైశాలి ఇప్పుడు చూసిన రిలవెంట్‌గా వుంటుంది. కథలో వున్న నిజాయితీ అది. అదే నిజాయితీతో శబ్ధం తీశాం. వైశాలి సినిమా కూడా హారర్. అది నా కెరీర్ స్పెషల్ మూవీ. అలాగే శబ్ధం సినిమా కూడా స్పెషల్ మూవీ. మేము ఎప్పటినుంచో సినిమా చేయాలని అనుకున్నాం. వైశాలి లాంటి కొత్త కథ కాన్సెప్ట్ కుదరాలి. అలాంటి కథ శబ్ధంతో కుదిరింది. సినిమా థియేటర్స్ లో చూడాలనే ఆసక్తిని కలిగించేలా వుంటుంది. చాలా మంచి ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.